ఆదివారం గత వారాంతంపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 193, పేజీలు : 10+4 వెల : 6.50

వాకింగ్ చేస్తుండగా.. బిజెపి నేత దారుణహత్య

ఈక్వెడార్‌లో అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి హత్య
5లో



## దేశద్రోహ చట్టం రద్దు!

# ఇక కొత్త నేర చట్టాలు

## 3 బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన హోంమంత్రి అమిత్‌షా

### ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ చట్టాల స్థానంలో కొత్త బిల్లులు

### న్యాయ సంహిత, నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యసంహితగా నామకరణం

### చిన్నారులపై లైంగిక దాడులకు మరణ శిక్షలే

### చిన్న నేరాలకు శిక్షగా 'సమాజ సేవ'

### బ్రిటిష్ కాలంనాటి చట్టాల సమూల ప్రక్షాళన



**బ్రిటీష్ కాలంనాటి పాత చట్టాలను మార్చివేసి, మరింత పదునైన, కఠిన శిక్షలు విధించగల కొత్త నేరచట్టాలను రూపొందించే 3 బిల్లులను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమావేశాల చివరి రోజున శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దేశద్రోహ చట్టం రద్దు కీలక ప్రతిపాదన. మూకదాడులు, మైనర్లపై అత్యాచారాలకు పాల్పడితే మరణదండనే. చిన్న నేరాలకు పాల్పడే వారికి సమాజసేవ వంటి శిక్ష తొలిసారి పొందుపరిచారు. ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ చట్టాల స్థానంలో అనేక సవరణలతో భారతీయ న్యాయ సంహిత, నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య సంహితగా నామకరణం చేస్తూ 3 బిల్లులను ప్రవేశపెట్టారు. వాటికి పార్లమెంటు ఆమోదం లభించాక చట్టాలు రూపొందుతాయి.**

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** బ్రిటిష్ కాలం నాటి వలసవాదుల చట్టాలను సమూలంగా ప్రక్షాళనచేసి కొత్తగా మూడు బిల్లులను ఎన్డీయే ప్రభుత్వం పార్లమెంటులోప్రవేశపెట్టింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈమేరకు లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టారు. సిఆర్‌పిసి, ఐపిసి, ఐపిసి, భారతీయసాక్ష్యం చట్టాల స్థానంలో కొత్తగా మూడుచట్టాలను కేంద్రం తీసుకు వస్తోంది. రాజద్రోహం చట్టాన్ని పూర్తిగా రద్దుచేస్తోంది. ఇకపై సామూహిక దాడులు, మూకదాడులకు పాల్పడితే మరణశిక్షను సైతం విధించేవిదంగా కొత్త చట్టం తెస్తోంది. వీటితోపాటే సాయుధ తిరుగుబాటు, విధ్వంస కచర్యలు, వేర్పాటువాద కార్యకలాపాలు, దేశసార్వభౌమత్వానికి ముప్పుతెచ్చే నేరాలకు సంబంధించి కొత్త చట్టాల్లోప్రతిపాదనలు పొందుపరిచినట్లు తెలిపింది.

ఇపుడు కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)బిల్లులో దేశద్రోహం చట్టాన్ని పూర్తిగా రద్దుచేయడం కీలకప్రతిపాదన అనే చెప్పాలి.చిన్ననేరాలకు పాల్పడేవారికి 'సమాజసేవ' లాంటి చిన్నపాటి శిక్షలువేస్తున్నారు. అలాగే మూకదాడులు, మైనర్లపై అత్యాచారాలకు పాల్పడితే గరిష్టంగా మరణశిక్ష విధించేప్రతిపాదనలు వీటిలో ఉన్నాయి. పోలీసులు తమ అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా కూడా బిల్లుల్లో జాగ్రత్తలు తీసుకున్నారు. నిందితులు పరారీలో ఉన్న వారిపై విచారణ జరిపే వెసులుబాటును చేర్చారు. పోలీసులు చేసే గాలింపు చర్యల్లో విడియోగ్రఫీ తప్పనిసరి చేసారు. న్యాయస్థానాల్లో తీర్పుల నిష్పత్తి 90శాతానికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించినట్లు కేంద్రం ప్రకటించింది.

భారత శిక్షాస్మృతి(ఐపిసి), క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్(సిఆర్‌పిసి), ఇండియన్ ఎవిడెన్స్ చట్టాలను కొత్త చట్టాలతో భర్తీచేస్తామని కేంద్రహోంమంత్రి అమిత్‌షా పార్లమెంటులో తెలిపారు. ఇందుకు సంబంధించి మూడు బిల్లులుతెచ్చారు. వీటికి భారతీయ న్యాయ సంహిత (2023),భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య 2023 బిల్లులను ప్రవేశపెట్టారు సభలో ఆమోదం పొందిన తర్వాత సమగ్ర పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీసంఘానికి పంపిస్తామని చెప్పారు. ≫2



# మరో భారీ పారిశ్రామిక నగరం

### చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో క్రిస్‌సిటీ పేరిట అభివృద్ధి

### మూడు దశల్లో 10,834.5 ఎకరాల్లో నిర్మాణం

### 2,500 ఎకరాల్లో రూ.1,503 కోట్లతో మొదటి దశ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో భారీ పారిశ్రామిక నగరం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని దిశలో చర్యలు చేపట్టింది. ఇందుకోసం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో ఏపీ ప్రభుత్వం పారిశ్రామిక విభాగం సన్నద్ధమైంది. చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రీయల్ కారిడార్‌లో ఈ పారిశ్రామిక నగరాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు.ఈ నగరాభివృద్ధికి అనుగుణంగా మూడు దశలో పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు.మొత్తం అన్ని దశల్లోను 10,834.5 ఎకరాలు కేటాయించినట్లు వివరించారు.ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ నుంచి,ఏపీఐఐసీ అధికార యంత్రాంగం నుంచి లభించిన వివరాలను అనుసరించి మొదటి దశలో రూ.1,503.16 కోట్లుతో 2,500 ఎకరాల్లో ఇండ్రస్టీయల్ సిటీని అభివృద్ధి చేస్తారు. మొదటి దశలో 872,7 ఎకరాల్లో పరిశ్రమలు అందుబాటులోకి వస్తాయి. రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ దిశలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.ఈ విషయంలో ఏ రాష్ట్రంలో లేని భారీ పారిశ్రామిక క్యారిడర్‌లు మన రాష్ట్రంలో ఉన్నాయి,కీలకంగా భారీ కోస్టల్ ప్రాంతం ఉంది.ఈ క్రమంలో చెన్నై- బెంగుళూరు ఇండస్ట్రీయల్ కారిడార్‌లో పారిశ్రామిక నగర నిర్మాణం వేగవంతంగా జరగాలని సీఎం జగన్ ఎప్పటికప్పుడు అధికారులను ఆదేశిస్తున్నారు. ఆ కారిడార్‌లో కృష్ణపట్టణం నోడ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఇండస్ట్రీయల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(నిక్‌డిక్ట్),ఏపీఐఐసీతో కలిసి నిక్‌డిక్ట్ కృష్ణపట్టణంమ ఇండ స్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ లిమిటెడ్(క్రిస్‌సిటీ) పేరుతో ఈ ప్రత్యేక నగరం ఏర్పాటవుతుంది. క్రిస్ సిటీలో భారీ పరిశ్రమలతోపాటు వాక్‌టు వర్క్ విధానంతో అక్కడే నివాసముండే విధంగా ఈ నగరాన్ని నిర్మిస్తోంది. పరిశ్రమలకు,నివాస ప్రాంతాలను అత్యంత ఆధునీకవసతులు ≫2

## మణిపూర్ మండుతుంటే మోడీకి జోకులా!
2లో



మార్కెట్‌కు వచ్చిన టమాటాలు

## మదనపల్లెలో టమాటా రూ.30

### పడిపోయిన ధరలు

**మదనపల్లె, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మదనపల్లె మార్కెట్‌యార్డులో టమాటా ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. శుక్రవారం మార్కెట్‌యార్డులో కిలో టమాటా రూ.30నుంచి 40లవరకు ధరలు పలికాయి. దిగుబడి ఉన్నా టమాటాకు బయట ప్రాంతాల్లో డిమాండ్ లేకపోవడం వల్లే ధంలు తగ్గుముఖం పట్టాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. నాలుగు రోజుల క్రితం కిలో టమాటా రూ.200లు పలకగా, నేడు ఊహించని విధంగా ధరలు తగ్గడం వల్ల టమాటా రైతులుఆందోళన చెందుతున్నారు. మదనపల్లెనుంచి ఎగుమతి చేసే ప్రాంతాల్లో టమాటా దిగుబడి ఉండడం వల్లే ధరలు రోజు రోజుకు తగ్గుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇంకా ధరలు తగ్గుతాయని వ్యాపారస్తులు తెలిపారు. ఇన్నాళ్ళు టమాటాకు బంగారు ధరలు పలకడంతో రైతులులక్షాధికారినుంచి కోటీశ్వర్లుగా ≫2

## మీ ఇంట్లో మంచి జరిగితే

# అండగా నిలవండి




శుక్రవారం అమలాపురం సభలో సున్నా వడ్డీ నిధులను జమ చేస్తున్న సిఎం జగన్

### అమలాపురం 'సున్నా వడ్డీ' బహిరంగ సభలో సిఎం జగన్

### మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అంకితం

### అక్కచెల్లెమ్మల ఖాతాల్లో 1,354 కోట్లు జమ

**కోనసీమ బ్యూరో , అమలాపురం రూరల్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** రుణమాఫీలు చేసా_్తమని చెప్పి చెయ్యకుండా అక్క చెల్లెమ్మలను మోసం చేయడమే నారావారి చరిత్ర... నారి వ్యతిరేక చరిత్ర అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఫైర్ అయ్యారు. చివరకు ఆయన దత్తపుత్రుడు, సొంత పుత్రుడుతో కలిసి శవ రాజకీయాలు చేసేందుకుకూడా వెనుకడుగు వేయడం లేదంటూ మండిపడ్డారు. కానీ వైసిపి మహిళా పక్షపాతి ప్రభుత్వం.. మీ ఇంట్లో మంచి జరిగిందని భావిస్తే సైనికుల్లా జగనన్నకు అండగా నిలవాలంటూ అక్క చెల్లెమ్మలను సీఎం జగన్ కోరారు. మీరే నా ధైర్యమంటూ జగన్ అనడంతో జనం నోట జై జగన్ అంటూ నినాదాలు వచ్చాయి. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం జిఎంసి బాలయోగి స్టేడియంలో శుక్రవారం జరిగిన వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని బటన్ నొక్కి ప్రారంభించేందుకు సీఎం జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ అశేష జనవాహినిని ఉద్దేశించి ఉత్తేజ భరితంగా ప్రసంగించారు. అక్క చెల్లెమ్మలు సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయన్నారు. అందువల్లేల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అమలాపురంలో సున్నా వడ్డీ పథకాన్ని ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. 9,48,122 పొదుపు సంఘాల్లో కోటి 5 లక్షల 13,65 మంది అక్క చెల్లెమ్మలకు సున్నా వడ్డీ క్రింద రూ.13వందల 54 కోట్లు వారి ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఈ నాలుగు సంవత్సర కాలంలో రూ.49వేల 9వందల 69కోట్లను అక్క చెల్లెమ్మలకు ఇవ్వడం జరిగిందని జగన్ వివరించారు. గత చంద్రబాబు హాయాం లో 2009 నుండి 2019 వరకు రూ.14,205 కోట్ల మాఫీ చేస్తామని చెప్పి చేయకుండా చంద్రబాబు మహిళలను మోసం చేశారంటూ ఆరోపించారు. అంతేకాకుండా 2016లో సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి అక్క చెల్లెమ్మలను రోడ్డున పడవేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుం దన్నారు. అందువల్లే ఏ, బి గ్రేడులుగా ఉన్న సంఘాలు సి,డి గ్రేడులుగా దిగజారాయన్నారు. 2019 ఏప్రిల్ నాటికి కూ.25,571 కోట్లు బకా యిలు పేరుకు పోయాయని జగన్ చెప్పారు. 18.36 శాతానికి మొండి బకాయిలుగా తేలాయన్నారు. ఇది చంద్రబాబు, నారావారి చరిత్రని జగన్ ఎద్దేవా చేశారు.మీ అన్న ప్రభుత్వం వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ≫2



## తప్పుడు కేసులు కోర్టులో నిలబడవు

### మాజీ సిఎం చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల అంగళ్లు, పుంగనూరుల్లో జరిగిన ఘటనల్లో వందలాది మంది తెదేపా నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసిన అక్రమంగా అరెస్టు చేయటం తనను ఎంతగానో బాధించాయని తెదేపా జాతీయఅధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. ఆయా ఘటనలపై కేసుల బాధిత కుటుంబాలను చంద్రబాబు శుక్రవారం ఫోన్‌లో పరామర్శించి వారికి ధైర్యంచెప్పారు.పార్టీ పూర్తి అండగా ఉంటుందని, తప్పుడు కేసులు కోర్టులో నిలబడవని, న్యాయపోరాటం ద్వారా అందరినీ విడుదల చేయిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. కార్యకర్తల అక్రమ అరెస్టులు తననుఎంతో బాధించాయని,న్యాయపోరాటం ద్వారా వాందరినీ ≫2

## వైద్య కోర్సుల ఫీజులు పెంపు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైద్య కళాశాలల్లో పీజీ సూపర్ స్పెషాలిటీ కోర్సుల ఫీజులు పెంపు ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరానికి గత ఏడాది మీద 15శాతం పెంచింది.ఏపీ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్య తిరుమల కృష్ణబాబు తెలిపారు.జనరల్ మెడిసిన్,డెంటల్ కోర్సుల్లో ఫీజులు పెంచామన్నారు.హైకోర్టు తీర్పునకు లోబడి ఈ ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని వివరించారు. జనరల్ మెడిసిన్ కోర్సుల్లో క్లినికల్ డిగ్రీ ఫీజులను ఏ కేటగిరిలో రూ.4,96,800లు, బి.కేటగిరిలో రూ.9,93,600లు, కన్వీనరు కోటాలో రూ.57,50,000లుగా నిర్ణయించారు. పారా -క్లినికల్ డిగ్రీ అండ్ డిప్లమో ఫీజులు ఏ కేటగిరిలో రూ.1,55,250లు, బి.కేటగిరిలో రూ.3,10,500లు, సి కేటగిరిలో 17,25,000గా ≫2


# పవన్ 'షో' టెన్షన్..టెన్షన్

## రుషికొండ పర్యటనకు షరతులతో పోలీసుల అనుమతి



శుక్రవారం రుషికొండ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త :**రుషికొండ ప్రాంతంలో నిర్మించిన నిర్మాణాల పరిశీలనకు వెళ్ళేందుకు పర్యాటకశాఖ అనుమతి లేదని జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్‌కు పోలీసులు అడ్డుకున్నారు. ఆయన పరిశీలనకు వెళ్ళే మార్గంలో బారికేడ్లుపోలీస్‌లు అడ్డుగా ఏర్పాటు చేశారు. పోలీసులు అడ్డుకున్నప్పటికి రుషికొండ ప్రాంతంను పరిశీలించి వెళ్లారు. ఆయన వెంట పార్టీ అధినాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విశాఖ రుషికొండను సందర్శించడానికి పవన్ కల్యాణ్‌కు షరతులతో అనుమతి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటనకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చినట్టు విశాఖపట్నం పోలీసులు తెలిపారు. జోడుగుళ్లపాలెం మీదుగా వెళ్లే క్రమంలో 8 వాహనాలకు అనుమతి ఇస్తున్నట్లు పోలీ ≫2



శుక్రవారం నిర్వహించిన పూజాకార్యక్రమాల్లో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి
2లో

## ఎస్వీ మ్యూజియం అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి

### టిటిడి ఛైర్మన్ భూమన



శుక్రవారం అమలాపురంలో సీఎం జగన్ సభకు హాజరైన జనసందోహం

# అండగా నిలవండి

≫ పాయింట్ మూడు శాతానికి మొండి బకాయిలను తీసుకు వచ్చామని గర్వంగా చెప్పారు. స్వయం సహాయక శక్తి సంఘాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రస్తుతం కోటి 16 లక్షల మంది పొదుపు సంఘాల్లో ఉనా న్నరన్నారు. 50 నెలల పరిపాలన కాలంలో అమ్మఒడి క్రింద 44లక్షల 48వేల మందికి రూ.26వేల 67 కోట్లు, చేయూత క్రింద 26 లక్షల 39వేల మందికి రూ.14,129 కోట్లు, వైఎస్సార్ కాపు నేస్తం క్రింద మూడు లక్షల 56వేల మందికి రూ.19 వందల 18 కోట్లు, ఈబీసీ కింద 4లక్షల 39వేల మందికి రూ.12 వందల 57 కోట్లు, వైఎస్సార్ ఆసరా క్రింద 80లక్షల మందికి రూ.19వేల 178 కోట్లు, సున్నా వడ్డీ కింద కోటి 5లక్షల 1365 మందికి 5వేల కోట్లు ఇచ్చామని సీఎం జగన్ వివరించారు. అంతేకాకుండా జగనన్న విద్యాదీవెన క్రింద 26లక్షల 99వేల మందికి రూ.10వేల 636 కోట్లు, జగనన్న వసతి దీవెన క్రింద 25లక్షల 17వేల మందికి రూ.4వేల 275 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని జగన్ చెప్పారు. అలాగే 30 లక్షల ఇళ్ళ పట్టాలు రిజిస్ట్రేషన్లు చేసి లబ్ధిదారులకు అందించామన్నారు. వారి గూడు కోసం 22లక్షల ఇళ్ల నిర్మాణం చేస్తున్నామని జగన్ తెలిపారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కింద 35 లక్షల 75వేల మందికి రూ.2వేల కోట్లు ఒక సంవత్సరంలో ఖర్చు చేశామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్లు వ్యవస్థ ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతుందన్నారు. వైఎస్సార్ పింఛన్ కానుక క్రింద 75వేల కోట్లు ఖర్చు చేశామని సీఎం జగన్ చెప్పారు. మహిళలకు రాజకీయాల్లో సగభాగం పదవులు కట్టబెట్టేందుకు చట్టం తీసుకొచ్చామని, కోటి 25 లక్షల మంది దిశ యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్నారని, ఈ యాప్ ద్వారా 30వేల 369 మందిని పోలీసులు కాపాడారన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క పథకమైన మీరు చూశారా అంటూ సభికులను జగన్ ప్రశ్నించారు. 14సంవత్సరాల కుర్చీలో కూర్చున్న చంద్రబాబు సామాజిక న్యాయంగురించి ఆలోచించారా అంటూ ఘాటుగా మాట్లాడారు. కానీ వైసిపి చేసిన అభివృద్ధిని చూసిఓర్వలేక చంద్రబాబు ఆయన దత్తపుత్రుడు, సొంత పుత్రుడు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. అప్పుడు ఇప్పుడు ఒకటే బడ్జెట్ అని కానీ అప్పుడు అమలు చేయని పథకాలు ఇప్పుడు వైసిపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అది చూసి ఒర్వలేక ప్రజలను చంద్రబాబు, అతను దత్తపుత్రుడు రెచ్చగొట్టుతున్నారంటూ ఆరోపణఅస్త్రాలు గుప్పించారు. చివరకు శవ రాజకీయాలు చేసేందుకు సైతం వెనుకడుగు వేయడం లేదంటూ మండిపడ్డారు. వాలంటీర్లను సైతం వదలకుండా ఇష్టానుసారం మాటాడుతున్నారంటూ ఆగ్రోదద్దులయ్యారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ పేరును విశ్వంగా సీఎం జగన్ ప్రస్తావిస్తూ మూడు పాతవంతెనల పునర్నిర్మాణానికి రూ.10కోట్లు ఇవ్వాలని కోరారని, వెంటనే ఆ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా 84 సచివాలయాల పరిధిలో ఇబ్బందుల దృష్ట్యా నిధులు మంజూరు చేయాలని కోరారని, అందుకు ఒక్కొక్క సచివాలయానికి రూ.45లక్షల వంతున నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కాని మీరు గ్రామాల్లో బాగా తిరగాలి లేదా మీ కుమారుడు డాక్టర్ శ్రీకాంత్‌ను గ్రామాల్లో తిప్పాలంటూ విశ్వరూప్‌కు సీఎం జగన్ సూచించారు. అనంతరం సున్నా వడ్డీ పథకాన్ని బటన్ నొక్కి సీఎం జగన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ముత్యాల నాయుడు, ఆదిమూలం సురేష్, చెలుబోయిన వేణుగోపాలకృష్ణ,జోగి రమేష్, ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి, ఎంపీలు చింతా అనురాధ, పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్‌కుమార్, కొండేటి చిట్టిబాబు, రాపాక వరప్రసాద్, చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, తోట త్రిమూర్తులు, పండుల రవీంద్రబాబు, కుడిపూడి సూర్యనారాయణరావు, వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ఎస్‌కె ఖాదర్, ఎంపికి కుడుపూడి భాగ్యలక్ష్మి, జడ్పిటిసి పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆర్డీఓ బి.వసంతరాయుడు, తహసీల్దార్ పరమట శ్రీ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# ఇక కొత్తచట్టాలు

≫ వీటిలో సమూలంగా మొత్తం 313 మార్పులు తీసుకువస్తున్నట్లు కేంద్ర హోంమంత్రి తెలిపారు. ఇపుడున్న చట్టాలన్నీ కూడా 19వ శతాబ్దానికి చెందినవని, అవన్నీ బానిసత్వానికి గుర్తుగా ఉన్నాయని, ఆంగ్లేయులు తమ పాలనను రక్షించుకోడం, బలోపేతం చేసుకోవడతోపాటు శిక్షించడమే లక్ష్యంగా వాటిని ప్రవేశపెట్టారని, బాధితులకు న్యాయం చేయడం వాటి ఉద్దేశ్యం కాదని, వాటిస్థానంలో ప్రవేశపెట్టనున్న ఈమూడు చట్టాలు భారత పౌరుల హక్కులను పరిరక్షిస్తాయన్నారు. ఈ బిల్లులునేర న్యాయవ్యవస్థలో సమూల మార్పులు తెస్తాయని అమిత్‌షా ధీమా వ్యక్తంచేసారు. శిక్ష వేయడమే కాకుండా న్యాయం చేరువచేయడమే ఈ కొత్త చట్టాల లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రస్తుత చట్టాలప్రకారం దేశద్రోహం చట్టాన్ని రద్దుచేసారు. వాటి స్థానంలో సెక్షన్ 150ని ప్రవేశపెట్టారు. సార్వభౌమత్వానికి భంగం కలిగించడం, దేశ సమగ్రత సమైక్యతకు ముప్పుతెచ్చే చర్యలుగా పేర్కొన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా పూర్తి పరిజ్ఞానంతో పదప్రయోగం, మాట్లాడటం, లిఖితపూర్వకంగాను, లేదా సంజ్ఞలద్వారాకానీ, లేదా దృశ్య మాధ్యమం ద్వారా కాని ఉన్నట్లయితే వాటికి సెక్షన్ 150ని ఉపయోగిస్తారు. అలాగే ఆర్థికపరంగా బెదిరింపులు, సాయుధ తిరుగుబాటు, విచ్ఛిన్నకర కార్యకలాపాలు వేర్పాటు వాదాన్ని ప్రోత్సహించడం, రెచ్చగొట్టడం వంటి చర్యలన్నింటినీ కూడా సెక్షన్ 150కిందకు చేర్చారు. కొత్త బిల్లుల్లో మహిళలపై నేరాలు, చిన్నారులపై ఘోరాలు, హత్యలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపే కుట్రపూరిత దాడులు వంటివికూడా ఈ కొత్తబిల్లుల్లో ఉంటాయి. చిన్నపాటి నేరాలకు సమా.జసేవ శిక్షను కూడా విధించనున్నారు. అలాగే దేశంలో ఎక్కడినుంచి అయినా సరే ఈ-ఎఫ్ఐఆర్ నమోదుచేసే వెసులుబాటును తెస్తున్నారు. గాలివంపు, ప్రాసిక్యూషన్‌ప్రక్రియను కూడా విడియోగ్రఫీచేస్తారు. ఎన్నికల్లో ఓటర్లకు లంచాలిస్తే యేడాదిపాటు జైలుశిక్ష పడుతుంది. లింగ వివక్షకు సంబంధించిన నేరాలను కూడా కఠినంగా అణిచివేసే సెక్షన్లు తెచ్చారు. వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాద కార్యకలాపాలు, ఉగ్రచర్యల్లో కొత్త పద్ధతులపై కఠిన శిక్షలు విధించే విధంగా సెక్షన్లు తెచ్చారు.సామూహిక అత్యాచారం చేస్తే 20 యేళ్ల జైలు, జీవితకాలం జైలుశిక్ష పడుతుంది. అలాగే అవసరమైతే మరణశిక్షను కూడా కొత్త బిల్లుల్లో కొనసాగించారు.

# మరో భారీ పారిశ్రామిక నగరం

≫ కల్పిస్తారు.పనిచేసే చోటే నివాసం ఉండే విధంగా అత్యంత పర్యావరణ అనుకూల పారిశ్రామిక నగరంగా క్రిస్ సిటీని నిర్మిస్తున్నారు. తొలి దశలో అభివృద్ధి చేసే 2500 ఎకరాల్లో రహదారులు వంటి వసతులకు సుమారు 494 ఎకరాలు పోగా 2,006 ఎకరాలు అందుబాటులో ఉంటాయని అధికారుల నివేదికను అందించినందున ఆ దిశలో పనులు ఉండాలని సీఎం జగన్ ఆదేశం,సుమారు494 ఎకరాల్లో రహదారులు వంటి వసతులు ఏర్పాటు చేసారు. 2006 ఎకరాలు అందుబాటులో ఉంటాయి. ఇందులో 872.7 ఎకరాలు పారిశ్రామిక అవసరాల కోసం,మిగిలిన ప్రాంతాన్ని నివాసానికి అవసరమైన మౌలిక వసతుల కోసం వినియోగిస్తారు. తొలి దశ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే 78,900మందికి ఉపాధి లభిస్తోంది,ఇందులో 77,300 మంది ఇక్కడే నివాసముంటూ పని చేస్తారని,దీనికి అనుగుణంగా 21,870 కుటుంబాలు నివాసం ఉండేలా గృహ సముదాయాలు, వాణిజ్య సముదాయాలు, స్కూల్స్, హాస్పిటల్స్, రవాణా వంటి కీలక మౌలిక వసతులను కలిపించనున్నారు.36 నెలల్లో తొలి దశలో అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.మొత్తం మూడు దశలు పూర్తయితే ఒక్క క్రిస్ సిటినే 4,67,800ల మందికి ఉపాధికి కల్పిస్తుంది,ఆ నగరంలో 2,91,00మంది నివాసముంటారని ఏపీఐఐసీ అంచనా వేసినట్లు సీఎం జగన్ వెల్లడించారు.ఈపీసీ విధానంలో క్రిస్‌సిటిలో కీలక మౌలిక వసతుల కల్పనకు రూ.1,021,41 కోట్ల విలువైన పనులకు ఏపీఐఐసీ త్వరలో టెండర్లు పిలుస్తోంది. 2022-23 ఎస్‌వోఆర్ ధరల ప్రకారం టెండర్లను పిలుస్తారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి టెండర్లు న్యాయపరిశీలన కోసం జ్యూడిషియల్ ప్రివ్యూకు పంపిస్తారు.కాంట్రాక్టు పొందిన సంస్థ ఇక్కడ రహదారులు, విద్యుత్తు,నీరు,మురుగునీరు, వరద నీరు నిర్వహణ,శుద్ధి,పరిశ్రమల వ్యర్థాలు నివాసాల వ్యర్థాల శుద్ధి వంటి కనీస మౌలిక వసతులు అభివృద్ధి చేసి వాటిని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ టెండర్లపై అభ్యంతరాలు,సూచనలు ఉంటే జ్యూడిషియల్ ప్రివ్యూకు తెలియజేయాలని ఏపీఐఐసీ ద్వారా కీలకాదేశాలు ఉన్నాయని,వీటిని పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.



తపాలాశాఖకు చెందిన ప్రొబేషనర్లు శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలిసిన దృశ్యం

# ఎస్వీ మ్యూజియం అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి

**తిరుమల,ఆగస్టు 11ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి మహిమను, ఆలయ పురాతన సంప్రదాయాలు,సంస్కృతిని చారిత్రక ప్రాముఖ్యతను తెలియజేసేలా ప్రపంచస్థాయి మ్యూజియంగా ఎస్వీమ్యూజియంను అభివృద్ధి చేస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న యాత్రికులకు ఇక్కడ శ్రీవారి ఆలయ సందర్శన దివ్యానుభూతిని అందిస్తామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మ్యూజియం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందులో గ్రౌండ్‌ఫ్లోర్‌లో తిరువీధులు, తిరుమల ఆలయ అనుభూతి, వాహనసేవలు, స్వామివారి సేవలు, సప్తగిరుల గ్యాలరీలో ఉన్నాయన్నారు. విరాళాల ప్రాతిపదికన 145కోట్ల రూపాయలతో తిరుమలలో ఎస్వీమ్యూజియం అభివృద్ధి పనులకు శుక్రవారం ఉదయం నిర్వహించిన పూజాకార్యక్రమాల్లో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒఎవి ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ స్వయంగా గునపం చేతబట్టి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దాదాపు 3ఎకరాల విస్తీర్ణంలో ఉన్న విశాలమైన మ్యూజియాన్ని సందర్శకులను ఆకట్టుకునేలా ప్రపంచస్థాయి మ్యూజియంగా అభివృద్ధి చేస్తామన్నారు. టాటాకన్సల్టెన్సీ సర్వీసెస్, మ్యాప్ సిస్టమ్స్ సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఇందులోమొత్తం 19 గ్యాలరీలు ఉన్నాయని, ఐదింటిని బెంగుళూరుకు చెందిన మ్యాప్ సిస్టమ్స్ 20కోట్ల రూపాయలతో, మిగిలిన 14 గ్యాలరీలను టిసిఎస్ 125కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నాయని ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి చెప్పారు.ఈ పనులు రానున్న డిసెంబర్ నాటికి పూర్తవుతాయని తెలిపారు. మ్యూజియంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో శ్రీవేంకటేశ్వరుని రాతివిగ్రహాలు, కాంస్య,ధారు విగ్రహాలు, అన్నమయ్య రాగిరేకులు, పురాతన నాణేల గ్యాలరీలు ఉన్నాయన్నారు. మొదటిఫ్లోర్‌లో శ్రీవారి ఆలయ శిల్పకళావైభవం, భక్తాగ్రేసరులు, వారి సేవలు, యుద్ధపరికరాలు, సంగీత వాయిద్యాలు, పూజాసామిగ్రి గ్యాలరీలో వంటి అనేక అద్భుతాలు కొలువుదీరి భక్తులను అబ్బురపరిచేలా తీర్చిదిద్దుతామన్నారు. రెండవ ఫ్లోర్‌లో విరాట్ పురుషుడు,బ్రహ్మ, మహేశ్వరులు, రుగ్వేదం, యజుర్వేదం గ్యాలరీలు ఉన్నాయి. మ్యూజియం పై భాగంలో 17 గోపురాలు ఉన్నాయని, వీటిలో తాళ్ళపాక అన్నమయ్య, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ,పురందరదాసు, రామానుజాచార్యులు, శంకరాచార్యులు, మధ్వాచార్యులు వంటి భక్తాగ్రేసరులతో బాటు రామాయణం, మహాభారతం, భగవద్గీత వంటి మహాగ్రంధాలకు సంబంధించిన అంశాల ప్రదర్శన ఉంటుంది,మరుగున పడిన సనాతన ధార్మిక అంశాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు మ్యూజియం ఎంతగానె దోహదపడుతుందని ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, మ్యూజియం అధికారి కృష్ణారెడ్డి, ఆరోగ్యఅధికారి డాక్టర్ శ్రీదేవి, విజిఒలు బాలిరెడ్డి, గిరిధర్, టిసిఎస్ సంస్థ ప్రతినిధి భీంశేఖర్, మ్యాప్‌సిస్టమ్‌కు చెందిన ప్రతినిధి సతీష్ బృందం పాల్గొన్నారు.

# పవన్ 'షో' టెన్షన్..టెన్షన్

≫సులు వెల్లడించారు. జోడుగుళ్లపాలెం నుంచి రుషికొండ వద్దకు పవన్ కల్యాణ్ వెళ్లనున్నారు. పవన్ అభి మానులకు, అనుమతి నిరాకరించినట్టు పోలీసు లు పేర్కొన్నారు.అంతకుముందు పవన్ కల్యాణ్ రుషికొండ పర్యటనపై ఉత్కంఠ కొనసాగింది. జోడుగుళ్లపాలెం జంక్షన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బారికేడ్లతో రోడ్డును పోలీసులు మూసివేశారు. రుషికొండ వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పారు.ఇంకా నోవోటల్‌లోనే పవన్ కళ్యాణ్‌ఉన్నారు. పవన్ కళ్యాణ్ రుషికొండకు వెళ్లకుండా అడ్డుకుంటారేమోనని పలువురు అనుమానం వ్యక్తంచేశారు. పవన్ కళ్యాణ్‌కు విశాఖ పోలీసుల నోటీసులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు విశాఖ పోలీసులు నోటీసులు ఇచ్చారు. వారాహి యాత్రలో భాగంగా గురువారం జరిగిన సభలో పవన్ కళ్యాణ్ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారంటూ అభియోగాలు దాఖలుచేశారు. ఈమేరకు విశాఖ తూర్పు ఏసీపీ పవన్ కళ్యాణ్‌కు నోటీసులు అందించారు. బహిరంగ సభలో పవన్ నిబంధనలు ఉల్లంఘించారని, పవన్ ఇలా వ్యవహరించి ఉండకూడదని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. రుషికొండ పర్యటనపై ఆంక్షలు విశాఖలోని రుషికొండలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు. నగరంలోని జోడుగుళ్లపాలెం నుంచి ఎవరినీ అనుమతించబోమని పోలీసులు తేల్చి చెప్పారు. ర్యాడిసన్ బ్లూ హోటల్ నుంచి కేవలం పవన్ వాహనానికి మాత్రమే అనుమతి ఉందని పోలీసులు తెలిపారు. రుషికొండ ఎదురుగా ఉన్న రోడ్డులో మాత్రమే పవన్ వెళ్లనున్నారు.

## వైద్య కోర్సుల ఫీజులు పెంపు

≫నిర్ణయించారు.ప్రీ- క్లినికల్ డిగ్రీ ఏ కేటగిరిలో 70,380లు, బి.కేటగిరిలో 1,40,760లు, సి కేటగిరిలో రూ.9,20,00లుగా నిర్ణయించారు. డెంటల్ విభాగంలో క్లినికల్ డిగ్రీ ఏ.కేటగిరిలో రూ.3,41,550లు,బి.కేటగిరిలో రూ.6,83,100లు, సి.కేటగిరిలో 13,80,000లు,పారా- క్లినికల్ డిగ్రీ ఏ కేటగిరిలో రూ.3,07,395, బి.కేటగిరిలో రూ.4,99,790లు,సి.కేటగిరిలో 13,80,00లుగా నిర్ణయించారు.ఈఫీజులు పెంపు ప్రైవేటు వైద్యకళాశాలల పరిధిలోకి వస్తాయి.ఏపీ హైకోరుంట తీర్పును అనుసరించి ఫీజుల పెంపు ఉంటుందన్నారు.

# మణిపూర్ మండుతుంటే మోడీకి జోకులా!



## పార్లమెంటులో మోడీ ప్రసంగంపై రాహుల్ ఎద్దేవా

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** దేశంలో ఓవక్క మణిపూర్‌లో మంటలు మండుతుంటే పార్లమెంటులో ప్రధానిమోడీ జోకులు పేలుస్తున్నారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. మణిపూర్ హింసపై ఇప్పటివరకూ మౌనం వహించిన ప్రధాని పార్లమెంటులో నవ్వులాటలు, జోకులు పేల్చడం చూస్తే మణిపూర్ సంఘటనలను ఎంతమాత్రం తీవ్రంగాపరిగణించడంలేదని తెలుస్తోందన్నారు. ప్రధానిమణిపూర్‌ను మరింతగా మండిపోవాలనే కోరుకుంటున్నారని, అందుకే మంటలను ఆర్పడానికిసైతం కృషిచేయడంలేదన్నారు. ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఈ హింసను ఆపాలని భావిస్తే ప్రభుత్వం చేతిలో అనేక అస్త్రాలున్నాయని, తక్షణమే నిలిపివేయగల యంత్రాంగం ఉందని అన్నారు. మహిలలు, చిన్నారులు చనిపోతున్నారని, మహిళలపై లైంగిక దాడులు పెరిగిపోయాయని, సామూహిక లైంగిక దాడులు జరుగుతున్నాయని రాహుల్ ఆరోపించారు. కానీ మోడీమాత్రం పార్లమెంటు మధ్యలో కూర్చుని చిరునవ్వులు చిందించారని ఏమాత్రం తీవ్రత కనబరచలేదన్నారు. మణిపూర్ సంఘటనలు కాంగ్రెస్‌పార్టీకి సంబంధించినవి కావని, ప్రతిపక్షానికి చెందినవి కావని, భారతదేశం మొత్తానికి సంబందించినదని అన్నారు. బిజెపి విభజన సిద్ధాంతాలే రెండు తెగలమధ్య చిచ్చును పెట్టాయని అందుకే మణిపూర్ ఇపుడు కల్లోలంగా మారిందన్నారు. పార్లమెంటులో మోడీ రెండుగంటలపాటు ప్రసంగించడం తాను చూసానని, నవ్వడం, జోకులు వేయడం, పార్లమెంటులో నినాదాలుచేయడమే కనిపించిందన్నారు. ప్రధాని ఒక వాక్యం నినాదమిస్తే బిజెపి నాయకులు మరో నినాదం ఎత్తుకుంటున్నారని అన్నారు. బహుశా ప్రధాని మణిపూర్ మంటల్లో చిక్కుకున్నదన్న అంశమే ప్రధాని విస్మరించారని నాలుగునెలలుగా అక్కడ హింసాకాండ జరుగుతుంటే ప్రధానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. మైయిటీ కులస్తున్న ప్రాంతాలకు వెళ్లానని, వారు ఎంతోప్రేమగా మాట్లాడారన్నారు. కుకీ ప్రాంతాలకు వెళుతున్నపుడు కూడా ఇదే విధమైన భావాలు వచ్చాయన్నారు. కేంద్ర సెక్యూరిటీ సిబ్బంది మణిపూర్‌లో ఈపరిస్థితులను ముందెన్నడూ చూడలేదని కూడా చెప్పారన్నారు.

# తప్పుడు కేసులు కోర్టులో నిలబడవు

≫ సాధ్యమైనంత తర్వగా బయటకు తీసుకొస్తామని ఈసందర్భంగా చంద్రబాబు అన్నారు. అక్రమ కేసులతో వందల కుటుంబాల క్షోభకు కారణం అయిన ప్రతి ఒక్కరూ రానున్న రోజుల్లో మూల్యం చెల్లిస్తారని అన్నారు. ఆయా గ్రామాల్లో కుటుంబ సభ్యుల అరెస్టులతో తల్లడిల్లుతున్న వారికి ఒక తండ్రిలా తాను అండగా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అంగళ్ళు, పుంగనూరు ఘటనల్లో తెదేపా అధినేత చంద్రబాబు సహా వందలాది తెదేపా నేతలు, కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదుచేసిన సంగతి విదితమే. ఇప్పటివరకు 12 ఎఫ్ఐఆర్‌లు నమోదుచేయగా, 317 మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్లతో పోలీసులు కేసులు నమోదుచేశారు. ఇప్పటికే 81 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# మదనపల్లెలో టమాటా రూ.30

≫ మారారు. ప్రభుత్వం సైతం సబ్సిడీతో టమాటాలను కొనుగోలు చేసి రైతుబజార్‌లో రూ.50లకే విక్రయించింది. ఇలాంటి అత్యధిక ధరలు మార్కెట్‌యార్డులో ఇదే తొలి అంటూ అధికారులు సైతం తెలియజేశారు. ఉన్నఫలంగా ధరలు తగ్గడంతో కొత్తగా సాగుచేసిన టమోటా రైతులు కాస్త నిరాశకు గురవుతున్నారు. ఇవే ధరలు కొనసాగితే రైతులు నష్టాలు చవిచూడాల్సి వస్తోందని పలువురు చెబుతున్నారు. అధిక ధరలు లేకపోయినా రైతుకు గిట్టుబాటు ధర ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతుసంఘాల నాయకులు కోరుతున్నారు. ధరలు ఉన్నప్పుడు నియంత్రణకు చర్యలు తీసుకొన్న ప్రభుత్వం ధరలు లేనప్పుడు గిట్టుబాటుకు చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నారు. దేశవ్యాప్తంగా మదనపల్లె టమోటా ధరలపై చర్చ జరిగిన విషయం తెలిసిందే. ధరలు పతన దశకు చేరితేకూడా దేశవ్యాప్త చర్చ రావాలని రైతులు కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

12-8-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
ఏకాదశి .07-40; మృగశిర ఉ.08-13
వర్జ్యం సా.05-08 ల 06-50
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ధన ప్రాప్తి. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** మనోధైర్యంతో సమస్యలను ఎదుర్కొంటారు. స్త్రీలకు శుభ యోగం.

**మిథునం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**కర్కాటకం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. సంయమనం పాటించండి.

**సింహం:** ప్రశాంతత లభిస్తుంది. ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు.

**కన్య:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. సామాజిక సంఘర్షణకు గురవుతారు.

**తుల:** సామాన్యంగా ఉంటుంది. మనోధైర్యంతో సమస్యలను ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ఆరోగ్య సలహాలు పాటించండి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది. వాహన యోగం.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది.ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి.

**మీనం:** బంధువులతో వివాదాలకు ఆస్కారం, సంయమనం పాటించడం అత్యవసరం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:11/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 152837
2nd Prize Rs.7000/- 31901
3rd Prize Rs.3500/-
03381 05715 11973 40795 60432
60666 61934 75140 86008 92566
4th Prize Rs.200/-
1155 2160 2965 6306 7365 7396 7652
8423 8687 9057
5th Prize Rs.100/-
0578 0739 1959 2124 2729 4285 5146
5158 7733 9854
6th Prize Rs.50/-
0183 1743 3958 5544 6860 7967 9093
0226 1849 4053 5886 7144 7980 9201
0335 2025 4145 5904 7214 8025 9308
0392 2049 4393 5976 7242 8032 9371
0545 2274 4413 5989 7255 8056 9508
0607 2504 4432 6027 7315 8116 9579
0616 2841 4543 6047 7356 8130 9710
0693 2949 4583 6115 7412 8441 9883
0704 3180 4598 6485 7451 8501 9901
0768 3317 4815 6593 7488 8555 9996
0864 3336 5122 6629 7658 8618
1435 3354 5136 6644 7804 8705
1468 3435 5142 6693 7827 8720
1590 3802 5169 6709 7953 8915
1632 3930 5421 6768 7955 9058

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 534926
2nd Prize Rs.7000/- 38536
3rd Prize Rs.3500/-
11937 22514 28850 33866 41300
47164 64472 68883 84590 86437
4th Prize Rs.200/-
0075 0571 2247 3763 5132 6976 7140
8088 8231 9242
5th Prize Rs.100/-
2113 3055 3518 3792 6357 6390 6415
7335 8557 9411
6th Prize Rs.50/-
0186 1355 2568 4209 6241 7297 9297
0542 1445 2622 4242 6297 7530 9343
0586 1466 2678 4271 6318 7572 9480
0589 1533 2771 4374 6342 7737 9645
0646 1585 2820 4628 6485 8245 9747
0663 1603 2916 4727 6491 8292 9749
0696 1614 3094 4959 6571 8332 9753
0702 1648 3193 4989 6828 8360 9794
0762 1818 3372 5046 6837 8790 9820
0850 2150 3712 5152 6882 8799 9919
0929 2264 3765 5189 6942 9011
0982 2285 3785 5365 6950 9034
0999 2417 3856 5416 6970 9038
1041 2434 3996 5596 7023 9137
1052 2551 4031 6110 7078 9280

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:11/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 645482
2nd Prize Rs.7000/- 59458
3rd Prize Rs.3500/-
06768 09865 18967 40148 40209
46450 83124 90925 92365 96306
4th Prize Rs.200/-
0027 1490 2648 3454 6656 6936 6960
7633 8971 9345
5th Prize Rs.100/-
0682 1920 2516 2992 3458 3635 4172
6028 8669 9463
6th Prize Rs.50/-
0125 2042 3427 4682 6643 7975 9153
0323 2096 3761 5031 6648 8074 9231
0364 2143 3769 5074 6694 8096 9539
0404 2391 3877 5124 6770 8134 9542
0478 2443 3914 5143 6812 8188 9581
0533 2462 4041 5225 6868 8366 9651
0760 2632 4067 5393 6984 8375 9780
0914 2641 4086 5602 7007 8401 9947
1371 2701 4132 5606 7051 8598 9955
1389 2720 4166 5633 7210 8921 9998
1494 2823 4173 5668 7549 8960
1566 2946 4217 5967 7562 8977
1623 3132 4261 5992 7611 8999
1808 3397 4386 6142 7850 9016
1868 3414 4518 6496 7935 9044

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 728259
2nd Prize Rs.7000/- 22552
3rd Prize Rs.3500/-
01149 05993 13361 14866 36372
37549 41266 44985 66452 76541
4th Prize Rs.200/-
1222 1710 1823 2450 2512 2854 5127
5254 6427 8912
5th Prize Rs.100/-
0080 0428 1278 2465 2466 2561 2960
3032 4930 6516
6th Prize Rs.50/-
0079 2027 3621 4892 6277 7829 9197
0384 2103 3663 4982 6563 8229 9228
0546 2403 3705 4991 6597 8469 9302
0835 2563 3802 5022 6656 8479 9395
0991 2652 3935 5046 6731 8516 9490
1162 2656 4000 5155 6856 8619 9577
1199 2738 4233 5177 6875 8640 9636
1237 2867 4239 5200 6958 8678 9792
1268 2868 4244 5220 7270 8723 9980
1386 2889 4285 5296 7293 8730 9988
1470 2916 4407 5537 7300 8915
1527 3090 4452 5671 7448 8936
1529 3232 4458 5770 7574 9005
1795 3427 4664 6041 7634 9179
2010 3581 4693 6233 7788 9184

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:11/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 288841
2nd Prize Rs.7000/- 90356
3rd Prize Rs.3500/-
00456 04544 15884 23267 29096
29786 36001 44470 52794 84412
4th Prize Rs.200/-
0241 0451 0742 0871 1616 1971 2433
2783 5493 6134
5th Prize Rs.100/-
0683 0951 2652 5025 5170 6459 8318
8414 8804 9297
6th Prize Rs.50/-
0030 1751 3540 4194 5599 7076 8938
0079 1808 3572 4269 5670 7155 9100
0124 2107 3625 4292 5853 7226 9152
0224 2130 3774 4334 5935 7295 9191
0244 2207 3808 4351 6304 7321 9209
0327 2237 3872 4469 6344 7653 9219
0414 2453 3886 4812 6454 8112 9376
0587 2671 3905 5032 6474 8325 9557
0992 2769 3929 5047 6536 8387 9711
1284 2865 3963 5060 6746 8408 9866
1351 3048 4080 5126 6771 8441
1429 3109 4093 5159 6805 8468
1434 3138 4157 5474 6876 8639
1654 3233 4182 5487 6897 8771
1745 3483 4184 5568 6994 8906

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 479794
2nd Prize Rs.7000/- 48590
3rd Prize Rs.3500/-
02598 10048 13844 28607 55766
64891 77886 87036 88806 88988
4th Prize Rs.200/-
0771 1453 1937 2884 5818 5986 7258
7459 8595 8645
5th Prize Rs.100/-
2634 3939 4296 5701 6515 6555 7017
7077 7133 9056
6th Prize Rs.50/-
0038 1323 2432 4126 5627 7575 9342
0130 1404 2582 4293 5681 7713 9388
0339 1490 2775 4295 5991 7726 9408
0526 1515 2863 4313 6030 7904 9546
0609 1700 2928 4435 6125 8059 9730
0688 1900 3240 4598 6258 8232 9761
0799 2011 3288 4897 6396 8285 9818
0870 2112 3299 5048 6516 8309 9915
1051 2156 3401 5155 6664 8436 9950
1220 2197 3515 5170 6998 8603 9978
1249 2247 3592 5255 7113 8712
1253 2248 3716 5424 7211 8729
1261 2260 3731 5492 7446 8731
1274 2292 3742 5544 7478 8812
1299 2310 3976 5554 7519 9233

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:11/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 493226
2nd Prize Rs.7000/- 71693
3rd Prize Rs.3500/-
06877 17074 52044 55292 60378
61190 61288 75191 76436 82249
4th Prize Rs.200/-
0628 1660 1967 3454 6229 6327 7917
8863 9434 9853
5th Prize Rs.100/-
0290 0778 1338 2060 2516 3236 4206
4889 6109 6569
6th Prize Rs.50/-
0186 1512 3111 4098 5100 6620 8253
0287 1788 3172 4170 5170 6676 8513
0690 1835 3209 4187 5237 6791 8910
0730 1837 3308 4305 5511 6828 9027
0791 2024 3353 4450 5567 6980 9097
0998 2205 3365 4474 5848 6990 9328
1007 2476 3377 4481 6036 6999 9423
1088 2546 3566 4558 6051 7015 9621
1105 2606 3605 4671 6187 7147 9622
1116 2748 3845 4846 6209 7281 9902
1178 2760 3855 4856 6242 7489
1191 2839 3912 4859 6378 7952
1281 2935 3916 4897 6389 7974
1403 2940 3967 4974 6432 8132
1503 3098 4072 5037 6618 8204

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 843943
2nd Prize Rs.7000/- 01496
3rd Prize Rs.3500/-
05086 28950 30143 33529 47608
50660 59686 66145 71906 83415
4th Prize Rs.200/-
2597 3798 4139 4277 4845 5029 5211
5558 7092 9084
5th Prize Rs.100/-
0347 1053 2227 2333 3386 3748 6725
7129 7784 9655
6th Prize Rs.50/-
0011 1409 2682 4768 6686 8286 9559
0080 1416 2744 4797 6921 8333 9631
0087 1454 2769 5235 7149 8394 9651
0321 1518 3172 5377 7193 8426 9697
0438 1545 3484 5425 7238 8619 9744
0510 1590 3618 5644 7243 8631 9822
0686 1958 3697 5653 7573 8724 9864
0772 2071 3809 5660 7711 8750 9895
0816 2222 3846 5880 7738 8934 9910
1018 2238 3921 5899 7837 9066 9954
1020 2324 4071 5940 7958 9289
1187 2378 4340 5971 8142 9293
1257 2473 4460 6370 8170 9304
1283 2590 4601 6418 8194 9438
1396 2614 4626 6534 8282 9537

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:11/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 529719
2nd Prize Rs.7000/- 69313
3rd Prize Rs.3500/-
06682 07698 12716 13964 39248
42928 44966 50857 70385 75269
4th Prize Rs.200/-
2661 4015 5329 5858 6043 6877 7307
7527 8704 9669
5th Prize Rs.100/-
0362 1043 1119 1227 1272 2498 4057
7772 8026 8592
6th Prize Rs.50/-
0062 1442 2633 3841 5641 7026 8924
0185 1501 2642 3937 5711 7114 9121
0280 1741 2687 4119 5797 7165 9374
0498 1771 2780 4412 5828 7234 9391
0504 1831 2873 4531 5842 7356 9544
0515 2040 2999 4663 5871 7494 9685
0559 2045 3221 4711 6061 7897 9689
0583 2078 3335 4876 6137 7939 9816
0829 2117 3374 4885 6170 8175 9889
0941 2203 3397 4985 6176 8254 9987
1039 2252 3405 5230 6229 8497
1177 2332 3505 5418 6495 8545
1263 2351 3560 5457 6685 8653
1352 2547 3721 5489 6707 8674
1437 2606 3798 5624 6821 8775

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 737216
2nd Prize Rs.7000/- 56439
3rd Prize Rs.3500/-
35011 64929 66713 67536 69019
74584 81142 86158 91719 95523
4th Prize Rs.200/-
0607 1660 1680 2388 2696 2807 2929
4079 5343 6440
5th Prize Rs.100/-
0466 0922 1520 2516 2617 4202 4836
5218 7127 7960
6th Prize Rs.50/-
0026 1195 3048 4603 6427 8205 9455
0074 1219 3147 4627 6446 8221 9514
0110 1235 3200 4656 6540 8380 9536
0171 1278 3252 4938 6613 8383 9578
0296 1390 3334 4939 6759 8539 9581
0480 1474 3443 5087 7008 8590 9636
0526 1648 3584 5109 7067 8706 9661
0620 1852 3627 5133 7300 8867 9759
0752 1956 3680 5205 7396 8947 9930
0822 2127 3758 5232 7572 8997 9968
1054 2419 3768 5410 7725 9134
1068 2585 3771 5702 8135 9145
1076 2707 3783 5807 8145 9214
1099 2870 4021 6126 8177 9342
1168 2890 4208 6421 8201 9414

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:11/08/23

SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 347941
2nd Prize Rs.7000/- 93100
3rd Prize Rs.3500/-
14600 25464 36911 47139 58333
58807 69226 71418 82349 93525
4th Prize Rs.200/-
1105 3109 4396 4882 5097 5981 6404
7232 9296 9323
5th Prize Rs.100/-
0231 0366 0461 3166 4461 6667 7505
8244 8342 8826
6th Prize Rs.50/-
0189 1646 3056 4161 5970 6900 8753
0209 1824 3063 4164 5976 7258 8768
0562 1892 3168 4550 6075 7350 8968
0585 1995 3169 4848 6139 7455 9214
0592 2084 3259 5029 6198 7686 9301
0632 2205 3305 5049 6258 7788 9375
0725 2219 3502 5293 6335 7836 9414
0793 2336 3509 5343 6337 7873 9644
0852 2551 3535 5356 6390 7886 9720
0923 2607 3560 5455 6399 8057 9870
0974 2677 3594 5656 6606 8136
1404 2919 3628 5743 6625 8278
1447 2976 3790 5881 6861 8282
1513 3027 3869 5937 6872 8405
1635 3036 4000 5946 6880 8598

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 479498
2nd Prize Rs.7000/- 92749
3rd Prize Rs.3500/-
13519 24495 24665 35250 35995
46774 57530 68585 79799 81813
4th Prize Rs.200/-
1094 2708 4348 5444 5685 5817 6819
7928 8370 9169
5th Prize Rs.100/-
0910 2129 2667 2699 3615 4494 5666
7457 8560 9791
6th Prize Rs.50/-
0037 1414 2878 4881 6432 7688 9148
0097 1456 3106 4990 6456 7943 9236
0109 1541 3360 5053 6482 8168 9451
0124 1871 3445 5081 6608 8189 9561
0177 1873 3498 5285 6724 8211 9677
0215 1935 3571 5386 6826 8234 9690
0287 1983 3625 5551 6982 8279 9709
0833 2076 3854 5595 7049 8343 9777
0989 2141 4094 5761 7120 8578 9833
1123 2147 4100 5902 7121 8582 9925
1168 2153 4188 5947 7170 8620
1197 2310 4209 6187 7224 8643
1335 2358 4609 6188 7262 8886
1378 2458 4623 6197 7364 8897
1391 2534 4805 6231 7373 9048

# జగన్‌పాలనలో ప్రజలతోపాటు పోలీసులూ బాధితులే..



**పోలీసులపై దాడులకు తెగబడిన వైఎస్సార్సీపీ మూకలపై చర్యలేవీ?**

**అనంతపురంలో ఎక్సైజ్ పోలీసులపై దాడిని ఎలా సమర్థించుకుంటారు?**

**మంత్రి అప్పలరాజు పోలీసులపై దూషణలు పోలీసు అధికారుల సంఘానికి కన్పించలేదా?**

**మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు**

**అమరావతి, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనలో ప్రజలతోపాటు పోలీసులు బాధితులు అయ్యారని, కల్తీమద్యంతో పట్టుబడిన వైకాపా నేతలను పట్టుకున్న పాపానికి అనంతపురం జిల్లాలో పట్టపగలే అధికార పార్టీ నేతలు ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌పై దాడిచేసి, మహిళా కానిస్టేబుల్ దుస్తులు చించి దుర్మార్గానికి పాల్పడటాన్ని ఖాకీలు ఎలా సమర్థించుకుంటారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అంగళ్ళు, పుంగనూరు బైపాస్‌లో చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకోవటానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని సోదరుడు ద్వారకానాథ్‌రెడ్డి అరాచకం సృష్టించి తెలుగుదేశం శ్రేణుల తలలు పగలగొడితే, నిందితులను వదిలేసి, బాధితులపై పోలీసులు కేసులు పెట్టటాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. వైకాపా రౌడీ మూకల్ని వదిలేసి దెబ్బలు తిని రక్తం చిందించిన తెదేపా నేతలు, కార్యకర్తలపై సెక్షన్ 307 కింద కేసులు నమోదు చేయటం పోలీసు వ్యవస్థకే సిగ్గుచేటని అన్నారు. జరిగిన ఘటనలో చంద్రబాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయటం జగన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి అతని సోదరుడు ద్వారకానాథ్‌రెడ్డి రాక్షసానందానికి నిదర్శనం అన్నారు. సాటి సిబ్బందిపై దాడి చేస్తున్న అధికారపార్టీ నేతల్ని చట్టప్రకారం శిక్షించే దమ్ము, ధైర్యం డిజిపికి ఉన్నాయా? అని ప్రశ్నించారు. వైకాపా మూకల దాడిలో బాధితులైన చంద్రబాబు, తెదేపా నేతలపై తప్పుడు కేసులు పెట్టించినంత తేలిగ్గా, డిజిపి అధికారపార్టీ వారిపై చర్యలు తీసుకోగలరా? అని అన్నారు. తెలుగుదేశంపార్టీ వాళ్లు ఇచ్చిన ఫిర్యాదులు తీసుకోకుండా, తలల పగలగొట్టించుకుని రక్తగాయాలైనవారిపై హత్యాయత్నం కేసులు పెట్టించిన డిజిపికి అనంతపురంలో ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌పై జరిగిన దాడి కన్పించలేదా? అని అన్నారు. మహిళాకానిస్టేబుల్, ఎస్ఐలను కొట్టి, మహిళని చూడకుండా అసభ్యంగా ప్రవర్తించిన వైకాపా నేతలపై డిజిపి ఎలాంటి కేసులు పెట్టించి, ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. వైకాపా నేతలు, కార్యకర్తలపై కేసులు పెట్టేంత ధైర్యం డిజిపికి ఉందా? అని అన్నారు. చట్టప్రకారం తప్పుచేసిన వారిని శిక్షించే దమ్ము, సత్తా రాజేంద్రనాథ్‌రెడ్డికి ఉందా లేక ఎప్పటిలానే జీహుజూర్ అని వదిలేస్తారా? అని అన్నారు. తమ అవినీతి, దోపిడీ, తప్పులను ప్రశ్నించేవారిపై దాడులు చేయటం, పోలీసుల సాయంతో తలవంపులు అర్చకుడి యజ్ఞోపవీతాన్ని తెంపేసి, అతనిపై దాడిచేయటంపై జగన్‌రెడ్డిని సమర్థించే స్వామీజీలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అధికారమదంతో హిందూ దేవాలయాలను ధ్వంసం చేయించి, విగ్రహాలు పగలగొట్టించిన నాడు జగన్‌రెడ్డిని హిందూసమాజం నిలదీసి ఉంటే నేడు అర్చకులపై దాడిచేసే పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఆలయాలు, అర్చకులు, మహిళలు, చిన్నారులు, ప్రతిపక్షనేతలు, మీడియా సంస్థలు, సామాన్యప్రజలకు ఎవరికీ ఈ ప్రభుత్వంలో రక్షణలేకుండా పోయిందన్నారు.. సిఎం సొంత బాబాయ్‌ని దారుణంగా చంపేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థంచేసుకోవచ్చని అన్నారు.

**పోలీసులపై అధికారపార్టీ నేతల దాడులు, దూషణలు, వేధింపులు పోలీసు అధికారుల సంఘానికి కన్పించటం లేదా?:** రిషంత్‌రెడ్డి, అమ్మిరెడ్డి లాంటి పోలీసు అధికారులు, కొందరు కిందిస్థాయి సిబ్బంది అధికార పార్టీకి అడ్డగోలుగా సహకరిస్తున్నారని అన్నారు. సుళ్లూరుపేటలో వైకాపా నేత బరితెగించి ఎస్ఐపై చేయిచేసుకుంటే, పోలీసుశాఖ సదరు నేతను ఏంచేసింది. మంత్రి సిదిరి అప్పలరాజు పోలీసులపై దాడిచేశారని, మాజీ మంత్రి పేర్నినాని మీడియా సాక్షిగా పోలీసుల్ని దూషించారని అన్నారు. ఈ ఘటనలు ఏపీ పోలీసుల అధికారుల సంఘానికి కన్పించలేదా? అని ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలో ఎస్ఐ,మహిళా కానిస్టేబుల్‌పై జరిగిన దాడి కన్పించలేదా అని అన్నారు. పోలీసులకు ఇవ్వాల్సిన అలవెన్సులు, ఇతర ప్రయోజనాలు జగన్‌రెడ్డి నిలిపివేస్తే, పోలీసు అధికారుల సంఘం ఎందుకు ప్రశ్నించలేని దుస్థితిలో ఉందన్నారు. శ్రుతిమించిన జగన్‌రెడ్డి సర్కారు అవినీతి, అరాచకాలను పోలీసు వ్యవస్థ కట్టడి చేయలేదని ప్రజలకు అర్థమైందన్నారు. పోలీసులను వైకాపా నేతలు కొడుతుంటే, ఇక ఆ పోలీసులు మాకేం న్యాయం చేస్తారని ప్రజలు అంటున్నారంటే పరిస్థితి ఎలా ఉందో పోలీసు అధికారులు అర్థంచేసుకోవాలన్నారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా అదుపుతప్పిందని, ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం అన్నీ అణచివేయబడుతున్న వైనాన్ని ప్రజలు గమనించాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజలు ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టకుంటే, భవిష్యత్‌లో జరిగే పరిణామాలు ఇంకా దారుణంగా ఉంటాయన్నారు. పోలీసు శాఖ ఇప్పటికైనా రూల్ ఆఫ్ లా అమలు చేసి, తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. కనీసం పోలీసు అధికారులు వారి ప్రవర్తన మార్చుకుని చట్టప్రకారం పనిచేయాలని బొండా పేర్కొన్నారు.



## స్వామిసేవకుడిగా పవిత్రమైన సేవలు

### అభిషేకసేవకు పవిత్రజలాలు, సుగంధద్రవ్యాలు

**తిరుమల,ఆగస్టు 11ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా అవిర్భవించి వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్నారు. తిరుమలలో శ్రీనివాసుడు కొలువైన ఆనందనిలయంలోని బంగారువాకిలి దాటుకుని కులశేఖరపడి సమీపంలో అర్చనామూర్తిగా భక్తులను కటాక్షిస్తున్న కలియుగప్రత్యక్షదైవానికి ప్రతి శుక్రవారం వేకువజామున ఎంతో విశిష్టత,ప్రాధాన్యత ఉన్న అభిషేకం జరుగుతుంది. ఆలయ అర్చకులు భక్తితో అభిషేకిస్తారు. ఇందుకుగాను అవసరమైన పవిత్రజలాలు, సుగంధద్రవ్యాలను స్వామివారి సేవకుడిగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు తీసుకెళ్లి సమర్పించారు. టిటిడి ఛైర్మన్‌గా రెండవసారి గురువారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన కరుణాకర్‌రెడ్డి దంపతులు శుక్రవారం వేకువజామున స్వామివారి అభిషేక సేవలో పాల్గొన్నారు. సామాన్య భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా, వీలైనంత త్వరగా స్వామివారి దర్శనం చేయించేందుకు కార్యాచరణ రూపొందించే దిశగా ఆలోచన చేస్తున్నారు. టిటిడి ఛైర్మన్‌గా మరోసారి తనదైన ముద్ర వేసుకునే దిశగా పలు సంస్కరణలు తీసుకువస్తారనేది అటు ఆయన అనుచరుల్లో ఇటు భక్తుల్లో ప్రగాఢవిశ్వాసం. శుక్రవారం వేకువజామున ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి దంపతులు స్వామివారి అభిషేకసేవలో పాల్గొని ఆశీస్సులందుకున్నారు.



శుక్రవారం అవనిగడ్డలో వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం చెక్కును అందజేస్తున్న మంత్రి రోజా

## వైఎస్సార్ సున్నావడ్డీ పథకంతో అక్కచెల్లెమ్మలకు లబ్ధి: మంత్రి రోజా

**అమరావతి, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ సున్నావడ్డీ పథకం కింద రూ.1253.76 కోట్లు, కోటి 5లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి చేకూరుతుందని మంత్రి రోజా అన్నారు. శుక్రవారం కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో జరిగిన వైఎస్సార్ సున్నావడ్డీ పథకం లబ్దిదారులకు మంత్రి రోజా చెక్కును అందించారు. తొలుత జిల్లా కలెక్టర్ రాజబాబు మంత్రి రోజాకు ఘనస్వాగతం పలికారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే పేర్ని నాని, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, ప్రభుత్వ అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్, చిరంజీవిలపై సిబిఐ ఎంక్వైరీ వేయిస్తా

### ప్రజాశాంతి పార్టీ అధినేత కెఎ పాల్



**విజయవాడ,ఆగస్టు 11, ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కళ్యాణ్, చిరంజీవిలపై సీబీఐ ఎంక్వైరీ వేయిస్తానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కిలారి ఆనంద పాల్ (కేఏపాల్) హెచ్చరించారు. పవన్‌కి మాట్లాడటం రాదన్నారు. అతని ఇంగ్లీషు రాదని అని అమిత్‌షా తనకు చెప్పారన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మడం జరగదని పవన్ చెప్పగలవా? అన్నారు. దమ్ముంటే స్టీల్‌ప్లాంట్ అమ్మడం లేదని మోడీ నుంచి ఆర్డర్ తీసుకుని రమ్మనా న్నారు. ఏపీ మీద ఏ మాత్రం ప్రేమ లేని వాడు జనసేనలో చేరతాడ న్నారు. బుద్ధి బుర్ర లేకుండా మాజీ మంత్రి ఎవరో జనసే నలో చేరిందంటా ఎద్దేవా చేసారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసాడన్నారు. పవన్ జనసేనను బిజేపీలో విలీనం చేస్తాడ న్నారు. విజయవాడలోని ప్రజా శాంతి పార్టీ కార్యాలయంలో కేఏ పాల్ మాట్లాడుతూ చిటి కేస్తే ఏపీ సీఎం జగన్‌ను, వైకాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఎలను జైలులో పెట్టిస్తాననడానికి పవన్ కళ్యాణ్ ఎవరు అని కేఏ పాల్ ప్రశ్నించారు. విశాఖలో మోడీని ప్రశంసిస్తూ యాత్ర చేయడానికి సిగ్గు లేదా? అని పవన్‌ని ప్రశ్నించారు. పవన్, చిరంజీవి పిచ్చి కూతలు కూస్తే ఊరుకోనన్నారు. బిజెపి, టీడీపీని తిట్టి బయటకు వచ్చి మళ్లీ 15 సీట్లు కోసం టీడీపీతో అంట కాగుతున్నారన్నారు. పవన్, చిరంజీవిలు ప్యాకేజీ స్టార్లు అన్నారు. వాళ్ళ మాటలు ప్రజలు నమ్మొద్దని కేఏపాల్ చెప్పుకొచ్చారు. పవన్ తాగొచ్చి, డ్రగ్స్ కొట్టి వచ్చాడో నోటికివచ్చింది వాగుతున్నాడన్నారు. అతని వెర్రిచేష్టలన్ని మత్తులో చేస్తున్నావేనన్నారు. యువత అతన్ని ఆదర్శంగా తీసుకుంటే జీవితంలో చాలా నష్టపోతారన్నారు. పవన్ గతఎన్నికల్లో కన్నా దారుణంగా నష్టపోతాడన్నారు. పవన్ ప్యాకేజీస్టార్ అనే అంశానికి తానుకట్టుబడి ఉంటానన్నారు. గతంలో సీపీఐ, సీపీఎంలను మోసం చేసాడన్నారు. మాయావతి కాళ్ళమీదపడి బిఎస్పీతో పొత్తుపెట్టుకున్నాడన్నారు. ఆపార్టీలను మోసగించి చంద్రబాబుకు అంతర్గతఒప్పందాన్ని అనుసరించి అమ్ముడుబోయారన్నారు. తెలంగాణసీఎం కేసీఆర్ గ్రూప్-2పరీక్షలు వాయిదా వేయకపోతే నిరాహారదీక్షచేస్తానని వ్యాఖ్యానించారు.

## పరిశోధనలో విఐటి ఎప్పుడూ ముందుంటుంది

### విఐటి ఎపి వైస్ చాన్సలర్ ఎస్.వి.కోటారెడ్డి

**మంగళగిరి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** పరిశోధనలో విఐటి-ఏపి విశ్వవిద్యాలయం ఎప్పుడూ ముందుంటుందని



విఐటి-ఏపి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి పేర్కొన్నారు. త్వరలో క్యాంపస్ లో ఐడిఎస్ - విఐటి - ఏపి బ్లాక్ చైన్‌సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ పూర్తిగా ఐడిఎస్ నిధులతో ఏర్పాటుచేస్తామన్నారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి పాలివర్సిటీ మోటావర్స్ ల్యాండ్ పార్సిల్ కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. భారత్ బ్లాక్ చెయిన్ యాత్ర, వైస్ ప్రెసిడెంట్ ఓరుగంటి అరవింద్ మాట్లాడుతూ విఐటి-ఏపి విశ్వవిద్యాలయం భారత్ బ్లాక్ చేయిన్ యాత్రకు ఆతిథ్యం ఇస్తున్న మొదటి విశ్వవిద్యాలయం అన్నారు. విఐటి-ఏపి విశ్వ విద్యాలయం ఆతిథ్యంలో ఐడిఎస్ ద్వారా నిర్వహించబడిన భారత్ బ్లాక్ చెయిన్ యాత్ర బ్లాక్ చైన్ టెక్నాలజీ వ్యాపార నెట్‌వర్క్‌లో పారదర్శక సమాచారాన్ని పంచుకోవడానికి వీలు కల్పించు అధునాతన భారత్ బ్లాక్ చెయిన్ యాత్ర, ఏఐసిటిఈ మరియు విద్య మంత్రిత్వ శాఖ సహకారంతో ముందుకు సాగనుందని చెప్పారు. భారతదేశపు మొట్టమొదటి సాంకేతిక యాత్ర, భారత్ బ్లాక్ చెయిన్ యాత్ర భారతదేశం యొక్క గొప్ప బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వివరించడం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభా సెల్వరాజ్, డీన్, స్కోప్, విఐటి-ఏపి విశ్వవిద్యాలయం డాక్టర్ ప్రదీప్‌రెడ్డి, సునీల్ యడవల్లి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శిద్దాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన 'బాలినేని'



**ఒంగోలు, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి, వైకాపానేత శిద్దా రాఘవరావును మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం శిద్దా నివాసానికి వచ్చిన బాలినేని ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శిద్దా పుష్పగుచ్ఛంతో బాలినేనికి స్వాగతం పలికారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకే వెంకటరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మార్కాపురం మునిసిపల్ చైర్మన్ చిల్లంచెర్ల బాల మురళీ కృష్ణ, డిప్యూటీ మేయర్ వేమూరి శ్రీనివాసరావు, తాత ప్రసాద్, గొర్రెపాటి శ్రీనివాసరావు, కటారి శంకర్, కార్పొరేటర్ ఆదిపూడి శాండిల్య, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఎపిలో ఇంటింటికి రేషన్ అందించడం మంచి ప్రయత్నం: కర్ణాటక మంత్రి మునియప్ప

**విజయవాడ,ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులను లబ్దిదారుల ఇళ్ళకు అందిస్తున్న విధానం, వినూత్న ప్రయత్నమని, ఆచరణీయమని కర్ణాటక రాష్ట్ర ఆహార, పౌరసరఫరా శాఖామాత్యులు కెహెచ్ మునియప్ప ప్రశంసించారు. వ్యక్తిగత పనులపై విజయవాడ వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్యాలయంను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మునియప్పకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖా పరిశీలించి లబ్దిదారులకు నాణ్యమైన సరుకులను అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. రాయలసీమ జిల్లాలో పంపిణీ చేస్తున్న రాగులు. జొన్నలు పరిశీలించి ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. రేషన్ సరుకుల్లో పోర్టిఫైడ్ బియ్యంఅందించడంవల్ల లబ్దిదారులకు పుష్కల స్థితిలో పోషకాహారం అందుతుందన్నారు. మధ్యాహ్న భోజనంలో చిన్నారులకు పోర్టిఫైడ్ బియ్యంతో చేసిన అన్నం వడ్డించడం వల్ల వారు మరింత ఆరోగ్యంగా ఉంటారని మెచ్చుకు



ఏపీలో ఇంటింటికి రేషన్ అందించే వాహనాన్ని పరిశీలిస్తున్న కర్ణాటక మంత్రి మునియప్ప

మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు పుష్పగుచ్ఛం అందిఐంచి తన కార్యాలయంలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం గిడ్డంగి. ఎండీయూ వాహనం పంపిణీకి సిద్ధంగా ఉన్న రేషన్ సరుకులను కెహెచ్ మునియప్ప న్నారు. బాలింతలు, గర్భిణీలు పోర్టిఫైడ్ బియ్యం తీసుకోవడంవల్ల రక్తహీనత తదితర వ్యాధులు దరిచేరవన్నారు. రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న గోదమపిండి తదితర సరుకుల నాణ్యత మెరుగ్గా ఉందన్నారు.

## కొబ్బరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సమాయత్తం

### ఎపి ఆయిల్‌ఫెడ్ మేనేజర్ సుధాకరరావు

**అంబాజీపేట, ఆగస్టు 11,ప్రభాతవార్త:** కొబ్బరి (కోప్రా) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సమాయత్తం అవుతున్నట్లు ఏపీ ఆయిల్‌ఫెడ్ మేనేజరు యు.సుధాకరరావు తెలిపారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు సంఘాల నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సుధాకరరావు మాట్లాడుతూ మార్కెట్‌లో పచ్చి కొబ్బరికాయ, ఎండు కొబ్బరి కొనుగోలు ధరలు పతనమైనప్పుడు రైతులు ఆర్థికంగా నిలబడేందుకు ప్రభుత్వమే మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేస్తుందన్నారు. ఏపీ ఆయిల్‌ఫెడ్, నాఫెడ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు నేరుగా రైతుల నుండి కొనుగోలు చేసి, వారి బ్యాంక్‌ల ఖాతాలలోనే నగదు జమ చేస్తామన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పచ్చి కొబ్బరికాయలు వెయ్యింటికి రూ.7 వేలు, ఎండు కొబ్బరి క్వింటా రూ.8 వేలు ధర పలుకు తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మిల్లింగ్ కోప్రా క్వింటాలు రూ.10,860, బాల్ కోప్రా క్వింటాళు రూ.11,750కు కొనుగోలు చేస్తామన్నారు. ముందుగా రైతులు స్థానిక రైతు బరోసా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, ఆయిల్‌ఫెడ్ ఎం.డి.చావల బాబూరావుల ఆదేశా లతో డాక్టర్ బి.ఆర్. ఆంబేడ్కర్ కోనసీమజిల్లాలోని అంబాజీపేట, ముమ్మిడివరం, తాటిపాక, నగరం, కొత్తపేటలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తామని సుధాకరరావు తెలిపారు. తొలుత అంబాజీపేటలో ఈ నెలాఖరుకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు కార్యదర్శి యాళ్ళ సత్య భాస్కరరావు, కృషీవల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ గణపతి వీరరాఘవులు, బీకేఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు ముత్యాలజమ్మీల్, ఉప్పుగంటి భాస్కరరావు పాల్గొన్నారు.



అంబాజీపేటలో రైతు సంఘం నాయకులతో మాట్లాడుతున్న సుధాకరరావు



## చిలుక వాహనంపై దేవేరితో చిద్విలాసం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త:** కాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం, విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి చిలుక వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా రాజేష్ గురుకుల్, సూరిగురుకుల్స్ ముస్తాబు చేసారు. ఆదివారం రాత్రి తెప్పోత్సవానికి తీర్చి దిద్దిన శూలం అలంకారంలో తీర్చిదిద్దారు. ఉదయం ఆలయంలోని అలంకారమండపంలో స్వామిఅమ్మవార్లను చక్కగా అలంకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరై హారతులివ్వగా ఉత్సవమూర్తులను బోయిలు మోసుకొని వచ్చి వాహనాల మండపంవద్ద చిలుక వాహనంపై స్వామిఅమ్మవార్ల ప్రతిష్టించారు. ఆలయాధికారి దఫేదార్ వెంటరాగా ఉత్సవం మేళ తాళాలతో ముందుకు సాగింది. శుక్రవారం కావటంతో స్థానిక భక్తులతోపాటు తమిళనాడు, కర్ణాటకలనుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవం తేరువీధి, నెహ్రూ వీధి, సినిమావీధి, బాబు అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల మీదుగాసాగిఆలయానికి చేరింది. బిక్షాల గాలిగోపురం వద్ద నాయీ బ్రాహ్మణుల సంగీత నీరాజనం భక్తుల్ని అకట్టుకుంది.

## పోలీసుల తీరు పక్షపాత ధోరణి

### శిక్షలు కూడా వారే వేస్తే సరిపోతుంది కదా..

**వెంకటగిరి సంఘటనపై బహిరంగ చర్చకు వచ్చే ధైర్యమెవరికైనా ఉందా?**

**మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సవాల్**



**అమరావతి, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసుల వ్యవహారశైలి చాలా పక్షపాతంగా ఉంటోందని, నిందితులు తెదేపా వారైతే పోలీసులు వారిపట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని, పోలీసులు టేబుల్ ఇన్వేస్టిగేషన్ చేస్తున్నారే తప్ప, ఫీల్డ్‌లోకి పోయి విచారణ జరిపి కేసులు రిజిస్టర్ చేయటం లేదని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పోలీసులు తమ పద్ధతిని మార్చుకోవాలన్నారు.. కోర్టులు కూడ ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. తెదేపా నాయకులకు బెయిల్ రాకూడదు. రిమాండ్‌కు వెళ్లి తీరాలనే దృష్టితో పోలీసులు ప్రతిదానికి హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. పుంగనూరు ఘటనను సాకుగా తీసుకుని తెదేపా నాయకులను వేధించటమే పోలీసులు పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఎఫ్ఐఆర్‌లు రాసేది వీరే, కేసు రిజిస్టర్ చేసేది వీరే, నిందితులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి అరెస్టు చేసేది వీరే.. జ్యుడిషియల్ కస్టడీకి పంపేది వీరే. చార్జ్‌షీట్‌లు వేసేదీ వీరే.. శిక్షణ కూడ మీరే వస్తే ఓపనైపోతుంది కదా..అని పేర్కొన్నారు. వెంకటగిరిలో తెదేపా నాయకులు కేవలం దిష్టిబొమ్మ తగలబెడితే, దానికి పోలీసులు హత్యాయత్నం కింద కేసు రిజిస్టర్ చేస్తారా? అని ప్రశ్నించారు. ఒంటిమీద పెట్రోల్ పడ్డట్టు ఆధారాలు లేకపోయినా పెట్రోల్ పోసి నిప్పంటించబోయారని తప్పుడు కేసు పెడతారా? అని ప్రశ్నించారు.. అసలు అక్కడ మనిషే లేడట.. ఇలా జిమ్మిక్కులు చేసి కేసులు రిజిస్టర్ చేస్తున్నారని అన్నారు.. కత్తితోపొడిచినట్టు చిన్నగాయమైనా లేనపుడు కత్తి కనపడనపుడు అది హత్యాయత్నం ఎలా అవుతుందో కేసు రిజిస్టర్ చేసిన వారు తెలపాలని అన్నారు. తెదేపా నేతలను భయభ్రాంతులను చేయటం అన్యాయం అన్నారు. అనంతపురంలో ఎస్ఇబి పోలీసు స్టేషన్‌లో మహిళా కానిస్టే బుల్‌ను వైకాపా నాయకుడైన కార్పొరేటర్ చున్నీలాగి అసభ్యకరంగా ప్రవర్తించారని, చీరాలలో హెడ్‌కానిస్టేబుల్‌ను కిందపడేసి తల పగలగొట్టారని, ఎస్ఐ కూర్చొనబోయే కూర్చీని లాక్కొని కూర్చొబోయారని, ఇంత జరుగుతున్నా పోలీసులు చోద్యం చూస్తు న్నారని అన్నారు.. వారిపై 307 హత్యాయత్నం కేసు ఎందుకు నమోదుచేయలేదని ప్రశ్నించారు. పోలీసు అసోసియేషన్ ఏంచేస్తోంది..అంటూ ప్రశ్నించారు. వైకాపా నేతలు చూపించిన ఇళ్లల్లో రైడ్ చేసి ఆడ, మగ తేడా లేకుండా తెదేపా వాళ్లను భయభ్రాంతులకు గురిచేస్తే భవిష్యత్తులో మీకు పుట్టగతులుండవని అన్నారు. తెదేపా వల్ల ఏచిన్న సంఘటన జరి గినా అది హత్యాయత్నం కేసంటే.. దాన్ని జగన్ పీనల్ కోడ్ అనాలా? లేక ఇండియన్ పీనల్ కోడ్ అనాలా? అంటూ, వెంకటగిరి సంఘటనపై ఓపెన్ డిబేట్‌కు వచ్చే ధైర్యమెవరికైనా ఉందా? అని వర్ల రామయ్య సవాల్ విసిరారు. రాష్ట్రంలో జగన్ గుట్టు బయటపడిపోయిందని, ఇక ప్రజలు ఛీకొడతారని తెలుసుకుని ప్రజలకు వంగివంగి దండాలు పెట్టటం మొదలుపెట్టారన్నారు. వెంకటగిరి పోలీసుస్టేషన్‌లో రిజిస్టర్‌చేసిన క్రైమ్‌నెంబర్ 153 కేసులు వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

**SRIKAKULAM MUNICIPAL CORPORATION**

IFB Number/Tender Notice Number: 113/SMC/2023-24/Dt: 11-08-2023

| | |
|---|---|
| Download Start Date & time | 11/08/2023 11:30 AM |
| Bid Submission closing Date & time | 28/08/2023 04:30 PM |

Visit - www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner,
Srikakulam Municipal Corporation

వార్త

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.

-లాంగ్‌ఫెలో

# అవినీతిరహిత సమాజం సాధ్యమేనా?

'అవినీతి అధికారులను వదిలిపెట్టం, ఎంతటి వారైనా కఠిన శిక్షల నుంచి తప్పించుకోలేరు, అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడమే మా ధ్యేయం' అంటూ ఎన్నిరకాలుగా అభినయాలతో చెప్పొచ్చో అన్నిరకాలుగా విన్యాసాలు చేయడం పాలకులకు అలవాటుగా మారిపోయింది.ఇప్పటి ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు మాత్రమే అలా మాట్లాడుతున్నారని చెప్పడం లేదు. ఏనాటి నుంచో మాటల హెచ్చరికలు కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు, మంత్రులు అవినీతిపై తిరుగులేని పోరాటం చేస్తున్నట్లు ఉక్కుపాదంతో అణచివేస్తున్న ఉత్తరకుమార ప్రగల్భాలు పలికిన వారే. వారు ఎంతగా అరచి గీపెడుతున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో అవినీతి దేశవ్యాప్తంగా అంతగా పెరిగిపోతున్నది. ఎక్కడ అభివృద్ధి ఉంటుందో అక్కడ అవినీతి ఉంటుంది. ఈ రెండింటికి అవినాభావ సంబంధంఉంది. కానీ అభివృద్ధి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంది. అందుకే అవినీతిని నియంత్రించకుండా అభివృద్ధిని సాధించడం పూర్తిగా ఆశించిన ఫలితాలు రావనేది జగమెరిగిన సత్యాలు. దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలతో పథకాలు, ప్రాజెక్టులు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేకొద్దీ ఇందుగలడు అందు లేడని సందేహం వలదు చక్రి సర్వోపగతుండు ఎందెందు వెతికి చూసినా అందందెగలడన్నట్లు సర్వాంతరయామిగా విస్తరించిపోతున్నది. పాలకుల్లో రోజురోజుకు పెరిగిపోతున్న ఆశ్రితపక్షపాతం,అసమర్థత,నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. నిత్యం లక్ష్మీప్రసన్నంతో కళకళలాడే కొన్ని ప్రభుత్వ విభాగాల్లో కొందరు బాహాటంగా డిమాండ్ చేసి వసూలు చేసుకుంటున్నారు. పబ్లిక్‌గా జరుగుతున్న ఈదోపిడీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఇది శృతిమించిపోతున్నది. దేనికైనా హద్దుఅదుపు ఉండాలి. దారులుకొట్టి బతికే బంధిపోట్లు సైతం దోపిడీ తర్వాత దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. కొందరు అవినీతి అధికారులు ఆ వ్యవధి కూడా ఇవ్వడం లేదు.అయితే అవినీతిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం లేదని చెప్పడంలేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేస్తున్నారు. దాడులు చేయిస్తున్నారు. అరెస్టులు చేయించి జైళ్లకు పంపుతున్నారు. కొద్దోగొప్పో శిక్షలు వేయించగలుగుతున్నారు. శిక్షలశాతం ఇటీవల కాలం కొంత పెరిగినా అధిక శాతం కేసులు వీగిపోతున్నాయి. చార్జ్‌షీట్లు వేయడంలో ఏళ్లతరబడి జాప్యం కొన్ని కేసుల్లో అనుమతులు రాకపోవడం, మరికొన్ని కేసులను ఉపసంహరించడంతో ఎసిబి అంటే అవినీతి అధికారుల్లో భయభక్తులు సన్నగిల్లాయి. రాజకీయ అండ ఉంటే తమను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమా అంతకంతకు పెరుగుతుండడమే అవినీతి విస్తరించడానికి ఒక కారణంగా చెప్పొచ్చు. అవినీతి అధికారులపై ఎక్కడ దాడిచేసినా కోట్లకు కోట్లరూపాయలు ఆదాయానికి మించిన ఆస్తులు పట్టుబడుతున్నాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు విభాగంలో పనిచేస్తున్న నాలుగోతరగతి ఉద్యోగిపై దాడిచేస్తే వందకోట్ల రూపాయలకుపైగా ఆస్తులు పట్టుబడ్డాయి. అవినీతి రకరకాలుగా ఉంటుంది. ఇచ్చేవారికి,తీసుకునేవారికి తప్పమూడోవారికి తెలిసే అవకాశం లేదు.అంతా రహస్యంగానే జరుగుతాయి. వాటిని కూడా ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకోగలుగుతున్నారు.మరో అవినీతి ఉంది. పబ్లిక్‌గా అందరూ చూస్తుండగాడిమాండ్ చేసి వసూలు చేసుకునేది. దీనివల్లనే ప్రభుత్వానికి ఎక్కువ అప్రతిష్టవస్తున్నది. కొన్ని ఎమ్మార్వో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, రవాణాశాఖ, పోలీసు శాఖ ఇలా ప్రజలకు నిత్యం అవసరమయ్యే ప్రభుత్వ విభాగాల్లో ఈ అవినీతి పెరిగితే ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి. దీనిని ఎంతో లోతుగా దర్యాప్తు చేసి వలపన్ని పట్టుకోవాల్సిన అవసరం లేదు. ఒక్కొక్కపనికి ఒక్కొక్క రేటు పెట్టి వసూలు చేసుకుంటున్నారు. దీనిని పట్టుకోవడం పెద్ద కష్టం కాకపోవచ్చు. అయినా దీనిని కూడా నియంత్రించలేకపోతున్నారు. దీనికితోడు దర్యాప్తు ఏజెన్సీలపై రాజకీయ జోక్యం బాగా పెరిగిపోయింది. ఎవరి ఇళ్లపై దాడులు చేయాలి? ఎవరి మీద కేసులు పెట్టాలి? తదితర విషయాలు కొన్ని సందర్భాల్లో రాజకీయ నేతలే నిర్దేశించే పరిస్థితులు దాపురించాయి.చివరకు అటు సిబిఐ కానీ, ఇటు ఎసిబికానీ రాజకీయ నాయకుల కనుసన్నల్లో పెరిగే జాబితాలో చేరిపోయాయనే విమర్శను కొట్టివేయలేం. కొన్ని రాష్ట్రాల్లో ఎవరైనా అధికారులు చిత్తశుద్ధితో నెలలతరబడి పరిశోధించి అవినీతికి పాల్పడే అధికారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నా కోట్లాది రూపాయల అక్రమార్జితులపై దాడులుచేసి బయటకు తీసినా ఒక్క కలం పోటుతో కేసును ఉపసంహరిస్తున్నారు. ఇందుకు తాము ఎంతడబ్బు ఖర్చుచేసింది, కేసు విచారణలేకుండా విత్‌డ్రా చేయించుకొని గట్టెక్కినవారు కథలు కథలుగా చెప్పుకుంటుంటే నిజాయితీపరులైన అధికారులు విస్తుపోతున్నారు. ఆ డబ్బేదో తామే తీసుకుంటే సరిపోయేదనే భావన కొందరి అధికారుల్లో పెరిగిపోతున్నది. ఏదిఏమైనా ఒకనాడు ఎసిబి, సిబిఐ లాంటి దర్యాప్తు సంస్థల్లో ఉన్న విశ్వాసం రానురాను తగ్గిపోతున్నది. ఎన్నో లక్ష్యాలను ఛేదించిపెద్ద పెద్ద కుంభకోణాలు బయటపెట్టిన సిబిఐ కూడారాజకీయ ఒత్తిడిలకు తలొగ్గుతుందనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతి నిర్మూలన విషయంలో త్రికరణశుద్ధిగా వ్యవహరించాలి. ఈవిభాగాల్లో సమర్థులైన అధికారులను నియమించాలి. అప్పుడే పేదలసంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాలకులు వెచ్చిస్తున్న లక్షలాదికోట్ల ప్రజాధనం ఉపయోగపడుతుంది. కొంతమేరకైనా ఆశించిన ఫలితాలు లభిస్తాయి.

# ఇసిని ఉత్సవ విగ్రహం చేయొద్దు!

**ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లుపట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. కేంద్ర పెద్దలు కూడా మనసుపెట్టి ఆలోచించాలి. రేపు ఈ ప్రభుత్వం ఉండొచ్చు, ఉండకపోవచ్చు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదులుగా కేంద్రమంత్రిని నియమించే ఆలోచన ఏమాత్రం సమంజసంకాదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది.**

**దామెర్ల సాయిబాబ**

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన పాత్ర పోషించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన గురుతర బాధ్యత మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌పై ఉంచారు. అలాంటి ఎన్నికల కమిషన్(ఇసి)ను నిర్వీర్యం చేసేందుకు ఒకవ్యూహం ప్రకారం ప్రయత్నాలు ఏనాటినుంచో జరుగుతున్నాయి.ఈ పార్టీ,ఆపార్టీ అనికాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు ఇసి తమ చెప్పుచేతల్లో పనిచేసే విధంగా ఉండాలనే ధ్యేయంతో ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉన్నారు. అందుకే చాలా కాలంపాటు అసలు ఎన్నికల కమిషన్ ఉనికినే ప్రజలు గుర్తించలేదని చెప్పొచ్చు. మధ్యలో కొంతకాలం పాటు ఇసికి ఎక్కడలేని ప్రాధాన్యత లభించింది. ఆ తర్వాత రానురాను క్రమేపీ తగ్గుతూ వస్తున్నది. ఇప్పుడు తాజాగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుతో మరింత దిగజారుతుందనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సిఇసి) ఎన్నికల కమిషనర్ (ఇసి) నియామకాల ఎంపిక కమిటీలో భారత న్యాయమూర్తి (సిజెఐ) స్థానంలో కేంద్రమంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ బిల్లును రాజ్యసభలో గురువారం కేంద్ర పెద్దలు ప్రవేశపెట్టారు. ఎన్నికల సంఘం నియామకాల్లో ప్రభుత్వ జోక్యం, పెత్తనాన్ని పెంచి ఇసిని కీలుబొమ్మలా చేసేందుకు ఈ బిల్లును తెచ్చారనే విమర్శలను కొట్టివేయలేం. ఎన్నికల కమిషనర్ల నియామకాల్లో పార్లమెంటు చట్టం చేసేవరకు ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్షనేత, సిజెఐ కలిసి ఈ నియామకాలు చేయాలని సుప్రీంకోర్టు మొన్న మార్చిలో తీర్పుఇచ్చింది. ఈ తీర్పు రాక ముందు ఈ నియామకాలను కేంద్ర ప్రభుత్వం సిఫారసు మేరకు రాష్ట్రపతి చేసేవారు. న్యాయశాఖ మంత్రి ప్రవేశపెట్టిన ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, షరతులు పదవీకాలం బిల్లు -2023' ప్రకారం కమిటీకి ప్రధాని నేతృత్వంలో సంఘం ఏర్పాటవుతుంది. దీనిలో లోక్‌సభ విపక్ష నేత, ప్రధాని నియమించే ఒక కేబినెట్ మంత్రి సభ్యులుగా ఉంటారు. ఈబిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఒకవేళ పార్లమెంటు ఆమోదించినా సుప్రీంకోర్టు కొట్టివేసే అవకాశం ఉందని న్యాయవాద నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లోనేకాక మేధావుల్లో, ప్రజాస్వామ్యవాదుల్లో చర్చజరుగుతున్నది. ఇప్పటికే భారత్‌లో ఎన్నికలు ఒక ప్రహసనంగా మారిపోయాయి. బడితగల వారిదే బర్రె అన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కిఅయినా అధికారం దక్కించుకోవాలనే ఆరాటపడే వారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం, పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి.దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపులేకుండాపోతున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో అవీఇవి కాకపోతే భయపెట్టో, బ్రతిమిలాడో,ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు సకలప్రయత్నాలు చేస్తున్నా రు. ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. దాదాపు అన్ని రాజకీయపార్టీలు అదే పంథాలో నడుస్తున్నాయి. అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు.తమతమ ఆస్తులను కాపాడుకునేందుకు కొందరు,విస్తరించేందుకు కొందరు, సంఘంలో గౌరవ ప్రతిష్టలు ఉంటాయనే భావనతో మరికొందరు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. పదవుల కొనుగోళ్లకు కోట్లాదిరూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు.అలాంటివారికి కొన్ని సందర్భాల్లో పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి.ఆర్థిక,అంగబలం లేనివారు ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితులు కన్పించడంలేదు. ఒక పక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇచ్చేపార్టీనేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడుమాత్రం ఆయా ప్రాంతాల్లో వారికి ఉన్న కులబలమెంత? ఏమేరకు సమీకరించగలుగుతారు? ఆర్థికస్తోమత ఏమిటి? అంగబలమెంత? తదితర వివరాలు సమగ్రంగా సేకరించి వాటి ఆధారంగా టిక్కెట్లు ఇస్తున్నారు. ఇక కప్పదాట్లకు అదుపే లేకుండాపోతున్నది.అధికారం, పదవులే లక్ష్యంగా ఫిరాయింపులు జరిగిపోతున్నాయి. ఇటీవల ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తెలంగాణలో ఏకంగా స్వామిజీలుకూడా పాల్గొన్నట్లు ఆరోపణలు ప్రజాస్వామ్యవాదులే విస్తుపోతున్నారు. ఫలితంగా రాజకీయ రూపురేఖలు మారిపోతున్నాయి. పెట్టుబడి,రాబడి,తిరిగి పెట్టుబడి ఒక విషవలయంగా మారిపోయింది.ఈ ఆరాటపోరాటంలో కొందరు నేతలు చేయని అక్రమాలు అంటూ ఉండడం లేదు. తొక్కని అడ్డదారులు లేవు. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి

**ఒక్క మాట**


తెలిసిందే. ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎంత పెద్దఎత్తున డబ్బులు వెదజల్లుతున్నారో,మద్యం ఎలాపారిస్తున్నారో అందరికి తెలిసిందే. ఇటీవల తెలంగాణ మునుగోడులో జరిగిన మునుగోడు ఉపఎన్నికలో ఎన్నివందల కోట్లు వెచ్చించారో బహిరంగ రహస్యమే. మరో మూడు నెలల్లో జరగబోవు ఐదురాష్ట్రాల ఎన్నికలు, ఆ తర్వాత 2024లో జరగబోవు సాధారణ ఎన్నికల కోసం ఇప్పటి నుండే మందు, సామాగ్రి సమకూర్చుకుంటున్నారనే వార్తలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.అయితే ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటువేసే వాతా వరణం ప్రజలకు కల్పించలేరా? మద్యం,డబ్బు, పంపిణీ చేయకుండా చట్టాలు లేవా?అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నాయి? తదితర ప్రశ్నలన్నింటికిజవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలున్నాయి. అధికారులున్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని చట్టాలకు మరింత పదును పెట్టాలని డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే ఉన్నచట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? వాస్తవంగాచూస్తే భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్రప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేశారు. 1952నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలోనే పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి.ఎన్నికల్లో ఎలాప్రచారంచేయాలి, ఎంత డబ్బు ఖర్చుపెట్టాలి, సభలు సమావేశాలు ఏసమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్నివాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళి రూపొందించారు. అయితే ఆ నియమావళి దాదాపుచాలాకాలం పాటు ఫైళ్లలోనే నిద్రపుచ్చారు. ఆదిలో ఏకసభ్యకమిషన్‌గా ఏర్పడింది. కానీ ఒకవ్యూహం ప్రకారం దాన్ని త్రిసభ్య కమిషన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. ఇలా మార్చడానికి ఎన్నో కారణాలున్నాయి. అప్పుడు కమిషనర్‌గా ఉన్న శేషన్ ఆనాటి ప్రభుత్వ పెద్దలమాట వినకపోవడం, ఇతర సమస్యలు ఉండడంతో దాన్ని త్రిసభ్యకమిషన్‌గా మార్చారు.వాస్తవంగా చెప్పాలంటే చంద్రశేఖర్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు టిఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎలక్షన్ కమిషన్‌కు గతంలో ఎప్పుడూలేని ప్రాధాన్యత, గుర్తింపు లభించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి ఉందని సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది.రాజకీయ ఒత్తిదులకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చూపించారు. 1990 డిసెంబర్ నుంచి 1996డిసెంబర్ వరకు సిఇసి పదవిలో ఉన్న టిఎన్‌శేషన్ ఎన్నికల నిర్వహణలో పెనుమార్పులు తీసుకువచ్చారు.ఇసి స్వయంప్రతిపత్తి, సమగ్రతనునిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలు పట్టించారు. కొందరు నాయకులకు అయితే పగటిపూటనే కలలు తెప్పించారు.చివరకు కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడలమీద రాయాలన్నా వెనకాముందు ఆలోచించే పరిస్థితులు తెప్పించారు. తప్పుచేస్తే ఏమూలనుంచి కనిపెట్టి చర్యలకు ఒడిగడతారోననే భయం అభ్యర్థుల్లోనే కాదు వారిని బలపరుస్తున్న అనుచరుల్లో కూడా నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు.నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడఏమాత్రం వ్యవహరించినా చర్యలుతీసుకోవడానికి ఆనాడు ఇదే అధికారగణం ఏమాత్రం వెనుకంజవేయలేదు.అందుకేఏకసభ్య కమిషన్‌గా ఉన్న ఇసి కాస్త త్రిసభ్యకమిషన్‌గా రూపాంతరం చెందిందనే వాదనలను తోసిపుచ్చలేం.గతయేడాది ఎన్నికల కమిషనర్ల ఎంపికకు కొలీజియం అనే వ్యవస్థ నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలను విచారిస్తూ శేషన్ నిజాయితీని, నిర్భయత్వాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్ ప్రస్తావించారు.రాజకీయ ఒత్తిడిలకులొంగకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా శేషన్ నడుచుకున్నారని,అటువంటి ప్రధానఎన్నికల కమిషనర్‌మళ్లీ రావాలని ఆయన వ్యాఖ్యానించారు.ప్రస్తుతం కేంద్రప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లుపట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనవ్యక్తమవుతున్నది. కేంద్రపెద్దలు కూడా మనసు పెట్టి ఆలోచించాలి.రేపు ఈ ప్రభుత్వం ఉండొచ్చు,ఉండకపోవచ్చు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదులుగా కేంద్రమంత్రిని నియమించే ఆలోచన ఏమాత్రం సమంజసంకాదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికలకమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంతప్రమాదకరం.చట్టాలు,సంస్కరణలే కాదు రాజకీయాలకు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అదిసాధ్యమవుతుంది.●

ప్రకృతి వలె మాటలు కూడా మనలోని అంతరాత్మను సగం బహిర్గతపరచి, సగం దాచిపెడతాయి.



టెనిసన్

మాట మానవత్వానికి ప్రతీక, నిశ్శబ్దత దైవత్వానికి సంకేతం.



థామస్ కార్లైల్

## ప్రజావాక్కు



### చట్టాల్లో మార్పులు తేవాలి

రెండువేల పంతొమ్మిది నాటి పరువు నష్టం కేసులో కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దుచేస్తూ, ఆయనకు రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తూ గుజరాత్ లోని సూరత్ కోర్టు విధించిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ముదావహం. ఈకేసులో హైకోర్టు తీర్పును తప్పుపట్టడంతోపాటు ఆయన లోక్‌సభ సభ్యత్వం ఆఘమేఘాల మీద రద్దు చేస్తూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ తీసుకున్న నిర్ణయాన్ని సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది.కాగా ప్రజాజీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని, వారు మాట్లాడే విధానం వారు ప్రాతినిధ్యం వహించేప్రజలపైనా ప్రభావం చూపుతుందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలునేటి రాజకీయనాయకులకు సరిగ్గా వర్తిస్తాయి. ఈ మధ్యకాలంలోనేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడడం,అభ్యంతకరమైన పదజాలంతో మాటల తూటాలు పేల్చడం సర్వసాధారణమైపోయింది. అంతేకాక కొంతమంది తమ పదజాలంతో ప్రజలలో కుల, మత వైషమ్యాలు పెరిగేలా కూడా చేస్తున్నారు. ఇటువంటి పదజాలాన్ని వాడేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు మార్చాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కృత్రిమ మేధస్సును ఆహ్వానిద్దాం

కృత్రిమ మేధ గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. దీనివలన విద్య,వైద్యం, ఆరోగ్యం, ఆటోమేషన్, పరిశోధన, రోబోటిక్ సర్జరీ,అంతరిక్ష రంగంలో మానవ తప్పిదాలు తగ్గించడంవంటి లాభాలున్నాయి.ఇందులో ఇది రూపొందించడానికి అధిక ఖర్చు, సృజనాత్మక లోపం, ఒక్కోసారి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం, నిరుద్యోగం పెరగడం, మనిషిని సోమరిగా తయారు చేయడం, నీతి నియమాలు లోపించడం వంటి నష్టాలు కూడాఉన్నాయి. కొత్తలో నష్టాలు చూసి బెదిరిపోవడం ఏ రంగంలోనైనా సహజమే. అందువలన నష్టాలు తగ్గిస్తూ, లాభాలు పొందే విధంగా దేనినైనా మార్చుకోవడం మన చేతిలోనే ఉంటుంది. కావున కృత్రిమ మేధను ఆహ్వానిద్దాం.

-జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### మహిళా రైతులను గుర్తించాలి

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమపథకాలలో మహిళలకుప్రాధాన్యం కల్పించాలి. రుణాలు,వ్యవసాయ పరికరాలు, రైతు సంఘాలలో ప్రధానమైన బాధ్యత కూడా అమలు చేయాలి. నిధుల కేటాయింపులో నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేకమైన మహిళ రైతు సదస్సు నిర్వహించాలి. .

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### పేదలకు అవకాశం ఇవ్వాలి

నీతి నిజాయితీ సేవాగుణం గల పేదవారికే తెలంగాణ శాసన సభ ఎన్నికలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అన్నివర్గాల వారు ప్రయోజనం పొందుతారు. అందరికి అవకాశాలు కల్పించే కాంగ్రెస్ పార్టీ గతంలో కూలిపని చేసుకుని బతికిన నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది. అన్ని పార్టీల వారు దీన్ని ఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ధనం వంటి వాటికి కాకుండా నీతి, నిజాయితీ సేవాగుణం గల వారికి ప్రాధాన్యతనివ్వాలి.

-మిథునం, హైదరాబాద్

### ప్రజాదరణ ఉంటే చాలు

ఇందిరాగాంధీ విధానాలను వ్యతిరేకించి అప్పట్లో ఎంతో మంది నాయకులు పార్టీని వీడిపోయారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సార్లు చీలి పోయింది. దాన్నుంచి మరెన్నో కాంగ్రెస్ పార్టీలు పుట్టుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీరామారావు చంద్రబాబు హయాంలో కూడా ఇలానే జరిగింది. కాంగ్రెస్ పార్టీలోనే తెలుగుదేశం పార్టీ కూడా ఎన్నో సంక్షోభాలను, ఆటుపోట్లను, ఒడిదుడుకులను ఎదుర్కొంది. పరాజయాలను చవిచూసింది. అయినా తన ఉనికిని కోల్పోలేదు. అలానే ఉంది. ఈరెండు పార్టీలే కాదు ప్రజాదరణ ఉన్న ఏ రాజకీయ పార్టీ అయినా ఎంత కాలమైనా అలాగే ఉంటాయి. ఎంత మంది నాయకులు పోయినా ఇలాంటి పార్టీలకు నష్టం జరగదు.

-ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

### ఎరువులపై సబ్సిడీ పెంచాలి

పోషక విలువలు గల ఎరువులపై ఇస్తున సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట ఆశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయం వలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు,వర్షాభావ పరిస్థితుల వలనరైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు.ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడంవల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండజిల్లా

# మెడికల్ టూరిజంలో ముందంజ వేస్తున్న భారత్!

**బి. మధుపాళి**

నిన్న మొన్నటి వరకు కూడా దేశ రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, ఏదైనా పెద్ద జబ్బు చేస్తే వైద్యం కోసం విదేశాలకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు మనదేశం వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించడంతోపాటు నిపుణులైన బెస్ట్ ఎలిజబుల్ డాక్టర్లు అందుబాటులో ఉండడం, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అధునాతనమైన వైద్య పరికరాలు, సదుపాయా లు, ఇంగ్లీష్ మాట్లాడే స్టాఫ్ మన దగ్గర ఎక్కువగా ఉండటం, పైగా వైద్యానికి తక్కువ ఖర్చు అవుతుండటం వంటి ఇత్యాది కారణాలతో ఇప్పుడు మనదేశానికి వైద్యులు సైతం వైద్యం చేయిం చుకునేందుకు క్యూ కడుతుండటం ఎంతయినా యావత్ భారత దేశ ప్రజానీకానికే ఓ గర్వకారణమైన విషయం. అలాగే విదేశాల నుంచి వచ్చే వారు ప్రధానంగా తుంటి మార్పిడి, ఎముక మజ్జ మార్పిడి, కంటి శాస్త్ర చికిత్సల కోసం యేటా 200 మందికిపైగా విదేశీ రోగులు ముఖ్యంగా మొదటి ప్రాధాన్యతగా ఉన్న 'హెల్త్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా పిలువబడే చెన్నైకి రావడం, ఆ తర్వాత అత్యున్నత అర్హతలు కలిగిన వైద్య నిపుణులు, వైద్య పరిశోధన బృందాలకు బెంగళూరు నిలయంగా మారడంతోపాటు అక్కడికి సైతం విదేశీయులు ఆహ్లాదకరమైన వైద్యం కోసం ప్రపం చంలోని ఎక్కడెక్కడ నుంచో ఈ నగరానికి విచ్చేస్తుండటాన్ని బట్టి ఈ రెండు నగరాలు ఎంతగా వైద్యరంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. ఇంకా హీల్ ఇండియాలో మన తెలుగు ప్రజల ప్రముఖ నగరం హైదరాబాద్ సైతం కీలక స్థానమే. ఎందుకంటే హైదరాబాద్‌కు సులువైన రవాణా సౌకర్యం ఉండటం, అదీగాక అన్ని రకాల అధునాతనమైన వైద్యసదుపాయాలు ఉండటం, వైద్యం అందించడంలో చెయ్యి తిరిగిన, ఆరితేరిన డాక్టర్లు ఉండటం, పైగా విదేశీ విద్యార్థులు పలు భాషలు మాట్లాడే ఫెసిలిటేటర్స్ కూడా ఎక్కువగా ఈ నగరంలో ఉండటంతో విదేశీయులు వైద్యం కోసం ఈ నగరానికి సైతం రావడానికి మొగ్గు చూపుతున్నారు. ఇష్టపడు



తున్నారు అనే మాట సత్యదూరం కాదు.. ఇంకా చెప్పుకుంటూపోతే కేరళ రాష్ట్రం విషయానికి వస్తే అలెప్పీ 'మెడికల్ టూరిజం హాట్‌స్పాట్'గా గుర్తింపు పొందడం, ఆయుర్వేద చికిత్సల కోసం విదేశీ రోగులు ఈ నగరానికి రావడానికి అమితాశక్తిని చూపుతున్నారు. పైగా ఇక్కడి చికిత్స పచ్చని ప్రకృతి మధ్య రిసార్టు వంటి కాటేజెస్‌లో సాగుతుండటం వారిని ఎంతగానో ఆకట్టుకుంటున్నది. అలాగే తమిళనాడులోని చెన్నై తర్వాత వైద్యానికి ప్రసిద్ధి చెందింది కోయంబత్తూర్, ఇక్కడ వైద్యఖర్చులు కూడా తక్కువగా ఉండటం, పైగా ఈనగరంలో అల్లోపతితోపాటు సిద్ధ, ఆయుర్వేద, యునాని, హోమియోపతి, ఈఎన్‌టి, వెల్‌నెస్ వంటి చికిత్సలకోసం విదేశీరోగులు ఇక్కడకు వస్తున్నారు అంటే ఈ నగరం సైతం వైద్యరంగంలో ఎంతటి ప్రత్యేకతను, గుర్తింపును చాటుకుంటున్నదో మనమంతా అవగాహనకు రావొచ్చు. తర్వాత స్థానాల్లో ఉత్తర భారత్ లోని ఢిల్లీ, ముంబాయి వంటి నగరాలున్నాయి. ఏదిఏమైనా భారతదేశంలో మెడికల్ టూరిజం ఇలా దినదిన వర్ధమానంగా ఒక వెలుగు వెలుగుతుండడంతో మనదేశంలోని యూనివర్సిటీల్లో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులుసైతం దీనివల్ల జీవనోపాధి పొందుతున్నారు. ఎలాగంటే వైద్యంకోసం ఈ దేశానికి వచ్చే విదేశీయులకు వసతి,భోజనసౌకర్యాల నుంచి ఆస్పత్రుల చుట్టూతిప్పటం, వైద్యపరీక్షలకు వెంటఉండటం, ఆ విదేశీ పేషెంట్‌లకు, డాక్టర్లకు మధ్య దుబాసీలుగా వ్యవహరించడం వంటి సేవలను అందిస్తూ దాని ద్వారావచ్చే డబ్బు విదేశీవిద్యార్థుల ఖర్చులకు ఉపయోగపడడంతో అది వాళ్లకు ఓగొప్ప ఉపాధి మార్గంగా మారడంఅనేది నిజంగా ఓ ఆసక్తికరమైన పరిణామం.ఏమైనా ఈ మెడికల్ టూరి జం ఎంతోమందికి ఉపాధినిస్తూ, సంపదను సృష్టిస్తూ, మన భారతదేశ ఆర్థికవ్యవస్థ వృద్ధికి తోడ్పడటమే కాకుండా వైద్యంలో ఉన్నత ప్రమాణాలు సాధించేలా చేస్తూ మన దేశ వైద్యసేవలను అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లడం అనేది నిజంగా ఒక గొప్పవిశేషం.పైగా ఈఅద్భుతమైన పరిణామం మన భారత దేశకీర్తి,ప్రతిష్టలను అంతర్జాతీయస్థాయిలో మరింతగాఉజ్వలంగా ఇనుమ డింపచేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.●

# దేశీయ పరిజ్ఞానంతో అంకుర సంస్థల అభివృద్ధి

**డా.ముట్నూరు ఉపేంద్ర శర్మ**

భారత పారిశ్రామిక విధానం చాలా సంవత్సరాల నుండి మార్పు చెందుతూ వస్తున్న నేపథ్యంలో కాలానికి తగినట్టుగా అవసరాలను బట్టి అందులో మార్పులు చేశారు. స్వతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో దేశప్రగతికి, భవితకు అనువైన పటిష్ట పారిశ్రామిక పునాది వేయడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. 1991 పారిశ్రామిక విధానం ద్వారా నియంత్రణ ఆర్థిక విధానం నుండి సరళీకృత ఆర్థిక వ్యవస్థవైపు పయనానికి వీలుగా మార్పులు ప్రవేశపెట్టారు. కాలక్రమేణా ఆయారంగాల్లో ప్రభుత్వం పోటీతత్వాన్ని, సమర్థతను ప్రోత్సహించే సంధానకర్త పాత్ర పోషించాలన్న భావన వచ్చింది. రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్రముఖ పాత్ర వహించిన దేశీయ పరిశ్రమలు స్వావలంబన సాధించేదాకా దిగుమతులపై అధిక పన్నులను విధించే పద్ధతిని ప్రవేశపెట్టడం ఇందులో కీలకాంశం. తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థ 'సమున్నత శిఖరాలకు' చేరేదాకా ప్రభుత్వ నాయకత్వం వహించాలి. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం తన పాత్రను తగ్గించుకోవాలనే యోచన, వివిధరంగాల్లో మార్కెట్ శక్తులకు వెసులుబాటు తదితరాలపై కొవిడ్ 19 మహమ్మారి వ్యవహారంలో పునరాలోచన చేయాల్సి ఉంది. వైద్యసరఫరాలు, పరికరాలు, ఔషధాల కోసం మాత్రమేగాక ఎలక్ట్రానిక్, యంత్రాలు, రసాయనాల వంటి ఇతర రంగాల ఉత్పత్తుల కోసం మనదేశం కొన్ని ఇతర దేశాలపై ఆధారపడవలసి వస్తోంది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన విధానంలో లోపాలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. అందుకే స్వయం సమృద్ధి లేదా స్వావలంబన భారం ఉద్యమాన్ని ప్రభుత్వం ప్రకటించింది. దిగుమతులపై ప్రత్యేకించి కీలక వస్తు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం కోసం అనేక చర్యలు ప్రోత్సాహకాల ద్వారా ఆర్థిక శక్తిసామర్థ్యాల పునర్నిర్మాణమే ఈ ఉద్యమ ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచం కోసం భారత్‌లో తయారీ దిశగా తులనాత్మక సానుకూలత కల్పన కోసం కొన్ని రంగాలపై దృష్టి పెట్టాలి. తద్వారా కాలక్రమేణా ఈ రంగాలకు సంబంధించి భారత్ అంతర్జాతీయ విపణిలో ప్రధానపాత్ర పోషించగలదు. ప్రపంచం కోసం భారత్‌లో తయారీ నినాదం సాకారం కావాలంటే ప్రపంచస్థాయి నాణ్యతా ప్రమాణాలు అవసరం. అలాగే ఉత్పత్తి,



నాణ్యత పోటీకి కీలకచోదకాలు. అయితే చాలా ఏళ్లుగా భారత్‌లో నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక నియంత్రణ, పర్యావరణవ్యవస్థ, ప్రపంచ ధోరణులకు తగిన మార్పులు చేసుకోలేదు. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌ని అందిపుచ్చుకోవడంలో భారత్ ఎగుమతికి సవాల్‌గా మారింది. అయితే మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రవాణా ఖర్చులు తగ్గించుకుంటే పొదుపుతోపాటు ఉత్పత్తి ఖర్చు తగ్గింపులో తోడ్పడుతుంది. అలాగే నియంత్రణల ప్రభావాన్ని అంచనా వేయడానికి సంస్థాగత విధానం ఒకటి ఉండాలి. కొత్త నిబంధనల అమలు బరువును తగ్గించాలి. అంచనాలకు అందుబాటులో గల విధాన వ్యవస్థ వ్యాపార అభివృద్ధికి అనువైన వాతావరణం సమకూరుస్తుంది. మనదేశంలో పారిశ్రామిక ప్రగతి వేగం పొందాలి అంటే సాంకేతిక ఉన్నతీకరణ దిశగా దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించాలి. అంతేకాకుండా జాతీయ, అంతర్జాతీయ ఆవిష్కర్తల నుంచి సాంకేతిక పరిజ్ఞాన బదలీ సౌకర్యం కల్పించడం కూడా అవసరం. దేశీయ తయారీకి ఉత్తేజం కల్పించాలనే ఉద్దేశ్యంతో 15 ప్రధాన తయారీ రంగాలపై ఆయా మంత్రిత్వశాఖలతో సంప్రదింపులు చేసి భారత్‌లో తయారీ 2.0 కార్యక్రమంపై దృష్టి పెట్టింది. వస్త్రాలు, ఆహార తయారీ, ఆభరణాలు, ఔషధాలు, రసాయనాలు ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ వంటివి జాబితాలో ఉన్నాయి. దిగుమతుల పెరుగుదల, నాసిరకం వస్తు దిగుమతుల సమస్య పరిష్కారం కోసం, దేశీయ తయారీకి మద్దతు ఇవ్వడం కోసం ప్రభుత్వం ఇటీవల దిగుమతిపై కొన్ని రకాల పరిమితులు విధించింది. అవి పామోలివ్, టైర్లు, టీవీ సెట్లవంటి వాటికి టాక్స్‌లేకుండా చేసింది. దిగుమతులపై పర్యవేక్షణ పెట్టింది. అలాగే మరి దేశీయ తయారీ, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం మెరుగుదలకు ఉత్తేజమిస్తూ విదేశీ పెట్టుబడులకు ప్రోత్సహం కల్పించాలి. అవసరం అయిన మేరకు వెసులుబాటు కల్పించాలి. విదేశీ ప్రతినిధులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించాలి. అలాగే రవాణా ఖర్చులు తగ్గించుకోవాలి. పరిశ్రమలు ప్రోత్సహం కోసం మన కేంద్రప్రభుత్వం 100 లక్షల కోట్ల రూపాయల పథకాలకు సంబంధించిన జాతీయ మౌలిక సదుపాయాల కల్పన పథకసమూహాన్ని రూపొందించింది. అయితే కొవిడ్ అనంతరం అంకుర సంస్థల రంగం అభివృద్ధి చెందే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నేను రాజకీయ సన్యాసం చేస్తా, మీకు ఆ ధైర్యం ఉందా? : డికె సవాల్

**బెంగళూరు, ఆగస్టు 11:** నేను ఎవరినైనా కమిషన్ అడిగి ఉంటే ఈ రోజే రాజకీయాల నుంచి తప్పుకుంటానని, రాజకీయాల గురించి మాట్లాడనని, రాజకీయాల్లో ఉండను అంటూ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ప్రతిపక్ష పార్టీలకు సవాలు విసిరారు. ఈ విషయమై శుక్రవారం బెంగళూరులోని సదాశివ నగర్‌లో డికె శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ నా మీద వచ్చిన ఆరోపణలు నిరూపించకపోతే మాజీ సిఎం బసవరాజ్ బొమ్మయ్, మాజీ డిసిఎం ఆర్. అశోక్‌లు రాజకీయ సన్యాసం చేస్తారా అని ప్రశ్నించారు. నేను ఉన్న స్థానాన్ని, సీనియారిటీని గౌరవిస్తానని, అశోక్ ఏం మాట్లాడతారో నాకు బాగా తెలుసని, నాకంటూ ఓ వ్యక్తిత్వం ఉందని డికె శివకుమార్ చెప్పారు. కాంట్రాక్టర్ల బిల్లులపై మాజీ సిఎం బసవరాజ్ బొమ్మయ్, ఆర్ అశోక్‌తో సహా ప్రతిపక్ష నేతలు నా గురించి మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంట్రాక్టర్ బిల్లు ఎందుకు చెల్లించలేదు? అని కర్ణాటక డిసిఎం డికె శివకుమార్ బిజెపి నాయకులను ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయ్‌కి గానీ, ఆర్ అశోక్‌కు గానీ కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించకుండా ఎవరు అడ్డుకున్నారు? వాళ్ల దగ్గర డబ్బులు లేవా? అప్పట్లో మీ పదవులు సరైనవి కావా? ఈ ప్రశ్నకు ముందు బిజెపి నేతలు సమాధానం చెప్పాలని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ డిమాండ్ చేశారు. మిగిలిన వాటికి నేను కాంట్రాక్టర్లకు సమాధానం ఇస్తాను. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కొందరు ఫిర్యాదులు చేశారు. అసలు పనులు జరిగాయా లేదో పరిశీలించడానికి అవకాశం ఇవ్వాలి కదా, కాంట్రాక్టు పనుల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని బిజెపి నేతలు కూడా సభను అభ్యర్థించారు. అందుకే విచారణ కమిటీని ఏర్పాటు చేశాం. పనులు పూర్తయ్యాయో లేదో పరిశీలించాలని కమిటీని ఆదేశించామని డికె శివకుమార్ అన్నారు. ముందు, నాలుగేళ్లుగా బిల్లు చెల్లించక మౌనంగా ఉన్న వారు ఇప్పుడు విచారణ పూర్తయ్యే వరకు ఎందుకు వేచి ఉండరు? ఈ నాయకులు ఎందుకు తొందరపడుతున్నారు? దీని వెనుక ఏదైనా రహస్యం ఉందా? అని డికె శివకుమార్ బిజెపి నాయకులను ప్రశ్నించారు. మేము 10 నుంచి 15శాతం కమిషన్ అడిగారని బిజెపి నాయకులు ఆరోపించారు.



ఈ కమిషన్ ఎవరు అడిగారు? డికె శివకుమార్ అడిగారా? సిఎం సిద్ధరామయ్య అడిగారా? మంత్రులు, శాసనసభ్యులు అడిగారా? సంబంధి అధికారులు అడిగారా? అని చెప్పమని డికె శివకుమార్ బిజెపి నాయకులను నిలదీశారు. కేవలం రెండు చోట్ల మాత్రమే విచారణ జరగలేదు. ఇది ప్రతి చోటా జరుగుతుంది. పని చేస్తే బిల్లు చెల్లిస్తారు అని డికె శివకుమార్ అన్నారు.



# అణచివేత సందేశాన్ని పంపడానికే ఆకతాయిల లైంగిక హింస!

# మణిపూర్ పరిస్థితిపై సుప్రీంకోర్టు ఆవేదన

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** మణిపూర్‌లో మహిళలపై చోటుచేసుకుంటున్న హింసాత్మక దాడులపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఓ వర్గంలో అణచివేత సందేశాన్ని పంపేందుకు ఆకతాయిలు, మూకలు లైంగిక దాడులను ఉపయోగిస్తారని తెలిపింది. ఇటువంటి వాటికి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేసింది. బాధితుల పునరావాసం, పరిహారం చెల్లింపు, కూల్చిన గృహాలు, ప్రార్థనా మందిరాల పునరుద్ధరణ తదితర చర్యలతోపాటు మే 4 తర్వాత మణిపూర్‌లో మహిళలపై జరిగిన లైంగిక దాడుల స్వభావంపైనా విచారణ జరపాలని ముగ్గురు మహిళా మాజీ న్యాయమూర్తులతో ఏర్పాటు చేసిన కమిటీని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. మహిళలై లైంగిక నేరాలు, హింసాత్మక ఘటనలు ఆమోదయోగ్యం కాదు. రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, స్వతంత్రత, గౌరవాన్ని ఇవి తీవ్రంగా ఉల్లంఘిస్తాయి అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. గుంపులో ఉండటం వల్ల శిక్ష నుంచి తప్పించుకోవచ్చని భావించడంతో పాటు ఇతర కారణాల వల్ల ఆకతాయిలు మహిళలపై హింసకు పాల్పడుతుంటారు. వర్గ దాడుల సమయాల్లో అల్లరిమూకలు ఎదుటి వర్గాలకు అణచివేత సందేశాన్ని పంపేందుకు లైంగిక హింసను వాడతారు. మహిళలపై అటువంటి దాడులు చేయడం అత్యంత దారుణం.

ఇటువంటి వాటిని నివారించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని చీఫ్ జస్టిస్ డివైచంద్రచూడ్‌తో పాటు జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఆగస్టు 7న ఇచ్చిన ఈ తీర్పు ప్రతి తాజాగా అందుబాటులోకి వచ్చింది. దర్యాప్తుపే పూర్తిచేయడానికి నిందితులు అవసరమని పోలీసులు నిందితులను త్వరితగతిన గుర్తించి, అరెస్టు చేయడం ఎంతో కీలకమని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆలస్యమైతే ఆధారాలను లేకుండా చేయడం, సాక్షులను బెదిరించడం, అక్కడి నుంచి తప్పించుకుపోయే ప్రమాదం ఉందని తెలిపింది. ఇక ఇటువంటి వర్గపోరు భారీస్థాయిలో ఆస్తినష్టానికి దారితీస్తుందని వాటికి అడ్డుకట్ట వేయడం చట్టబద్ధ పాలన బాధ్యత అని స్పష్టం చేసింది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా భరోసా కల్పించేందుకు ఇందులోజోక్యం చేసుకుంటున్నట్లు సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే మణిపూర్‌లో బాధితుల పునరావాసం, పరిహారం చెల్లింపు, కూల్చిన గృహాలు, ప్రార్థనా మందిరాల పునరుద్ధరణ తదితర చర్యలను పర్యవేక్షించేందుకు ముగ్గురు హైకోర్టు మహిళా మాజీ జడ్జీలతో కూడిన కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కమిటీకి జమ్మూకశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్ నేతృత్వం వహిస్తుండగా బాంబే హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ శాలినీ పి.జోషి, ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ ఆశా మేనన్ సభ్యులుగా ఉంటారు.

# డ్రోన్ల భయంతో రెండు రష్యా విమానాశ్రయాలు మూసివేత!

**మాస్కో, ఆగస్టు 11:** మాస్కోపై ఇటీవల ఉక్రెయిన్ ఎడతెరిపి లేకుండా చేస్తున్న డ్రోన్ దాడులు రష్యాలో భయాన్ని పెంచినట్లున్నాయి. తాజాగా మాస్కోలోని రెండు విమానాశ్రయాలను కొద్దిసేపు మూసివేశారు. ఈ విషయాన్ని ఆర్ఐఎ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. వ్నుకోవ్ విమానాశ్రయ పరిసరాల్లో అనుమానాస్పద డ్రోన్ల కదలికలను గుర్తిండంతో డిపార్చర్స్, అరైవల్స్‌లను సస్పెండ్ చేశారు. ఎయిర్‌పోర్టు నియంత్రణకు సంబంధించిన కారణాలతో తాత్కాలికంగా ఆంక్షలు విధించాం. దీంతో వ్నుకోవ్ విమానాశ్రయంలో ల్యాండింగ్‌లు, టేకాఫ్‌లు నిలిచిపోయాయి. కొన్ని విమానాలను మాస్కోలోని ఇతర ఎయిర్‌పోర్టులకు మళ్లించాము అని పేర్కొంది. దీంతోపాటు ఇక్కడకు 150 కిలోమీటర్ల దూరంలోని కల్గా ఎయిర్‌పోర్టును కూడా కొద్దిసేపు మూసివేశారు. అనంతరం కొద్దిసేపటి రష్యా రక్షణ శాఖ ఓ డ్రోన్‌ను కూల్చివేసినట్లు ప్రకటించింది. విమానాశ్రయంపై దాడి చేయడానికి కీవ్ చేసిన యత్నాన్ని భగ్నం చేశాం. ఈ క్రమంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లలేదు అని పేర్కొంది. ఆ తర్వాత వ్నుకోవ్, కల్గా విమానాశ్రయాల్లో రాకపోకలను పునరుద్ధరించారు. రష్యా రాజధాని మాస్కోలోని ఓ కర్మాగారంలో నిన్న భారీ పేలుడు సంభవించింది. 56 మందికి గాయాలయ్యాయి. ఇందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఇటీవల మాస్కోపై డ్రోన్లు దాడి చేసినపుడు కూడా ఇలాంటి పొగే వ్యాపించిన సంగతి తెలిసిందే.

# ఫోర్జరీ ఆరోపణలు, ఆప్ ఎంపిపై సస్పెన్షన్ వేటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** నలుగురు ఎంపిల సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి రాఘవ్ చద్దాను రాజ్యసభ నుంచి సస్పెండ్ చేశారు. దీనిపై సభా హక్కుల కమిటీ దర్యాప్తు చేసి, నివేదిక ఇచ్చేంత వరకు ఆయన పై సస్పెన్షన్ వేటు కొనసాగుతుందని రాజ్యసభ స్పష్టం చేసింది. తమ అనుమతి లేకుండా తమను ఢిల్లీ బిల్లు ప్రతిపాదిత కమిటీలో చేర్చారంటూ ఆ నలుగురు రాజ్యసభ ఎంపిలు ఫిర్యాదు చేయడంతో ప్రత్యేక హక్కుల ఉల్లంఘన కింద ఆయనపై చర్యలు తీసుకున్నారు. రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ వేటు వేయాలంటూ రాజ్యసభ పక్షనేత పీయూష్ గోయల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభ్యుడి అనైతిక ప్రవర్తనను తీవ్రంగా తప్పుబట్టారు. నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించినట్లు చెప్పిన ఆయన దీనిపై సభా హక్కుల కమిటీ నివేదిక ఇచ్చే వరకు అతడిని సస్పెండ్ చేయాలని కోరారు. దీనికి అధికార పక్షం సభ్యులు మద్దతు పలికారు. దీంతో అతడిని సస్పెండ్ చేసినట్లు రాజ్యసభ చైర్ ప్రకటించింది. తనపై వస్తున్న ఫోర్జరీ ఆరోపణలను అంతకుముందు రాఘవ్ చద్దా తీవ్రంగా ఖండించారు. కమిటీలో భాగం కావాలని వారిని తాను ఆహ్వానించానని సంతకం ఫోర్జరీ జరగలేదు కాబట్టే పార్లమెంటరీ బులెటిన్‌లో దీని గురించి ప్రస్తావించలేదని అన్నారు. ప్రతిపక్షాల నోరు మూయించేందుకు బిజెపి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేశారని ఆప్ ఎంపిలు సంజయ్‌సింగ్, సుశీల్‌కుమార్ రింకూలను సస్పెండ్ చేశారని దుయ్యబట్టారు. మాట్లాడుతుండగా



ప్రతిపక్షాల మైక్‌ను ఆఫ్ చేశారన్నారు. ప్రస్తుతం బిజెపి తనను టార్గెట్ చేసిందని తనకు ప్రివిలేజ్ కమిటీ వారంలో రెండు నోటీసులు పంపిందని రాఘవ్ తెలిపారు. నిజాలు మాట్లాడకుండా తనను ఆపేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ఫలించవని అన్నారు. అనుమతి లేకుండా తమ పేర్లను ఢిల్లీ బిల్లు ప్రతిపాదిత కమిటీలో చేర్చారని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కు ఎంపిలు ఫిర్యాదు చేయడంతో ఈ వివాదం మొదలైన విషయం తెలిసిందే.

అనంతరం బిజూ జనతాదళ్, ఎఐఎడిఎంకె, బిజెపిలకు చెందిన ఎంపిలు సస్మిత్ పాత్ర, తంబిదురై, ఫాంగ్‌నాన్ తాము కూడా సంతకాల చేయలేదని తెలిపారు. జులై 20 నుంచి మొదలైన రాజ్యసభ వర్షాకాల సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఈ మేరకు చైర్మన్ దన్‌ఖడ్ వెల్లడించారు. రాఘవ్ చద్దాను సస్పెండ్ చేసిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

# కొనసాగుతున్న హవాయి కార్చిచ్చు బీభత్సం, 53కు చేరిన మృతుల సంఖ్య

**వాషింగ్టన్, ఆగస్టు 11:** అమెరికాలోని హవాయి దీవిలో ఏర్పడిన కార్చిచ్చు పెను నష్టాన్ని మిగిల్చింది. లహైనా రిసార్టు నగరంలో ఈ ప్రకృతి విపత్తు సృష్టించిన భీభత్సం కారణంగా మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 53 మంది ప్రాణాలు



కోల్పోయినట్లు హవాయి గవర్నర్ జోష్ గ్రీన్ వెల్లడించారు. అనుమానమేలేదు. లహైనా బాంబు పడినట్లుగా ఉంది. ఎటు చూసినా అంతా భస్మీపటలమైన నిర్మాణాలే కనిపిస్తున్నాయి అంటూ గ్రీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్చిచ్చు కారణంగా 1000కి పైగా నిర్మాణాలు ధ్వంజమయ్యాయి. అనేక కార్లు, వాహనాలు కాలిబూడిదయ్యాయి. హరికేన్ ప్రభావంతో బలమైన గాలులు వీయడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. చూస్తుండగానే నివాసాలను చుట్టుముట్టాయి. వీధుల్లో దట్టమైన పొగ అలముకుంది. ప్రజలు భయంతో పరుగులు పెట్టారు. కొందరు పొగ, మంటల బారి నుంచి తప్పించుకునేందుకు పసిఫిక్ మహాసముద్రంలోకి దూకారు. రంగంలోకి దిగిన అధికారులు, సహాయక సిబ్బంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇంకా కొందరు శిథిలాల కింద చిక్కుకోగా వారి కోసం గాలిస్తున్నారు. ఇప్పటివరకు 53 మృతదేహాలను గుర్తించగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు భావిస్తున్నారు. కార్చిచ్చును ఆర్పేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయినప్పటికీ ఇంకా కొన్ని చోట్ల మంటలు వేగంగా వ్యాపిస్తున్నట్లు హవాయి ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. ఇంకా ఆస్తి నష్టాన్ని అంచనావేయలేదు. కానీ నగరంలో చాలా వరకు నిర్మాణాలు కాలి బూడిదయ్యాయి. హవాయిలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో లహైనా కూడా ఒకటి. దీంతో హోటళ్లు, రిసార్టులసంఖ్య కూడా ఎక్కువే. ఇప్పుడవన్నీ ధ్వంసమయ్యాయని చెబుతున్నారు.

# మినీట్రక్కు,భారీ వాహనం ఢీ పదిమంది మృతి, ఐదుగురికి తీవ్రగాయాలు

**అహ్మదాబాద్, ఆగస్టు 11:** గుజరాత్‌లోని బావ్లా బాగోద్రా హైవేపై జరిగిన ప్రమాదంలో పది మంది అక్కడికక్కడే చనిపోయారు. ఒకమినీట్రక్కు అటుగా వెళుతున్న భారీ ట్రక్కును ఢీకన్న కారణంగా ఈప్రమాదంజరిగింది. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక పోలీసులు ప్రమాదస్థలికి చేరుకుని వివరాలను సేకరించారు.మృతులను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఛోటిలా నుంచి తిరిగి వస్తుండగా ఈప్రమాదంజరిగింది. మృతిచెందినవారిలో ఐదుగురు మహిళలు, ఇద్దరు పురుషులు, ముగ్గురుచిన్నారులు ఉన్నారు. అహ్మదాబాద్ఎస్పి అమిత్‌కుమార్ వాసావా మాట్లాడుతూ రాత్రి 12 గంటలకు ఛోతిలా దర్శన్‌నుంచి తిరిగివస్తున్న కుటుంబం ఉన్న వాహనాన్ని ఒక మినీ ట్రక్కు ఢీకొట్టిందని తెలిపారు. ఐదుగురు గాయపడినవారిని బగోదరా ఆసుపత్రికి తరలించామని, ఇతర ప్రయాణీకులు సురక్షితమేనని తెలిపారు. మృతదేహాలను ఆసుపత్రులకు తరలించామని, అన్నీ పూర్తిచేసిన తర్వాత మృతుల కుటుంబాలకు అందచేస్తామని ఎస్పీ తెలిపారు.

# వాకింగ్ చేస్తుండగా, బిజెపి నేత దారుణ హత్య

**లక్నో, ఆగస్టు 11:** ఉత్తరప్రదేశ్‌లో ఓ బిజెపి నేతలను ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. అందరూ చూస్తుండగానే తుపాకీతో కాల్చి అక్కడి నుంచి పరారయ్యారు. గురువారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. మొరాదాబాద్ ప్రాంతంలెఓ తన నివాసం ముందు బిజెపి నేత అనూజ్ చౌదరి తన సోదరుడితో కలిసి వాకింగ్ చేస్తుండగా, ముఖానికి మాస్కులు ధరించిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఆయన్ను అనుసరించి వెనుక నుంచి కాల్చారు కిందపడిపోగానే మరో రెండు సార్లు కాల్చి పరారయ్యారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్థానిక సిసి టివి కెమెరాల్లో రికార్డయ్యాయి. వీటి ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను పట్టుకునేందుకు ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇది రాజకీయ హత్యేనని మృతుడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన అనూజ్ చౌదరి స్థానిక రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు. గతంలో తనకు ప్రాణహానీ ఉంని సంభాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బిజెపి అగ్రనేతలతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అప్పట్లో ఆయనకు భద్రత కల్పించారు. అయితే ఆ తర్వాత ప్రత్యర్థులతో అనూజ్‌కు రాజీ కుదర్చడంతో ఆ భద్రతను ఉపసంహరించుకున్నారు.



# సిక్కు పోలీసులపై న్యూయార్క్‌లో ఆంక్షలు!

**న్యూయార్క్, ఆగస్టు 11:** అమెరికాలోని న్యూయార్క్ రాష్ట్రంలో ఓ సిక్కు పోలీసుపై ఆంక్షలు విధించారు. అడ్మినిస్ట్రేషన్‌లో సీనియర్ అధికారి హోదాలో ఉంటూ గెడ్డం పెంచకూడదని ఉత్తర్వులు జారీచేశారు. ఈ అంశంపై అమెరికా చట్టసభ సభ్యులు స్పందించి, దీనిని మతపరమైన వివక్షగా అభివర్ణించారు. న్యూయార్క్ రాష్ట్రంలో ట్రూపర్ చరణ్‌జోత్ తివాన గతేడాది మార్చిలో తన వివాహం నిమిత్తం తమ ఆచారం ప్రకారం గెడ్డం పెంచుకొనేందుకు ఉన్నతాధికారులను అనుమతి కోరాడు. కానీ అతడి అభ్యర్థనను అధికారులు తిరస్కరించారు. అత్యవసర సమయాల్లో గ్యాస్ మాస్క్ ధరించాల్సి వచ్చినప్పుడు అతడికి గెడ్డం అడ్డంకిగా మారుతుందని కారణంగా పేర్కొన్నారు. ఈ విషయం భారత దౌత్య బృంద ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. దీంతో వారు న్యూయార్క్ స్టేట్ గవర్నర్ వద్దకు దీన్ని తీసుకెళ్లారు. మరోవైపు భారత దౌత్యవేత్త తరణ్‌జీత్ సింగ్ సంధూ, బైడెన్ కార్యవర్గంలోని సీనియర్ అధికారుల దృష్టికి తెచ్చారు. ఇప్పటికే దీనిపై న్యూయార్క్ స్టేట్ పోలీస్, గవర్నర్ కార్యాలయం పనిచేస్తున్నాయని భారత్ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ సభ్యుడు డేవిడ్ వెప్రిన్ మాట్లాడుతూ తివాన అభ్యర్థన తిరస్కరించడం, పోలీసుల్లో పెరుగుతున్న మతపరమైన వివక్షే అని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై ఆయన ఎక్స్ వేదికపై స్పందిస్తూ, తాను రిలీజియస్ గార్బ్ లాను స్పాన్సర్ చేశానని, రాష్ట్ర చట్టం ప్రకారం తివానకు అనుమతులు ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర చట్టానికి వ్యతిరేకమన్నారు. అంతేకాకుండా ఈ ఘటనపై సిక్కు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సార్జెంట్ గుర్విందర్ సింగ్ స్పందిస్తూ, ఈ అధికారి తన మతాచారాలను పాటించినందుకు విధుల నుంచి తప్పిస్తే, మనకు రాష్ట్రంలో తగినంత మంది పోలీసు అధికారులు కూడ ఉండరు అని తెలిపారు. తాజాగా న్యూయార్క్ పోలీసుల ప్రతినిధి ఈ ఘటనపై స్పందిస్తూ, ఇటీవలే నిబంధనల్లో మార్పులు చేశామని వివరణ ఇచ్చారు. తాజా అంశంతో న్యూయార్క్ స్టేట్ పోలీస్ యూనిఫామ్ కమిటీ తలపాగా ఇతర అంశాలను పరిశీలిస్తోందని పేర్కొన్నారు. 2016లో సిక్కు అధికారులు యూనిఫామ్‌లో భాగంగా గెడ్డం పెంచుకోవడంతో పాటు తలపాగా ధరించేందుకు న్యూయార్క్ పోలీసు శాఖ అనుమతించింది.

# ఈక్వెడార్‌లో అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి హత్య

**క్విటో, ఆగస్టు11:** దాదాపు రెండేళ్లుగా హింసతో అట్టుడుకుతున్న దక్షిణ అమెరికా దేశం ఈక్వెడార్‌లో పరిస్థితులు తాజాగా మరింత దిగజారాయి. అక్కడ దుండగులు ఏకంగా దేశాధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న ఫెర్నాండో విలవిసెన్సియో అనే నాయకుడిని కాల్చి చంపారు. దేశ రాజధాని క్విటోలో రాజకీయ ప్రచార ర్యాలీ కొనసాగుతుండగా ఈ ఘోరం చోటు చేసుకుంది. అనంతరం బల గాలు జరిపిన కాల్పుల్లో ఓ అనుమానితుడు



గాయపడి, కస్టడీలో ఉండగా మరణించాడు. మరో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. అధ్యక్ష ఎన్నికలకు రెండు వారాలకంటే తక్కువ సమయమే ఉన్న వేళ ఫెర్నాండో హత్యకు గురవడం కలకలం సృష్టిస్తోంది. దేశంలో సంక్షోభం మరింత ముదిరే అవకాశాలను పెంచుతోంది. ఫెర్నాండో హత్య నేపథ్యంలో ఈక్వెడార్‌లో అత్యయిక స్థితి విధిస్తున్నట్లు దేశాధ్యక్షుడు గిలెర్మో లాసో ప్రకటించారు. తాను అధికార పీఠమెక్కితే అవినీతి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కొరడా ఝుళిపిస్తానని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫెర్నాండో ఇటీవల పదేపదే చెప్పారు. ఆయన్ను చంపేస్తామంటూ కొన్ని ముఠాల నుంచి బెదిరింపులు కూడా వచ్చాయి. ఫెర్నాండో మరణంతో ప్రస్తుతం అధ్యక్ష ఎన్నికల బరిలో ఏడుగురు అభ్యర్థులే మిగిలారు.

# మోడీజీ! అద్వానీ లేఖను గుర్తుచేసుకోండి.. ఎన్నికల సంఘ నియామకాలపై జైరామ్‌రమేష్ ట్వీట్



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఎన్నికల సంఘంలో నియామకాలు బదలీలకు సంబంధించి ఆనాడు బిజెపి పార్లమెంటరీ పార్టీ నాయకునిగా ఎల్కే అధ్వాని నాటిప్రధాని మన్మోహన్‌సింగ్‌కు రాసిన లేఖను కాంగ్రెస్ ఎంపి జైరామ్‌రమేష్ విడుదలచేసారు. ప్రస్తుతం ఎన్నికల సంఘంలోని చీఫ్ కమిషనర్, ఇతర కమిషనర్ల నియామకం, బదలీలు, ఇతర అంశాలకు సంబంధించిన సెర్చ్ కమిటీలో సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తిని మినహాయిస్తూ సవరణ బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టడంపై జైరామ్‌రమేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి అత్యున్నతస్థాయి నియామకాలకు ఉన్నతస్థాయి కొల్లిజియం ఏర్పాటుకావాల్సిందేనని ఆనాడు అధ్వాని తన లేఖలో వివరించారు. ఇపుడు ప్రతిపాదించిన బిల్లులో కేవలం రాష్ట్రపతి మాత్రమే ఎన్నికల సంఘం కమిషనర్లు, చీఫ్‌ను నియమిస్తారని నిర్ణయించారు. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధాని సిఫారసుచేసిన కేంద్రమంత్రి ఈకమిటీలో ఉంటారు. స్వతంత్ర ప్రతిపత్తికలిగిన ఎన్నికల సంఘం విదినిర్వహణలో వీరి నియామకాల్లో కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం పెరుగుతున్నదని ఆనాడు అధ్వాని వివరించారు. జైరామ్‌రమేష్ ఈ లేఖను ట్వీట్‌చేస్తూ ఆనాడు అధ్వాని ప్రతిపాదననుకూడా ఇపుడు మోడీ ప్రభుత్వం ఉల్లంఘించిందని, అంతేకాకుండా ఐదుగురుసభ్యులరాజ్యాంగ ధర్మాసనం తీస్పునుసైతం అతిక్రమించిందని ఆయన గుర్తుచేసారు. 2024 ఫిబ్రవరి 14న ఎన్నికల కమిషనర్ అనూప్‌చంద్రపాండే రిటైర్‌కానున్నారు. అప్పటికి ఆయనకు 65 ఏళ్లు వస్తాయి. దీనితో ఎన్నికల సంఘంలో ఖాళీ ఏర్పడుతుంది. వచ్చే ఏడాదే లోక్‌సభకు ఎన్నికలు కూడా జరుగుతాయి. ఇపుడు ప్రవేశపెట్టిన బిల్లుఎన్నికల సంఘాన్ని ప్రభుత్వ నియంత్రణలో ఉంచుకునేందుకే ప్రవేశపెట్టారని రమేష్ ఆరోపించారు.

# అధిర్‌రంజన్ సస్పెన్షన్ అప్రజాస్వామికం

## రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నాయకుడు ఆధిర్‌రంజన్‌చౌదరిని అనుచిత కారణాలపై సస్పెండ్‌చేసారనిరాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే వాదించారు. సభలో చౌదరి నీరవ్‌మోడీ అనే పేరును ఉదహరించారని, నీరవ్ అంటే హిందీలో శాంతి



అనే అర్థం స్ఫురిస్తుందని అన్నారు. ముందురోజు ఆధిర్‌రంజన్‌చౌదరి లోక్‌సభనుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. ప్రధానిపై విమర్శల దాడితోపాటు ఇతర మంత్రులను కూడా విమర్శలతో కించపరిచారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఆధిర్‌రంజన్‌పై వేసిన క్రమశిక్షణ వేటును అప్రజాస్వామికమని, నమ్మదగినదిగాలేదని అన్నారు. తాను వినియోగించినపదాలు ఎక్కడా ప్రధానిమోడీని కించపరచలేదని అన్నారు. ఎవ్వరినీ నొప్పించలేదని అన్నారు.

తానేమీ తప్పుగా మాట్లాడలేదన్నారు. మోడీజీ మణిపూర్ సంఘటనపై నీరవ్‌గా కూర్చున్నారని అన్నానని, దాని అర్థం మౌనంగా ఉన్నారనేనని అంతేకానీ తాను ప్రధానిని కించపరిచేందుకు అనలేదన్నారు. ప్రధానికూడా తాను ఆయన్ను అవమానించానని ఎక్కడా ఫీల్‌కాలేదని అన్నారు. ఆయన దర్బారీలే కావాలని ఈప్రతిపాదన తెచ్చారని, సభా హక్కుల కమిటీకి నివేదించారని, అప్పటిరకూ తనను సస్పెండ్‌చేసారని ఆధిర్ చెప్పారు. రాజ్యసభలో ఈప్రస్తావన తెచ్చిన మల్లిఖార్జున్‌ఖర్గే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఛైర్మన్ జగదీప్‌థంకర్‌కు విజ్ఞప్తిచేసారు. చౌదరిని సస్పెండ్‌చేయడంవల్ల ఆయన ఉన్న అనేక పార్లమెంటరీ కమిటీలనుంచి కూడా తొలగిస్తారని చెప్పారు.

# చైనా ఓ ఆర్థిక టైమ్‌బాంబ్: జో బైడెన్ తీవ్ర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, ఆగస్టు 11:** జనాభా, ఆర్థిక సమస్యలు చైనాను పేలడానికి సిద్ధంగా ఉన్న టైమ్ బాంబులా మార్చేశాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ పరిస్థితి మిగిలిన ప్రపంచాన్ని భయపెడుతోందన్నారు. గురువారం యూటాలోని పార్క్‌సిటీలో విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనాలో వృద్ధి మందగించిందని, దీనికి తోడు అక్కడ పనిచేసేవారి కంటే రిటైరైపోయేవారి సంఖ్యే అధికంగా ఉండడం సమస్యాత్మకంగా మారిందని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. ‘అత్యధిక నిరుద్యోగ రేటు కొనసాగుతోంది. దీంతో వారు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. అది ఏ మాత్రం మంచిది కాదు. సాధారణంగా చెడ్డవారికి సమస్యలుంటే, వారు మరింత చెడు పనులే చేస్తారు’ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజింగ్ చర్యలను వాషింగ్టన్ జాగ్రత్తగా గమనిస్తోందని, దాంతో పోరును కోరుకోవడం లేదని బైడెన్ వెల్లడించారు. బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టును ఆయన ఓ రుణ ఉచ్చుగా అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు కింద రుణం పొందాలనుకునే దేశాలు చైనా షరతులను కచ్చితంగా ఆమోదించాల్సి ఉంటుందన్నారు. అమెరికా సంస్థలు చైనాలో టెక్నాలజీ సంస్థల్లో



పెట్టుబడులు పెట్టడంపై ఆంక్షలు విధిస్తూ ఈ వారం బైడెన్ సర్కార్ ఉత్తర్వులు జారీచేసింది. చైనాతో సంబంధాలను కొంత మెరుగుపర్చుకొనేందుకు విఫలయత్నం చేసిన తర్వాతే ఈ ఉత్తర్వులు జారీ కావడం విశేషం. ఇప్పటి వరకు చైనాపై జోబైడెన్ చేసిన అత్యంత తీవ్రమైన వ్యాఖ్యలు ఇవేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# వాకింగ్ చేస్తుండగా, బిజెపి నేత దారుణ హత్య

లక్నో, ఆగస్టు 11: ఉత్తర ప్రదేశ్‌లో ఓ బిజెపి నేతలను ముగ్గు రు గుర్తు తెలియని వ్యక్తు లు దారుణంగా హత్య చేశారు. అందరూ చూస్తుం డగానే తుపాకీతో కాల్చి అక్కడి నుంచి పరారయ్యారు. గురు వారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. మొరాదా బాద్ ప్రాంతంలెఓ తన నివాసం ముందు బిజెపి నేత అనూజ్ చౌదరి తన సోదరుడితో కలిసి వాకింగ్ చేస్తుండగా, ముఖానికి మాస్కులు ధరించిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఆయన్ను అనుసరించి వెనుక నుంచి కాల్చారు కిందపడిపోగానే మరో రెండు సార్లు కాల్చి పరారయ్యారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తర లించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్థానిక సిసి టివి కెమెరాల్లో రికార్డయ్యాయి. వీటి ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను పట్టుకునేందుకు ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇది రాజకీయ హత్యేనని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ కు చెందిన అనూజ్ చౌదరి స్థానిక రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు. గతంలో తనకు ప్రాణహానీ ఉంని సంభాల్ పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. బిజెపి అగ్రనేతలతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అప్పట్లో ఆయనకు భద్రత కల్పించారు.

# మాజీ మంత్రి నవాబ్‌మాలిక్‌కు బెయిల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** మహారాష్ట్ర మాజీ మంత్రి నవాబ్‌మాల్లిక్‌కు మనీలాండరింగ్‌కేసులో సుప్రీంకోర్టు వైద్యకారణాల రీత్యా బెయిల్‌మంజూరుచేసింది. ఎన్సీపీ సీనియర్ నాయకుడు అయిన మాల్లిక్‌ను ఇడి అధికారులు 2022 ఫిబ్రవరిలో అరెస్టుచేసారు. ఉగ్రనేత దావూద్ ఇబ్రహీంతో అయనకు సంబంధాలున్నాయని హవాలా లావాదేఈలున్నాయని ఈడీ అధికారులు కేసులునమోదుచేసారు. ఎన్సీబి జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడేపై నవాబ్ మాల్లిక్ ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. సర్వీసులో ఆయన అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలుచేసారు. మంబయి కోస్తాతీరంలో 2021 అక్టోబరులో నిలిచిన ఉన్న క్రూయిజ్ ఓడపై దాడులునిర్వహించి షారూక్‌ఖాన్‌కుమారుడిని అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ఆసమయంలోమాలిక్ అల్లుడు సమీర్‌ఖాన్‌ను కూడా ఎన్సీబీ అధికారులు అరెస్టులుచేసారు.ఈ ఏడాది జులైలో బాంబే హైకోర్టు ఆతనికేసును విచారణచేస్తూ ఆయనకు వైద్యకారణాలరీత్యా ప్రత్యేక వైదక్యసాయం అందించాల్సి ఉందని, ఆయన జీవించే హక్కును ఎవ్వరూ తొక్కిపెట్టలేరని అభిప్రాయపడింది. అయినా కూడా హైకోర్టు ఆయనకు బెయిల్ నిరాకరించింది. ఆయనకు తీవ్రస్థాయి రుగ్మతలేవీలేవని అందుకు బెయిల్ అవసరంలేదని చెప్పింది. మాల్లిక్ లీగల్ బృందం ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, ఆయనకు మూడో దశ కిడ్నీ వ్యాధులు ఉన్నాయని నివేదికలతో సహా అందచేసారు. అయినా కూడా హైకోర్టు బెయిల్ నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించిన మాల్లిక్‌కు బెయిల్ మంజూరయింది.

# ట్రాఫిక్ అదుపునకు ఇంద్రకీలాద్రి రోడ్లకు బారికేడ్లు


చైర్మన్‌కు అన్నదాన విరాళం అందిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి రోడ్లకు ట్రాఫిక్ అదుపునకు ఇరువైపులా భారికేట్లను దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో తయారు చసి ఎస్ఆర్ మీడియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సత్యారెడ్డి ద్వారా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఆ క్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ పర్యవేక్షణలో పాల్గొని ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

- నిత్యాన్నదానానికి విరాళం :

దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎస్ జైన్ కుటుంబ సభ్యులు రు.1,00,000/-ల విరాళాన్ని ఆలయ చైర్మన్, కర్నాటి రాంబాబుకు అందజేశారు. దాతలకు అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనా నంతరం అమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, వెుువెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్ధ శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెహెచ్ మునియప్ప రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, దేవదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ రాగా, ఆలయ అధికారులు వారలను ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

# అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి కృషి

## జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు

**చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సైనికుల సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సేవ చేయడానికి తాము నిరంతరం సిద్ధంగా వున్నామని జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, విద్యుత్, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. చిత్తూరు ప్రైవేటు బస్టాండ్‌కు సమీపంలో శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులు, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, వెంకటేగౌడలు, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డిలతో కలిసి అమర వీరుల స్థూపంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ అమర వీరులు దేశానికి చేసిన సేవలను మననం చేసుకొని వారి కుటుంబాల సంక్షేమంకు కృషి చేస్తూ నిరంతరం ముందడుగు వేస్తున్నామన్నారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎంతోమంది అమర వీరులు వున్నారని, అలాగే ఇప్పటికీ దేశ సేవలో వున్న వారు జిల్లాలో భారీ సంఖ్యలో వున్నారని, ఇందుకు స్మారక చిహ్నం ఏర్పాటు కార్యక్రమానికి తాను హాజరు కావడం ఆనందంగా వుందన్నారు. సైనికుల త్యాగ నిరతి దేశానికి గర్వకారణమన్నారు. యుద్ధాలు, టెర్రరిస్టుల చేతుల్లో అనుకోకుండా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు వారి సేవ కోసం నిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఇలాంటి వారు స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలనుకొంటే వారికి ప్రభుత్వం సహకరించి స్థలం ఇస్తుందన్నారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం సందర్భంగా దేశ సేవలో కొల్పోయిన వారిని స్మరించుకోవడం జరుగుతోందన్నారు. జిల్లా కేంద్రం చిత్తూరులో ఇలాంటి గొప్ప కార్యక్రమంను ఏర్పాటు చేయడం సంతోషంగా వుందన్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ యుద్ధాలు, ఇతర దేశాల నుండి వచ్చే ముప్పును ఎప్పటికప్పుడు కనుక్కొని మనల్ని క్షేమంగా వుంచుతున్న సైనికులు, మాజీ సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు.

సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు ఎద్దైనా సమస్య వస్తే దానిని పోలీసు శాఖ ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించడానికి సిద్ధంగా వుందన్నారు. విశిష్ట సేవా గ్రహీత, చిత్తూరు జిల్లా మాజీ సైనికుల సంఘం డైరెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఇటీవల విధి నిర్వహణలో వున్న ముగ్గురు సైనికులు మృతి చెందారని, ప్రభుత్వం సకాలంలో స్పందించి వారి కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని,

మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించడానికి సైతం ప్రభుత్వం తగిన శ్రద్ధ వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా మాజీ సైనిక సంక్షేమ అధికారి విజయశంకర్‌రెడ్డి, కార్పొటర్లు, తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్థూపంను ప్రారంభించి నివాళులు అర్పించి సెల్యూట్ చేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఉషశ్రీ చరణ్, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు.

# ఏసిబికి పట్టుబడిన వీఆర్వో



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ప్రకాశం జిల్లా కనిగిరి మండలం ఏరువారిపల్లె విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కాసు వేణుగోపాల్‌రెడ్డి ఒక రైతు వద్ద లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం కనిగిరి కపిలా లాడ్జి వద్ద శుక్రవారం చోటు చేసుకోంది. ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామానికి చెందిన వీరంరెడ్డి చిన్న లక్ష్మిరెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి వాళ్ళ పెదనాన్న రామిరెడ్డి వార్లకు 5.72 ఎకరాలు భూమి కలదన్నారు. ఆ భూమి నిమిత్తమై 2.73 ఎకరాల సెంట్లు ప్రకారం విడివిడిగా భాగపంపకాల కొరకు పట్టాదారు పాస్‌పుస్తకాలు కావాలని వారు తీర్మాణం చేసుకోవడం జరిగింది. ఈ విషయమై వీఆర్వో కాసు వేణుగోపాల్‌రెడ్డిని గోసులవీడు సచివాలయ వాలంటీరుగా పనిచేస్తున్న వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి కలవడం జరిగిందన్నారు. అందు నిమిత్తమై వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి భాస్కర్‌రెడ్డిని రూ.31 వేలు లంచం కావాలని కోరడం జరిగిందన్నారు. ఈ నెల 9న ఏసీబీ వారికి వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డిపై లంచం అడిగినట్లు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వారి ఫిర్యాదు నిమత్తం శుక్రవారం వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి వద్ద కపిలా లాడ్జి సమీపంలో రూ.21వేలు లంచం తీసుకుంటున్న వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డిని అటాక్ చేసి అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శ్రీనివాసరావు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వెంటనే వారి డిపార్టుమెంటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అపర్ణ వారు వేణుగోపాల్‌రెడ్డి ఊరికి వెళ్లి వారి ఇంట్లో బీరువాలో తనిఖీ చేయగా పది ఈపాస్ పుస్తకాలు బీరువాలో ఉన్నట్లు తెలియజేయడం జరిగింది. తహశీల్దార్‌ను పాస్ పుస్తకాల గురించి అడుగగా సంబంధిత రైతులకు ఇవ్వమని కొన్ని నెలల కిందటే పాస్ చేశామని, అవి వీఆర్వో దగ్గర ఉంచుకొని కాలయాపన చేయడం జరిగిందన్నారు. వీఆర్వో జేబులో అదనంగా రూ.32,300లు ఉండటం కొసమెరుపు.

# ఎస్పీ బాల సుబ్రహ్మాణ్యం పేరుతో స్కూల్‌ని ప్రారంభించిన ఏఎన్‌యు


సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్‌ను సన్మానిస్తున్న ఏఎన్యూ విసి ప్రొఫెసర్ రాజశేఖర్,అధికారులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 11, ప్రభాతవార్త : వరి ్సటీలో శుక్రవారం ఘనంగా పద ్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మాణ్యం కాంస్యవిగ్రాహావిష్కరణ కార్యక్రమం జరిగింది. విశ్వవిద్యాలయంలో గాన గంధర్వ పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్పీ బాల సుబ్రహ్మాణ్యం స్కూల్ ఆఫ్ ఫెరా ్ఫర్మింగ్, ఫైన్ ఆర్ట్స్ ప్రారంభించారు. కార్యక్రమానికిముఖ్యఅతిధిగా ప్రముఖ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాధవపెద్ది మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎస్పీబాల సుబ్రహ్మాణ్యం స్కూల్ ఆఫ్ ఫెర్ఫార్మింగ్, ఫైన్ ఆర్ట్స్ ప్రారంభించడం ఎంతో శుభపరిణామమని, ఎస్పీ బాల సుబ్రహ్మాణ్యం వంటి మహానీయుని కాంస్య విగ్రహం ఆవిష్కరించడం ఎంతో సంతోషాని ్నచ్చిందన్నారు. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ కృషి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ఎస్పీ బాలు నుండి నేటి విద్యార్థులు సంస్కారాన్ని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నడవడికను నేర్చుకోవాలని సూచించారు. చదువు సంస్కారాన్ని నేర్పుతుందని ఎలా జీవించాలో తెలియజేస్తుందని విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువుకున్న చదువు కేవలం డబ్బు సంపాదనకే కాక ఇలాంటి సంగీత సాహిత్య, అభిలాషలతో కూడిన చదువు మనస్సు నింపుతుందని తెలిపారు. విశిష్ట అతిధిగా పాల్గొన్న రాష్ట్ర ఐ అండ్ పిఆర్ కమీషనర్ విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తంచేశారు. ప్రతి మనిషికి సంతృప్తిని ఇచ్చేవి సంగీత సాహిత్య లలిత కళలని అలాంటివి నేర్చుకునేల విశ్వవిద్యాలయం కళాశాలను ఏర్పాటుచేయడం సర్వదా హర్షణీయం అని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ ఎస్పీ బాలు గొప్పతనాన్ని, గాన గంధర్వ పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మాణ్యం స్కూల్ ఆఫ్ ఫర్ఫార్మింగ్, ఫైన్ ఆర్ట్ ్స ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమానికి ఫర్ఫారి ్మంగ్ ఫైన్ ఆర్ట్ ్స విభాగ సంచాలకురాలు పాత్రికేయ విద్యా విభాగాధిపతి ఆచార్య జి.అనిత అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, విశ్వవిద్యాలయ ప్రచార్యులు, ఆచార్యులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.




# వ్యవసాయ కళాశాలలో నా భూమి - నా దేశం

## -వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి

**తిరుపతిరూరల్, ఆగస్టు11 ప్రభాతవార్త:** వ్యవసాయ విద్యార్థులు దేశాన్ని ప్రేమించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం వ్యవసాయ కళాశాలలో నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి పది రకాల పండ్ల జాతి మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, అమర వీరుల ప్రాణ త్యాగాలను కొనియాడారు.

# శ్రీకాళహస్తిలో పంచాయతీలన్నీ వైఎస్సార్సీ ఖాతాలోకి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గతంలో మిగిలిన గ్రామ సర్పంచ్‌లు, వార్డులసభ్యుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ చతికిల పడింది. నామినేషన్లు కూడా సక్రమంగా నింపలేక చివరకు రోడ్డు మీద కూర్చొని ధర్నాలు చేసే దుస్థితికి దిగజారింది. దాంతో వార్డు సభ్యులు సర్పంచ్ పదవులన్నీ అధికార వైకాపా ఖాతాలో పడింది. ఎన్నికల్లో అధికార పార్టీ వ్యూహాలు తెలిసినప్పటికి అందుబాటులో ఉండాల్సి న శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు లేకపోవటంతో ద్వితీయశ్రేణి నాయకులను అధికార పార్టీ నాయకులు, అధికారులు, పోలీసులు ఊపేసారు. ఎన్నికలంటే నామినేషన్ల పర్వం నుంచి ప్రారంభమౌతుంది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం పెనుమల్లాం, శ్రీకాళహస్తి మండలంలోని పంచాయతీలు అన్ని వైకాపా ఖాతాలో పడ్డాయి.

ఎన్నికలు జరిగిఉంటే ఎవరి సత్తా ఏమిటో తెలిసేది?!

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పంచాయతీల్లో మిగిలిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా గురువారం నామినేషన్ల పర్వం జరగాల్సి ఉంది. అయితే ఇక్కడ సజావుగా ఎన్నికలు జరిగి ఉంటే ఏ పార్టీ సత్తా ఏమిటి? ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారు? అనే అంశాలు తేటతెల్లమయ్యేది. కానీ తెలుగుదేశం పార్టీ నాయకత్వ లోపంతో అన్ని అదికార పార్టీ ఖాతాలోకి పోయాయి. ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలంలోని కొన్ని పంచాయతీలకు జరగాల్సి న ఎన్నికలకు సంబంధించి గురువారం జరిగిన నామినేషన్ల పర్వం ప్రహసనంగా మారింది. అధికార పార్టీ తమ సత్తాచాటుకొని ఎన్నికలు జరగాల్సి న చోట ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిల్చుకున్నారు. దాంతో దాదాపు ఆ స్థానాలు వైకాపా ఖాతాలో ఏకగ్రీవాలే. ఏర్పేడు మండలంలోని పెనుమల్లం పంచాయతీకి సర్పంచ్ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకు నోటిఫికేషన్ జారి చేసారు. గురువారం నామినేషన్ల సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. గిరిజన మహిళలకు రిజర్వ్ కాబడిన ఈ సీటుకు తెలుగుదేశం అభ్యర్థి నామినేషన్‌ను చించివేసారని దేశం నాయకులు ఆందోళనకు దిగారు. ఇక్కడ అధికారులు అందించిన సమాచారం మేరకు రెండు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. కాగా శ్రీకాళహస్తి మండలంలోని జగ్గరాజుపల్లి, బొక్కసం పాళెంలలో రెండు వార్డులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి రఫీఖాన్ తెలిపారు. బొక్కసం పాళెం వార్డుకు దుర్గం నాగమ్మ, జగ్గరాజుపల్లికి ఎస్‌సి ఉమెన్ యానాది బుజ్జమ్మలు ఏకగ్రీవం అయినట్లు తెలిసింది.


తొట్టంబేడు మండలంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ దృశ్యం

పరిశీలనలో తొట్టంబేడు దేశం అభ్యర్థులు గల్లంతు:

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలోని పెన్నల పాడు పంచాయతీ సర్పంచ్‌కు ఎన్నికలు జరగాల్సి ఉండగా నామినేషన్ల పర్వం వరకు సాగింది. అయితే శుక్రవారం పరిశీలన సందర్భంగా అధికార పార్టీ తమ సత్తాచాటింది. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నామినేషన్లు సక్రమంగా లేదని తిరస్కరించారు. కారణాలు ఇలా ఉన్నాయి. తెలుగుదేశం తరఫున ఇద్దరు టి.విజయ(కొన్నలి), ఎం.సరోజ(పెన్నల పాడు)లు నామినేషన్లు దాఖలు చేసారు. అయితే నిష్ణాతులున్నపార్టీలో నామినేషన్లు కూడా సక్రమంగా నింపుకోలేని దుస్థితి చోటు చేసుకుంది. ఇది కూడా పరిశీలించుకునే స్థితిలో తెలుగుదేశం పార్టీ లేదా? అనే విమర్శలు చోటు చేసుకున్నాయి. విజయ ఓటర్ కార్డులో ఓ రకం సంతకం నామినేషన్ ఫారంలో మరో రకం సంతకం ఉండటంతో తిరస్కరించారు.

అంతేకాక సాక్షి సంతకాలు ఫోర్జరి అని ఫిర్యాదులు అందాయి. మరో అభ్యర్థి రాజమ్మ నో డ్యూస్ సర్టిఫికేట్లు పొందుపరచలేదని అధికారులు తిరస్కరించారు. అంటే తెలుగుదేశం పార్టీలో నామినేషన్లు కూడా సక్రమంగా పూర్తి చేయలేని స్థితిలో ఉన్నారా? అని పరిశీలకులు చర్చించుకుంటున్నారు. ఇక్కడ అధికార పార్టీ వారు రెండు నామినేషన్లు దాఖలు చేయగా మోహనమ్మ అనే మహిళ సమర్పించిన నామినేషన్లలో ఖాళీలను వదలి పెట్టారు.

# ప్రజాక్షేత్రంలో చంద్రబాబు అలుపెరుగని పోరాటం

## జలపోరాటంతో వెల్లివిరిసిన ప్రజాచైతన్యం - టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నిరంతరం ప్రజాక్షేత్రంలో నవ్యాంధ్ర విధ్వంసానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పోరాట పటిమను చూసి ప్రజలు విస్మయంచెందుతున్నారని, పదిరోజుల జలపోరాటంతో ప్రజాచైతన్యం వెల్లివిరిసిందని ఆంధ్రప్రదేశ్ తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు వేసే ప్రతి అడుగు యజ్ఞసమానమే అన్నారు. నిత్యకృషీవలుడు, నిరంతర పోరాటయోధుడు అని అన్నారు.. జగనాంధకారం త్వరలో వీడిపోతుందని ప్రజలకు చంద్రబాబు భరోసా నిచ్చారన్నారు. తమ నేత చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నా లేకున్నా విరామం లేకుండా కష్టపడతారని, గత 40ఏళ్లకు పైగా ఆయన రాజకీయ జీవితాన్ని గమనించిన వారందరికీ తెలుసు అని అన్నారు. వయసు మీరుతున్నా, గత రెండేళ్లుగా జగన్‌రెడ్డి దెబ్బకు విధ్వంసమైన నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు చేస్తున్న శ్రమ ప్రజలకు, రాజకీయ నాయకులకు కూడ విస్మయానికి గురిచేస్తోందన్నారు.. అందరి నోళ్లల్లో ఒకటే ప్రశ్న అని, ఈ వయసులో చంద్రబాబుకు అంత శక్తి, అంత ఉత్సాహం ఎలా వస్తున్నాయని అంటున్నారని అన్నారు. ఏ వ్యక్తికైనా సామాజికహితం కోసం బలమైన దీక్ష ఉన్నపుడు ఆ వ్యక్తి సహజశక్తి పదిరెట్లు పెరుగుతుందని నిపుణుల అభిప్రాయం అన్నారు. ఈ సూత్రం 72ఏళ్ల యువకుడు చంద్రబాబుకు పూర్తి అన్వయిస్తుందని వారంటున్నారని పేర్కొన్నారు.

చంద్రబాబు దీక్ష-వికసిత నవ్యాంధ్ర:

రేయింబవళ్లు శ్రమించి నూతన నవ్యాంధ్ర కోసం పక్కా ప్రణాళికలు రూపొందించి కొద్దికాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటపై పరుగులెత్తించారని అన్నారు. అయితే 2019 ఎన్నికల్లో ప్రజల ఆలోచన వేరుగా ఉండటంతో నవ్యాంధ్ర గాడి తప్పిందన్నారు. దీంతో తాను కల చెదిరిపోవటంతో చంద్రబాబు తీవ్ర మనస్థాపానికి గురయ్యారని అన్నారు. బాధ్యత కలిగిన ప్రతిపక్షనాయకుడిగా రెట్టించిన పట్టుదల, శక్తితో రోడ్డెక్కి ప్రజలను చైతన్యంతులను చేసి నవ్యాంధ్ర విధ్వంసాన్ని అడ్డుకోవటాఇనకి నిరంతరం చంద్రబాబు శ్రమిస్తున్నారని అన్నారు. కాగా , ప్రజావ్యతిరేకత పెల్లుబుకి తనకు అధికారగండం తప్పదని భావించిన జగన్‌రెడ్డి ఇంకా దిగజారి చంద్రబాబుపై దాడుల తీవ్రతను ఉధృతం చేశారన్నారు.

జలం కోసం.. జనం కోసం..

రాష్ట్రంలో దాదాపు 70శాతం మంది ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి ఇప్పటికీ జీవిస్తున్నారని అన్నారు. రైతు బాగుంటేనే పేదలు, కూలీలు సుఖంగా ఉంటారనేది సర్వవిధితం అన్నారు.. దీనికి సాగునీటి లభ్యత అత్యవసరం అనానరు. ఈ కనీస జ్ఞానం కూడా లేని సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ విధ్వంసం చేశారన్నారు. వ్యవసాయరంగం కోలుకోలేకపోతే నవ్యాంధ్ర ప్రగతి పూర్తిగా కుదేలవుతుందని ఆందోళన చెందిన చంద్రబాబు జగన్ విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావటం కోసం నాలుగంచెల ప్రణాళిక రూపొందించారని అన్నారు.. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై ఈ నెల మొదటిన యుద్ధభేరి యాత్ర ప్రారంభించక ముందు కేంద్రపార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాల్లో పూసగుచ్చినట్లు వివరించారని తెలిపారు. 10 రోజుల యుద్ధభేరియాత్రలో 20 జిల్లాల్లో 3వేల కి.మీ ప్రయాణంచేసి, 15 ప్రాజెక్టులు సందర్శించి, 35 ప్రెజెంటేషన్లు,, రోడ్‌షోలు, బహిరంగసభల ద్వారా సమస్యను క్షేత్రస్థాయికి తీసుకెళ్లటంలో చంద్రబాబు విజయం సాధించారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 69 ప్రధాన నదులను పోలవరం కేంద్రంగా అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు నీరు ఏవిధంగా అందించవచ్చునో చంద్రబాబు వివరింగా తెలిపారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు సాంకేతిక అంశాలను వివరించినపుడు నిపుణులు, పాత్రికేయులు, సామాన్యులు కూడ ఆశ్చర్యపోయారని, ఒక ఇరిగేషన్ ఇంజనీర్‌కూడ చెప్పలేని విధంగా అందరికీ అర్థమయ్యేలా చంద్రబాబు చెప్పినతీరు అందరినీ ఆకట్టుకుందన్నారు.

నవ్యాంధ్ర ఉన్నతికోసం వయసుని కూడ లెక్కచేయకుండా ఆ విధంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న చంద్రబాబుని అడ్డుకోవటానికి ఆయనపైనా కుట్రపూరితంగా హత్యాయత్నం కేసులు పెట్టి నీచస్థాయికి సిఎం జగన్‌రెడ్డి దిగజారారని పేర్కొన్నారు. చంద్రబాబు పులిచింతల ప్రదర్శన భారీగా విజయవంతం కావటంతో బెంబేలెత్తిన జగన్ శిబిరం అంగళ్ళ, పుంగనూరు వద్ద ఆయన్ని అంతంచేయాలని చూసి వీలుకాక, తిరిగి ఆయనపైనే హత్యాయత్నం కేసుపెట్టారన్నారు. ఈ కేసులు ఏ శిక్షాస్మృతి ప్రకారం నమోదు చేశారో న్యాయకోవిధులు ఎవరికీ అర్థంకావటం లేదన్నారు.

# రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న బిజెపి

## ఆ పార్టీ చేతిలో వైఎస్సార్సీ, టిడిపిలు కీలు బొమ్మలు: తులసిరెడ్డి

**కడప, ఆగస్టు 11 ప్రభాతవార్త :** రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం చేసిందని, వైకాపా, టిడిపిలులు రావు, కేతువులాగా దాపురించాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మిడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన చెన్నూరులో శుక్రవారం సమన్వయ కమిటి సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అటు కేంద్రంలోను ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బిజెపి రాష్ట్రానికి సంజీవి లాంటి ప్రత్యేక హోదును తిలోదకలిచ్చిందన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌కు స్వస్తి పలికిందని దుగరాజు పట్నం ఓడ రేవు ఊసు లేదన్నారు. రాయలసీమ ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పోలవరం ప్రశ్నర్థకమైందని విశాఖ రైల్వేజోన్ జాడ లేదని ఆంధ్రుల ఆత్మాభిమానికి ప్రతీకగా ఉన్న విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెడుతుందని ఆంధ్రా బ్యాంకును కాలగర్భంలో కలిపిన ఘనత బిజెపిదేనన్నారు. 67 సంవత్సరాల కాలంలో 13 మంది ప్రధాన మంత్రుల నేతృత్వంలో దేశం కోసం 46 లక్షల కోట్లు అప్పు చేస్తే కేవలం 8 సంవత్సరాల కాలంలో దేశంలో ఎటువంటి అభివృద్ధి చేయకపోగా మోడీ ప్రభుత్వం ఒక కోటి 9 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. బిజెపి దేశాన్ని అమ్మకానికి పెట్టిందని అందులో ప్రభుత్వ రంగ సంస్థలను, విమాన, నౌకాశ్రయాలు, రైల్వే స్టేషన్లను అమ్మెస్తున్నదన్నారు. నానాటికి నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. పెట్రోలు, డీజల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టిడిపి, జనసేనలు రాష్ట్రానికి ఏ అభివృద్ధి పథకాలు సాదించేందుకు ముందుకు పోలేదన్నారు. బిజెపి చేతిలో కీలు బొమ్మలన్నారు. కావున ప్రజలు జరుగుతున్న పరిణామాలను గమనించి ఆయా పార్టీలకు తమదైన ఒటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాలన్నారు. ఇలాగే కొనసాగితే అటు దేశంలోను ఇటు రాష్ట్రంలోనూ కరువులు విలయతాండవం చేస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆగిపోయిన పథకాలన్నిటిని పూర్తి చేస్తామన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం రూపుదిద్దు కుంటుందన్నారు. ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ, రూ.500లకు గ్యాస్ ఇస్తామన్నారు.

# టిటిడి చైర్మన్ పదవికి బిసిలు పనికిరారా?

## కీలక పదవులు మీ సామాజిక వర్గానికేనా? -టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 11 ప్రభాతవార్త:** బిసిలే తమ పార్టీకి బలమని, వారి అండదండలతోనే తాను ముఖ్యమంత్రి అయ్యానని చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.. టిటిడి చైర్మన్ పదవిని ఎందుకు బిసిలకు కేటాయించలేదో చెప్పాలని, ఆ పదవికి బిసిలు పనికిరారని మీరు భావిస్తున్నారా? అని టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో టిటిడి చైర్మన్‌గా బిసిలు పనికిరారా అంటూ బిసి నేతలతో కలిసి ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో 14 ఏళ్ల టిడిపి అధికారంలో ఉండగా టిటిడి చైర్మన్లుగా బిసిలైన కాగిత వెంకట్రావు, పుట్టా సుధాకర్‌యాదవ్, చదలవాడ కృష్ణమూర్తిలను నియమించడం జరిగింది. అయితే వైసిపి అధికారంలోకి రాగానే టిటిడి చైర్మన్‌గా తన బాబాయి అయిన వైవి.సుబ్బారెడ్డిని రెండు సార్లు నియమించారు. ఆయన పదవీకాలం పూర్తవగానే మరో బంధువైన ప్రస్తుతం తిరుపతి ఎమ్మెల్యేగా ఉన్న భూమన కరుణాకర్‌రెడ్డిని టిటిడి చైర్మన్‌గా చేశారు. గతంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు చైర్మన్‌గా ఒకసారి టి.సుబ్బరామిరెడ్డిని, మరోసారి భూమన కరుణాకర్‌రెడ్డిని చేశారు. దీనిని బట్టి మూడుసార్లు టిడిపి బిసిలకు చైర్మన్‌గా అవకాశం కల్పిస్తే.. జగన్ తన కుటంబ సభ్యులకే చైర్మన్ పదవి కట్టబెట్టారన్నారు.

# ఇక ప్రతివారం పంట రుణమాఫీ నిధుల జమ

ఇంకా వెయిటింగ్‌లో 25.98 లక్షల మంది..

సెప్టెంబర్ 15 నాటికి మొత్తం ప్రక్రియ పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** వ్యవసాయ పంట రుణాల మాఫీకి సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుండి ప్రతీ వారం పంట రుణాల మాఫీకిగాను అవసరమైన నిధులను జమ చేయనుంది. ఈ విధంగా రాష్ట్రంలో పంట రుణాల మాఫీ ప్రక్రియను సెప్టెంబరు 15వ తేదీ కల్లా పూర్తి చేయాలనే దిశగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు శుక్రవారం దీనికి సంబంధించి అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. కాగా తాజాగా పంట రుణాల మాఫీ ప్రక్రియను పునఃప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకపై వారానికి కొంత మొత్తాన్ని చొప్పున నిధులను జమ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఈ నెల 3వ తేదీన 18,241 కోట్ల రూపాయలకు ఆర్థిక శాఖ బడ్జెట్ రిలీజ్ ఆర్డర్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో అదే రోజు 37 వేల రూపాయల నుండి 41 వేల రూపాయల వరకూ ఉన్న రుణాలకు సంబంధించి 62,758 మంది రైతులకు మాఫీ చేసింది. ఇందుకు గాను 237.85 కోట్ల రూపాయలను జమ చేసింది. ఇక రెండో విడతలో 5,86,270 మందికి 1,374.96 కోట్ల రూపాయలు మాఫీ అయ్యాయి. ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా 25.98 లక్షల మంది రైతులకు 18,004 కోట్ల రూపాయలను జమ చేయాల్సి ఉంది. వీటిని ఈ నెల నుండి వచ్చే నెల రెండో వారం వరకూ 5 విడతల్లో పంట రుణాల మాఫీ నిమిత్తం జమ చేసేందుకు ఆర్థిక శాఖ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటి వరకూ 41 వేల రూపాయల వరకూ ఉన్న రుణం వారికి చెల్లింపులు పూర్తయ్యాయి. మొత్తానికి సెప్టెంబరు 15వ తేదీ నాటికి లక్ష రూపాయల వరకూ ఉన్న పంట రుణాలను మాఫీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలని ఆర్థిక శాఖకు ప్రభుత్వం నిర్దేశించింది.

# రెండో విడత 'దళిత బంధు'కు సిద్ధం

ప్రతి నియోజకవర్గానికి 1,100 మంది ఎంపిక

ప్రత్యేక యాప్ ద్వారా ఈసారి మొత్తం ప్రక్రియ

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** రెండో విడత దళిత బంధుకు తెలంగాణ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. తొలి విడతలో దాదాపు 35 వేల మందికి దళిత బంధు లబ్ధి చేకూరింది. ఈ పథకం ద్వారా అందించిన ఒక్కో కుటుంబానికి 10 లక్షల రూపాయలతో ఇప్పటికే చాలా మంది ఎంట్రప్రెన్యూర్లుగా మారారు. ఈ నేపథ్యంలో దళిత బంధు పథకం రెండో విడత అమలుకు సిద్ధమవుతోంది. ఇందుకు గాను ఎంపికైన లబ్ధిదారులకు ఆర్థిక సాయానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా, త్వరలో దరఖాస్తుల ప్రక్రియ షురూ కానుంది. ఈ దఫా ప్రతీ నియోజక వర్గానికి 1,100 మంది చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు సాంఘిక సంక్షేమ శాఖ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రతీ దళిత కుంటానికి ఈ పథకం ద్వారా 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించనుంది. మరోవైపు రెండో విడత దళిత బంధు ఆర్థిక సాయం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 17,700 కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే ఈ రెండో విడత లబ్ధిదారుల ఎంపిక, నిధుల విడుదల తదితర ప్రక్రియ మొత్తం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా చేపట్టనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారవర్గాలు ద్వారా తెలియవచ్చింది. లబ్ధిదారులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ మొదలుకొని వెరిఫికేషన్ యూనిట్ అప్రూవల్ అయ్యేంత వరకూ ఇకపై ఈ ప్రత్యేక యాప్ ద్వారానే చేయనున్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే వ్యక్తి దళితుడై ఉండాలి. అలాగే దారిద్ర్యరేఖకు దిగువన ఉండి, తెలంగాణలో శాశ్వత నివాసిగా గుర్తింపు పొందాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు కూడా దళిత బంధు పథకం అమలు అవుతుంది.

### విదేశీయులను బురిడీకొట్టిస్తున్న

# నకిలీ అంతర్జాతీయ కాల్‌సెంటర్ల గుట్టురట్టు

### మాదాపూర్‌లో రెండు కాల్ సెంటర్లపై సైబరాబాద్ పోలీసులు దాడులు

### 115 మంది అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 11, ప్రభాతవార్త:** విదేశీ పౌరులు, కస్టమర్లే లక్ష్యంగా నకిలీ ఫోన్ కాల్స్ చేసి భారీ ఎత్తున బురిడీ కొట్టిస్తున్న నకిలీ అంతర్జాతీయ కాల్‌సెంటర్లను సైబరాబాద్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. మాదాపూర్ పరిధిలో కొలువుదీరిన రెండు కాల్ సెంటర్ల మీద దాడులు చేసిన మాదాపూర్ పోలీసులు కాల్ సెంటర్ల నిర్వాహకులతో పాటు ఇందులో పనిచేస్తున్న మొత్తం 115మందిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి కాల్ సెంటర్ల నిర్వహణకు ఉపయోగిస్తున్న సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం సైబరాబాద్ కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. మాదాపూర్‌లోని విఠల్‌రావు నగర్‌లో ఎఆర్‌జె సోల్యూషన్స్ కాల్ సెంటర్ గతకొంత కాలంగా పనిచేస్తుంది. గుజరాత్ రాష్ట్రంలో రిజిస్టర్ అయిన ఈ కాల్ సెంటర్‌ను గుజరాత్‌కు చెందిన ఎండి.అన్సారీ మెహెర్‌ఫిన్, గంచి అఃబ్‌లు నిర్వహిస్తుండగా, కాల్ సెంటర్‌లో మరో 26మంది పనిచేస్తున్నారు. వీరు లీడ్ జనరేటర్ పోర్టల్ కాల్‌సెంటర్‌ఇండియా.కామ్ ద్వారా యుఎస్ పౌరుల వివరాలు సేకరిస్తారు. యుఎస్ పౌరులకు కాల్



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

సెంటర్ ఉద్యోగులకు విఓఐపి ద్వారా ఫోన్ చేసి తాము యుఎస్ కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ సెల్ నుంచి ఫోన్ చేస్తున్నామని నమ్మిస్తారు. వారి పేరుతో అనుమానిత పార్సిల్ వచ్చిందని భయభ్రాంతులకు గురిచేసి కస్టమర్ల పేర్లు, ఫోన్ నెంబర్లు వంటి వ్యక్తిగత వివరాలు సేకరిస్తారు. అనంతరం వారిపై లీగల్ యాక్షన్ తీసుకోవాల్సి ఉంటుందంటూ బెదిరించి, యాక్షన్ తీసుకోకుండా, పార్సిల్‌ను క్యాన్సిల్ చేయాలంటే వెంటనే అమెజాన్, ఆపిల్ గిఫ్ట్‌కార్డు, వోచర్లను కొనుగోలు చేయాలని సూచిస్తారు. వీరి సూచనకు అనుగుణంగా యుఎస్ పౌరులు అమెజాన్ గిఫ్ట్‌కార్డులను కొనుగోలు చేసి రీడిమ్ కోడ్‌ను కాల్‌సెంటర్ ఉద్యోగులకు చెప్తారు. అనంతరం కాల్‌సెంటర్ ఉద్యోగులు సదరు రీడిమ్ కోడ్‌ను ఫ్యాక్స్‌ఫుల్ వెబ్‌సైట్ ద్వారా డిస్కౌంట్ ధరకు విక్రయించి క్రిప్టో కరెన్సీ రూపంలో సొమ్ము చేసుకుంటారు. సదరు క్రిప్టో కరెన్సీని ట్రస్ట్ ఫ్లాట్‌ఫాం ద్వారా యుఎస్‌డిటి, బిట్ కాయిన్స్‌కు మార్చుకొని, వాటిని నగదుతో కొనుగోలు చేసే వారికి విక్రయించి సొమ్ము చేసుకుంటారు. ఈ విధంగా పలువురు విదేశీ కస్టమర్లను ఈ కాల్‌సెంటర్ ఉద్యోగులు ఫోన్లు చేసి బెదిరించి డబ్బు గుంజారు. సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు ఈ కాల్ సెంటర్ మీద దాడి చేసి మొత్తం 28మందిని అరెస్టు చేశారు. దీంతో పాటు ఇదే ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న వెర్టిజ్ సొల్యూషన్స్‌ను మహ్మద్ జుబేర్ అహ్మద్ డైరెక్టర్‌గా నిర్వహిస్తున్నాడు. ఇందులో ప్రదీప్ వినోద్ రాథోడ్, ఉస్మాన్ ఘనీఖాన్, ఫ్లోర్ లీడర్లుగా శివమ్ ప్రధాన్, దీపూ థాపర్‌లు పనిచేస్తుండగా, ఉద్యోగులుగా వీరితో కలిపి మొత్తం 87మంది విధులు నిర్వహిస్తున్నారు.

వీరు విదేశీ కస్టమర్లకు వాయిస్ కాల్స్ చేసి వారికి అమెజాన్ పార్సిల్ వచ్చిందంటూ నమ్మిస్తారు. ఎవ్వరైనా కస్టమర్లు వీరికి సమధానం ఇస్తే వెంటనే ఆర్డర్ ఐడి అడుగుతారు. ఆర్డర్ ఐడి లేదని కస్టమర్లు చెప్పిన వెంటనే ఆర్డర్‌ను క్యాన్సిల్ చేయాలంటే బ్యాంకుకు ఫోన్ చేయాలంటూ వారి వివరాలు మొత్తం సేకరించి, అదే కాల్‌సెంటర్‌లో ఉండే వారి టీమ్ లీడర్లకు అందజేస్తారు. అనంతరం బ్యాంకుకు ఫోన్ చేస్తున్నామంటూ ఫోన్ చేసి టీమ్ లీడర్లతో మాట్లాడిస్తుంటారు. టీమ్ లీడర్లు కస్టమర్లను పార్సిల్ కోసం మీ బ్యాంకు నుంచి బ్యాలెన్స్ కట్ అవుతుందని బయపెట్టి, అర్డర్ క్యాన్సిల్ చేయాలంటే గిఫ్ట్‌కార్డులు కొనుగోలు చేయాలని ఒప్పిస్తారు. గిఫ్ట్‌కార్డులు కొనుగోలు చేసిన తరువాత కస్టమర్ల నుంచి వాటి కోడ్‌లను తీసుకొని డైరెక్టర్ ఎండి జుబేర్ అహ్మద్‌కు అందజేస్తారు. అతను వాటిని ఫ్యాక్స్‌ఫుల్ వెబ్‌సైట్ ద్వారా క్రిప్టో కరెన్సీకి మార్చుకొని, అనంతరం లోకల్ బిట్ కాయిన్ వెండర్ల ద్వారా నగదుగా మార్చుతుంటాడు. ఈ విధంగా గత రెండున్నర సంవత్సరాలుగా యుఎస్ పౌరులతో పాటు విదేశీ కస్టమర్లను ఈ కాల్‌సెంటర్ల ద్వారా మోసం చేస్తున్నారు. రెండు కాల్‌సెంటర్లలో పనిచేస్తున్న మొత్తం 115మందిని అరెస్టు చేసిన పోలీసులు వీరి వద్ద నుంచి 7ల్యాప్‌టాప్‌లు, 115 సిపియులు, 94మానిటర్లు, 4రౌటర్లు, 120సెల్‌ఫోన్లు, 2.55లక్షల నగదు, ఓ ఆడి కారు(జిజె01 ఎఎక్స్8736)ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల మీద రెండు సుమోటో కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ధరణి లోపాలపై ప్రభుత్వాన్ని వదలం

- భూముల అక్రమ అమ్మకంలో మంత్రి కెటిఆర్ మొదటి నేరస్తుడు
- కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి విమర్శ



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ధరణి లోపాలపై ప్రభుత్వాన్ని వదలం న్యాయపోరాటం చేస్తామని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ భూముల రికార్డుల ప్రక్షాళన పేరుతో అక్రమాలు జరిగాయని భూముల అమ్మకంలో మొదటి నేరస్తుడు మునిసిపల్ మంత్రి కెటిఆర్ అని ఆయన ఆరోపించారు. ఇందిరా గాంధీ భూ సం స్కరణల ద్వారా ఇచ్చిన భూములను కెసిఆర్ ప్రభుత్వంలో అక్రమంగా ఆక్రమిం చారని ఆయన ఆరోపించారు. రంగారెడ్డి, మెదక్, నల్లగొండలో భూములు చట్ట విరుద్ధంగా బిల్డర్స్‌కి అప్పగిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. బుద్వేల్ లో 282 ఎకరాలు దళితుల భూమిని 1995లో టిడిపి కూడా అసైన్డ్ భూమిగా గుర్తించి ఆర్డీవో నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. 2008లో హైకోర్టు కూడా దళితుల భూమిని లాక్కోకూడదని తీర్పు ఇచ్చిన విషయం కూడాఆయన ఎత్తి చూపారు. హెచ్ఎండిఏ దళితుల భూములను ఇ-వేలం వేశారని ఆయన అన్నా రు. 24లక్షల అసైన్డ్ భూములు వుంటే అందులో 10వేల ఎకరాల భూములు బిల్డర్లకు అప్పగించారని ఆయన ఆరోపించారు. గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులను తిరగనివ్వం ఈ భూముల అమ్మకం చెల్లదు అనిఆయన అన్నారు. హుడాచైర్మన్‌గా ఆ ప్రాంతంలో ఐదు అంతస్తులు మించి భవనాలు నిర్మించకూడదని విమానాలు తిరేగే మార్గం అని ఉత్తర్వులు ఇచ్చామని ఇపుడు అక్కడ నిబంధనలు పాతర వేశారని ఆయన ఆరోపించారు. దళితుల వద్ద 9లక్షలకు కొని 99 లక్షలకు విక్రయించారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం అని చెబుతున్న కెసిఆర్ భూములు ఎందుకు అమ్ముతున్నారని చామల కిరణ్‌రెడ్డి ప్రశ్నించారు. కోకపేట, బుద్వేల్,మోదెల భోములు కొన్నవారు గతంలో లబ్ధిపొందిన వారే అని ఆయన అన్నారు. 4లక్షల ఎస్ఎఫటి కట్టడానికి అవకాశం ఇవ్వడంతో భూముల ధరలు పెరిగాయని ఆయన ఆరోపించారు.

# పర్యాటక, గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్ థీమ్‌తో అవార్డులు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** తెలంగాణలో పర్యాటక రంగాన్ని ప్రోత్స హించేందుకు పర్యాటకం గ్రీన్‌ఇన్వెస్ట్‌మెంట్ థీమ్‌తో అవార్డులు అందించడానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వ పర్యాటకశాఖ నిర్ణయించింది. 2023 సెప్టెంబర్27న పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటకంకు సంబంధించిన 26అంశాలలో ఉత్తమ సేవలు అందించేవారికి ఈ అవార్డులు ప్రదానం చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంతో గుర్తింపు పొందిన ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, క్లాసిఫైడ్ హోటళ్ళు, రెస్టారెంట్లు, ఇండిపెండెంట్ హోటళ్లు, రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి వైభవానికి సహకరించిన సంస్థలకు అవార్డులు ఇస్తారు. రచనలు, ప్రచురణలు, తెలంగాణ టూరిజం హెరిటేజ్ ఉత్తమ చిత్రం, ట్రావెల్ ఏజెంట్ టూర్ ఆపరేటర్, క్లాసిఫైడ్ హోటల్, ఉత్తమ వేసైడ్‌ఎమినిటీస్ ఉత్తమథీమ్ ఆధారిత రిసార్టు, ఉత్తమ రెస్టారెంట్లు, ఉత్తమ పర్యాటక గైడ్, టూరిస్ట్‌డెస్టినేషన్ యొక్క ఉత్తమ పౌర నిర్వహణ, ఉత్తమ గ్రామీణ పర్యాటకంవ్యవస్థ, స్టాండలోన్ కెన్వెన్షన్, బెస్టహోంస్టే ఎస్టాబ్లిష్మంట్, ఉత్తమ హరిత హోటల్, ఉత్తమమేనేజర్, సిబ్బందిలో అత్యుత్తమ ప్రదర్శన, ఒతొడ వాటర్‌ప్లేట్ విభాగంలో డ్రైర్, రోడ్డు రవాణ డ్రైవర్, లీజుకు తీసుకున్న ఉత్తమ రిసార్టు, హోటల్, రెస్టారెంట్ టిఎస్‌టిడిఎస్ విమాత్రమే, టూరిస్ట్ పోలీసు, బెస్ట్‌డ్రైవ్ ఇన్, ఉత్తమ వైద్య పర్యాటక సౌకర్యం, నాన్‌స్టార్ కేటగిరీలో ఉత్తమ హోటల్ ఉత్తమ అమ్యూజ్ మెంట్ పార్కు, ఉత్తమిన్నోవేటివ్ టూరి జం ప్రాజెక్టు సంబంధించిన అంశాలకు చెందిన ఔత్సాహికులు దరఖాస్తులు పంపుకోవాలి. ఆగస్టు 31లోగా సంచాలకులు, పర్యాటకశాఖ తెలంగాణ ప్రభుత్వం, రవీంద్రభారతి, సైఫాబాద్, హైదరాబాద్‌కు దరఖాసులు చేసుకోవాలని ఆయన కోరారు.

# మోడీ సర్కారుకు వ్యతిరేకంగా రెండోదశ రైతాంగ పోరాటానికి సిద్ధం కావాలి

- కిసాన్ మోర్చా అఖిల భారత నేత, మాజీ ఎంపి హన్నన్‌మొల్ల, అఖిల భారత నేత రావుల వెంకయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెండోదశ రైతాంగ పోరాటానికి సిద్ధం కావాలని జాతీయ రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపులో భాగంగా కేంద్రప్రభుత్వ రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస మద్దతు ధరల చట్టంచేయాలని, విద్యుత్తు సవరణ బిల్లు-2020ను రద్దు చేయాలని, రైతుల రుణాలన్నింటిని మాఫీ చేయాలని, రుణ విమోచన చట్టం చేయాలని, రైతులకు అనుకూలంగా ఫసల్‌బీమా పథకాన్ని మార్చాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర సదస్సు జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ల కమిటీ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జాతీయ ప్రతినిధులుగా హన్నన మొలన్ల, రావెల వెంకయనయ, రామిందర్ పాటియాలా, వడ్డే శోభ నాద్రీశ్వరరావు, రాయల చంద్రశేఖర్, విస్సా కిరణ్‌కుమార్, చిట్టిపాటి వెంకటేశ్వరరావు, గిరీష్, గాదగోని రవి, ప్రసాద్, నారాయణ రావు, వేములపల్లి వెంకట్రామయ్య పాల్గొన్నారు. కిసాన్ మోర్చా అఃలభారత నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు హన్నన్‌మొల్ల, అఃలభారత నాయకులు రావుల వెంకయ్య మాట్లాడుతూ 2021 డిసెంబరు 9న ప్రధాన మంత్రి లిఃత పూర్వకంగా ఇచ్చిన హామీల ఆధారంగా ఢిల్లీని ఘెరావ్ చేసిన రైతు ఉద్యమం తాత్కాలికంగా విరమించుకోవడం జరిగిందని, అయితే కనీస మద్దతుధరల చట్టం, రైతు ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత వంటి హామీలను అమలుచేయక రైతులను మోదీప్రభుత్వంచేసిన మోసాన్ని ప్రజలలోకి తీసుకువెళుతూ దేశవ్యాప్తంగా రెండో దశ ఉద్యమం ప్రారంభించాలని నిర్ణయించినట్లు వివరించారు. రైతులకు లాభం కలిగించే పంటబీమా పథకం, రైతు ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలని, 2011 సాగుదారుల చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, ప్రభుత్వ పథకాల లబ్ది అందించాలని, ఈ సంవత్సరంలో గత సంవత్సరంలో తీవ్రంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, 2006 ఆటవీ హక్కుల చట్టం ప్రకారం 11.5 లక్షల ఎకరాలలో ఆదివాసీలకు హక్కుపత్రాలు ఇవ్వాలని, సమగ్ర భూసర్వే జరిపి ధరణిలో లోపాలను సవరించాలని, రైతు రుణాలతో పాటు పేరుకు పోయిన వడ్డీని మాఫీ చేయాలని డిమాండ్‌చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని 'రా జ్యాంగాన్ని కాపాడుకుందాం' నినా దంతో కార్యక్రమాలు నిర్వహిం చాలని, ఆగస్టు నెలాఖరులోగా అన్ని జిల్లాల్లో జిల్లా కమిటీలు, జిల్లా సద స్సు లు నిర్వహించాలని, సెప్టెంబరు, అక్టోబరు నెలలో అన్ని జిల్లాల్లో పాద యాత్రలు, వాహన యాత్రలతో క్షేత్రస్థాయి ప్రచార ఉద్యమాన్ని చేపట్టాలని, నవంబరు 26, 27, 28 తేదీల్లో వేలాది రైతులతో మూడురోజులపాటు హైదరాబాద్‌లో మహాధర్నా చేపట్టాలని సదస్సు తీర్మానించింది. వివిధ రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పశ్యపద్మ, టి.సాగర్, వి.ప్రభాకర్, మండల వెంకన్న, కన్నెగంటి రవి, బిక్షపతి, జక్కుల వెంకయ్య, వసుకుల మెట్టయ్య, నాగిరెడ్డి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కిసాన్ మోర్చా అఖిల భారత నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు హన్నన్‌మొల్ల, అఖిల భారత నాయకులు రావుల వెంకయ్య తదితరులు



మాల మృతవీరులకు నివాళులు అర్పిస్తున్న జి.చెన్నయ్య తదితరులు

# మాల మృతవీరుల ఆశయాల సాధనకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం

### మాల ప్రజాసంఘాల జెఎసి ఛైర్మన్ చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** దళితుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేసిన మాల మృతవీరుల అశయాల సాధన కోసం ఎస్సీలు సమరశీల పోరాటాలు చేపట్టాల మాల ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికి పాలకులు బ్రిటిష్‌వారివలే విభజించు పాలించు విధానాన్ని ఇంకా పాల్పడటం సిగ్గు చేటని ఆయన నిశితంగా విమర్శించారు. ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో శుక్రవారం ఎసి గార్డ్స్‌లోని ఏటూరు టవర్స్‌లో జరిగిన మాల మృత వీరుల సంస్మరణ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత ఆయన మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి.వి.రావు, ఇతర నాయకుల చిత్ర పటాలకు పూల మాలల వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. ఎస్సీలోని మాల, మాదిగలు, ఉప కులాలు కలిసి అన్యోన్యంగా జీవిస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీల మధ్య వర్గీకరణ చిచ్చుపెట్టారని, వర్గీరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చారని ఆరోపించారు. వర్గీకరణకు వ్యతిరేకంగా 1997, ఆగస్టు 11వ తేదీన లక్షలాది మంది మాలలు, ఉప కులాలతో కలిసి 'చలో సచివాలయం ముట్టడి' కార్యక్రమం చేపడితే చంద్రబాబు మాలలపై లాఠిచార్జీ చేయించి గుర్రాలతో తొక్కించారని ఆయన ఆరోపించారు.ఈ దాడిలో వేలాది మంది తీవ్రంగా గాయపడి వికలాంగులైనారని, అలాగే పి.వి.రావు తీవ్రంగా గాయాల పాలవగా పాణంగి శేషయ్య, రెడ్డి సత్యనారాయణ, సుదర్శన్ మృతి చెందారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ రోజు చీకటి రోజని, ఆ మృతవీరులను స్మరించుకుంటూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను అడ్డుకుంటామన్నారు. మృతవీరుల అశయాల సాధన కోసం తాము ప్రాణాలర్పించ దానికైన సిద్ధమేనని జి.చెన్నయ్య హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు శాశ్వతంగా మరిచిపోవాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీ అయిన వర్గీకరణ కోసం పాకులాడి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తే భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



ఉరేడి రాజు (ఫైల్) సత్యరాం ఓంకార్ (ఫైల్)

**జహీరాబాద్, ఆ గస్టు 11, ప్రభాత వార్త:** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలం సిర పురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజక వర్గం లోని కోహీర్ మండల పరిధిలోని గొట్టిగార్‌పల్లికి చెందిన ఇద్దరు యువకులు (స్నేహితులు) మృత్యువాత పడ్డారు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకా రం.. వ్యవసాయ పరికాలను కొనుగోలు చేసేందుకు గొట్టిగార్‌పల్లి నుంచి వికారా బాద్‌కు ద్విచక్రవాహనంపై ఉరది రాజు, సత్యరాం ఓంకార్ వెళుతుండగా సిరిపురం వద్ద ఎదురుగా వస్తున్న వాహనం బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో సత్యరాం ఓంకార్ అక్కడికి అక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన ఉరది రాజును చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న తరుణంలో మృతి చెందారన్నారు.

# రూ.13 వేలకు చేరిన పసుపు ధర

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** తెలంగాణలో పసుపు ధరలు భారీగా పెరుగుతున్నాయి. గడచిన మూడు రోజుల్లో క్వింటాల్ పసుపు ధర రెట్టింపు అయింది. గత వారం క్వింటాలు 6 వేల రూపాయలు పలికిన పసుపు ధర ప్రస్తుతం 13 వేల రూపాయలకు చేరింది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

రాష్ట్రంలోనే రెండవ అతి పెద్ద మార్కెట్‌గా పేరు గడించిన వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు ధర భారీగా పెరగడం పట్ల సర్వత్రా రైతుల్లో హర్షం వ్యక్తమవుతున్నాయి. అంత ర్జాతీయంగా పసుపునకు మార్కెట్‌లో డిమాండ్ పెరగడంతో పాటు, వాటి నిల్వలు గతంలో ఉన్న వాటి కంటే తగ్గడంతో వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఇతర మార్కెట్లలో మంచి ధరలు దక్కుతున్నట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాబోయే రోజుల్లో పసుపు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# ఉల్లి ధరలకు చెక్

### మిగులు నిల్వలపై కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి. ఈ నెలాఖరుకు భారీగా పెరిగే అవకాశం ఉందనే అంచనాల నేపథ్యంలో ఉల్లి ధరలకు చెక్ పెట్టాల్దని కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకుగాను తమ వద్ద ఉన్న మిగులు ఉల్లి నిల్వలను మార్కెట్‌లోకి విడుదల చేయాలని తాజాగా అధికారులను ఆదేశించింది. ఉల్లి నిల్వల విడుదలపై విధివిధానాలను ఖరారు చేసింది. దేశ వ్యాప్తంగా సగటు కంటే ఉల్లి రిటైల్ ధరలు అధికంగా ఉన్న ప్రాంతాలు, కీలక మార్కెట్లు లక్ష్యంగా ఉల్లి నిల్వలను విడుదల చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా ఈ వేలం, ఈ కామర్స్ ప్లాట్ ఫాంలపై రిటైల్ అమ్మకాల ద్వారా మిగులు ఉల్లి నిల్వలను విడుదల చేసేందుకు సిద్ధమైంది. కాగా ప్రస్తుతం 2023-24 వార్షిక సంవత్సరానికి సంబంధించి మిగులు నిల్వ కుండి 3 లక్షల టన్నుల ఉల్లిని నిల్వ చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అంతకు ముందు సంవత్సరం 2022-23 సీజనులో 2.51 లక్షల టన్నుల ఉల్లిని మిగులు నిల్వ కింద సేకరించింది. సరఫరా తగ్గి ధరలు అమాంతం పెరిగినప్పుడు ధరల స్థిరీకరణ కోసం కేంద్రం మిగులు నిల్వలను అందుబాటులో సిద్ధంగా ఉంచుతుంది.

# సిఎం కెసిఆర్‌కు చెంచాలుగా మారిన ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు



భూబాధిత దళితులకు మద్దతు ప్రకటించి మాట్లాడుతున్న బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

- బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళితుల అసైన్డ్ భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకుంటుంటే అడ్డుకో వాల్సిన ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు సిఎం కెసిఆర్‌కు చెంచాలుగా మారారని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. హైదరా బాద్ శివార్లలోని బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడ సర్వే నెంబర్ 2లో భూములు కోల్పోయిన దళిత కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం ప్రక టించిన ఆయన భూబాధితులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా సాగు చేసుకొని కుటుంబాలు పోషించుకుంటున్న దళితుల భూములను ప్రభుత్వం లాక్కుం టుంటే సిఎంను ఎందుకు ప్రశ్నిం చడం లేదని ఆయన ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలపై వి రుచుకు పడ్డారు. గత 12 రోజులుగా ఎండనకు, వాననకు రాత్రింబవళ్లు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూముల వద్దే దళిత కుటుంబాల్లోని మహిళలు, వృద్ధులు, యువతులు, చిన్నారులు ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. దళితుల పక్షాన నిలబడి ప్రశ్నించాల్సి న బిఆర్ఎస్ పార్టీ ఎసీ్స, ఎస్టీ ఎమ్మెల్యేలు కెసిఆర్‌కు కాపలా కుక్కల్లాగా మారారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో తామేది చేసినా చెల్లుతుందనే అహంకారంతో పాలకులు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా ప్రయోజనార్థం అంటూ దళితుల భూమిని స్వాధీనం చేసుకుంటూ వారికి అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. మంచిరేవులలో 142 ఎకరాలు, బుద్వేల్‌లో 256 ఎకరాల భూమి స్వాధీనం చేసుకొని వేలం వేశారని ఆయన వెల్లఇంచారు. దళితుల భూములపై కన్నేసిన కెసిఆర్ తన ఫాం హౌస్‌లోని వందల ఎకరాలను ఎందుకు ఇవ ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. బహుజనులు ఒక్కటై బిఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరగ నీయవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్ చౌహాన్, రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్, జిల్లా అధ్యక్షుడు లింగం, మహేశ్వరం అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, భూబాధిత కుటుంబాల వారు పాల్గొన్నారు.

# 'ఉస్తాద్' టీంకు ఆల్‌ది బెస్ట్...

టాలెంటెడ్ హీరో శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.. కావ్యా కళ్యాణ్‌రామ్ హీరోయిన్.. వారాహి చలన చిత్రం,క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఫణిదీప్ దర్శకత్వంలో రజనీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు ఈసినిమాను నిర్మిస్తున్నారు. ఈసినిమా ఆగస్టు 12న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. ఈసందర్భంగా తాజాగా ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. కార్తీక్, సాయికిరణ్, రవి శివతేజ, కాస్ట్యూమ్స్ డిజైనర్ ప్రియాంక వీరబోయి, ప్రొడక్షన్ డిజైనర్ అరవింద్ నూలే, మ్యూజిక్ డైరెక్టర్ అకీవా తదితరులు పాల్గొన్నారు.. ముఖ్యఅతిథులుగా దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, నాచురల్‌స్టార్ నాని పాల్గొన్నారు. రాజమౌళి మాట్లాడుతూ, అబ్బాయిలు వాళ్ల ఫస్ట్ లవ్‌నైనా మరిచిపోతారు కానీ, ఫస్ట్ బైక్‌ను మర్చిపోరని అన్నారు. బైక్‌ను చూడగానే రెక్కలు వచ్చిన ఫీలింగ్ వస్తుందన్నారు. అందుకే




యూత్‌కు బైక్ నచ్చుతుందని అన్నారు. ఫణిదీప్ రాసుకున్న తీరు చక్కగా ఉందన్నారు. అకీవా మ్యూజిక్ బాగుందన్నారు. సాంగ్స్‌ను రోజూ వింటున్నానని చెప్పారు. రూ.30-35 కోట్ల సినిమాగా అన్పిస్తోందన్నారు. కావ్యా కళ్యాణ్‌రామ్ పక్కింటి అమ్మాయిలా ఉందన్నారు.. సింహా కష్టమైన రూట్‌ను ఎంచుకున్నాడని అన్నారు. తనను నేను దగ్గర నుంచి చూస్తున్నానని అన్నారు. మూడు షేడ్స్‌లో అద్భుతంగా నటించాడని అన్నారు. ఉస్తాద్ టీంకు అభినందనలు అని అన్నారు. హీరో నాని మాట్లాడుతూ, సింహా తను గ్రౌండన లెవల్లోనే ఆలోచిస్తుంటాడని అన్నారు. రాజమౌళి ఫ్యామిలీలలో అందరూ టెక్నీషియన్లు యాక్టర్స్ లేరని అనుకునేవాళ్లమని, కానీ ఇపుడు సింహా రూపంలో యాక్టర్ కూడ వచ్చేస్తున్నారని అన్నారు. తను కూడ టాప్ పొజిషన్‌లో నిలుస్తాడని చెప్పారు. పాజిటివ్ వైబ్స్‌తో ఆగస్టు 12న రిలీజ్ అవుతోందని, శ్రీసింహా కెరీర్‌లో ఉస్తాద్ మెమోరబుల్ మూవీ అవుతుందని నమ్ముతున్నానని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడ ఆకీవా, నటుడు రవీంద్ర విజయ్, చిత్ర నిర్మాత హిమాంక్ రెడ్డి,చిత్ర నిర్మాత రాకేష్‌రెడ్డి గడ్డం, కాలభైరవ, హీరోయిన్ కావ్యా కళ్యాణ్‌రామ్, దర్శకుడు ఫణిదీప్, హీరో శ్రీసింహా కోడూరి, శైలేష్ కొలను తదితరులు మాట్లాడారు.

# 'జవాన్' నుంచి సరికొత్త పోస్టర్

బాలీవుడ్ కింగ్‌ఖాన్ షారూఖ్‌ఖాన్ లేటెస్ట్ మూవీ జవాన్ . భారీ అంచనాల నడుమ ఈచిత్రం సెప్టెంబబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్‌కు సిద్ధమైంది.. ఈ నేపథ్యంలో సినిమాలో తనతోపాటు ప్రధానపాత్రల్లో నటించిన విజయ్‌సేతుపతి, నయనతార ఫొటోలను షారూఖ్ రిలీజ్ చేశారు. జవాన్ రిలీజ్ కావటానికి నెల రోజుల సమయం కూడ లేదు... సినిమా గురించి







అభిమానులు, ప్రేక్షకులు, ట్రేడ్‌విశ్లేషకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడేకొద్దీ అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి.. తాజాగా విడుదలైన పోస్టర్‌లో షారూఖ్, నయనతార, విజయ్ సేతుపతి లుక్స్ ఇంటెన్స్‌గా ఆకట్టుకుంటున్నాయి. సినిమాలో వీరి పాత్రలు ఎలా ఉండబోతున్నాయో అన్న అసక్తి కల్గిస్తున్నాయి. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీ ఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈసినిమాకు సహనిర్మాత.. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ,తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.

# 'దుమారం' షూటింగ్ ప్రారంభం

మల్లిక్‌బాబు, వినయ్, ఇషా, ప్రియాన్స హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'దుమారం'.. ఈసినిమాలో సుమన్ కీలకపాత్రలో కన్పించనున్నారు.. ఈచిత్రాన్ని జీఎల్బీ సినిమా బ్యానర్‌పై జీఎల్బీ శ్రీనివాస్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమా షూటింగ్ ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. దర్శక, నిర్మాత జీఎల్బీ శ్రీనివాస్ మాట్లాడారు.. నాయీ బ్రాహ్మణుల జీవితాల నేపథ్యంలో సాగే చిత్రమన్నారు. పూర్తి కమర్షియల్ అంశాలతో సాగుతుందన్నారు. ఇవాళ షూటింగ్ లాంఛనంగా ప్రారంభించామని, సోమవారం నుంచి కొమురవెల్లిలో చిత్రీకరణ జరుగుతుందన్నారు. వచ్చే నెల నుంచి కొత్తషెడ్యూల్ ఉంటుందన్నారు. హీరో తండ్రి



ఇపాత్రలో సుమన్‌గారు నటిస్తున్నారని తెలిపారు. ఆయనతో తానుచేస్తున్న మూడవ చిత్రమన్నారు. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. సుమన్ మాట్లాడుతూ, శ్రీనివాస్‌తో నాకు స్నేహం ఉందన్నారు. నాయీ బ్రాహ్మణుల జీవితాలు, ఈ వృత్తిలో వారుపడుతున్న ఇబ్బందులను ఈ సినిమాలో చూపిస్తున్నామని తెలిపారు. డాక్యుమెంటరీలా కాకుండా పూర్తి కమర్షియల్‌గా ఉంటుందన్నారు. నేను ఇందులో బార్బర్ క్యారెక్టర్ చేస్తున్నానని అన్నారు. మంచి ఎంటర్‌టైన్ మెంట్, సందేశం అన్నీ కథలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో హీరో మల్లిక్ బాబు, హీరోయిన్ ఇషా, కోప్రొడ్యూసర్ తిరుపతిరాజు, విలన్‌పాత్రధారి పాండు గౌడ్ తదితరులు మాట్లాడారు.




# వినాయక చవితికి 'చంద్రముఖి 2'

స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న తాజా భారీ బడ్జెట్ మూవీ చంద్రముఖి2. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటిస్తోంది. సీనియర్ డైరెక్టర్ పి.వాసు ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలతోపాటు భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మిస్తున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ సినిమాను భారీస్థాయిలో నిర్మిస్తోంది.. సుభాస్కరన్ నిర్మాత. శుక్రవారం ఈసినిమా నుంచి స్వాగతాంజలి.. అనే లిరికల్ పాటను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో కంగనా రనౌత్ ఆభరణాలను ధరించి రాజనర్తకిగా చంద్రముఖిగా డ్యాన్స్ చేయటం కన్పించింది.. ఇక సినిమా కోసం వేసిన భారీ సెట్స్, కంగనా రనౌత్, రాఘవ లారెన్స్ కాస్ట్యూమ్స్ వావ్ అన్పించేలా ఉన్నాయి. ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.. 2005లో పి.వాసు దర్శకత్వంలో రూపొందిన చంద్రముఖి సినిమాకు ఇది సీక్వెల్‌గా రాబోతోంది. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా వినాయక చవితికి గ్రాండ్‌గా విడుదల కానుంది.

యంగ్ హీరో శ్రీసింహా కోడూరి తాజా చిత్రం 'ఉస్తాద్'..కావ్యా కళ్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటిస్తోంది. వారాహి చలనచిత్రం , క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఫణిదీప్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రాకేష్‌రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మించారు. ఈనెల 12న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో శ్రీసింహా కోడూరి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.



మత్తువదలరా, సినిమా కథ విని ఓకే చెప్పిన కథ ఈ ఉస్తాద్.. అయితే షూటింగ్స్ ఆలస్యం కావటం వంటి కారణాలతో ఇపుడు అన్నీ వరుసగా విడుదల అవుతున్నట్టు అన్పిస్తున్నాయి.. దర్శకుడు ఫణిదీప్ క్యారెక్టర్స్‌ను చక్కగా డిజైన్‌చేశారు.. సూర్య అనే యువకుడి పాత్ర

## మూడు షేడ్స్ ఛాలెంజింగ్‌గా అన్పించింది:

లో కన్పిస్తాను.. ఇప్పటి వరకు నేను చేసిన నాలుగు సినిమాల్లో ఇది నా క్యారెక్టర్ మీదనే రన్ అవుతుంది.. ఎమోషన్స్ కూడ ఎక్కువగా ఉంటాయి.. నటుడిగా సంతృప్తిని ఇచ్చిన సినిమా.. ఒక పనిలో ఎక్స్‌పర్ట్‌ని మనం ఉస్తాద్ అని పిలుస్తుంటాం... ఇది ఉర్దూ పదం.. గురువును కూడ ఉస్తాద్ అని పిలుస్తుంటాం.. ఈ సినిమా విషయానికొస్తే. ఇందులో హీరో తన ఎమోషన్స్‌ను బైక్ వలన కంట్రోల్ చేసుకోగలుగు తారు.. హీరోకి లైఫ్‌లో బైక్ వల్ల చాలా విషయాలు జరుగుతాయి. అందుకనే హీరో తన బైక్‌నే ఉస్తాద్ అని పిలుచుకుంటాడు.. సినిమాలో హీరోకి కోపం ఎక్కువగా వస్తుంటుంది.. లైఫ్‌లో ఎలాంటి గోల్ ఉండదు.. అలాంటి వ్యక్తి బైక్ వల్ల ఎలా సరైన దారిలో పడ్డాడనేదే కథ.ఇందులో మూడు వేరియేషన్స్‌లో కన్పించటం అనేది ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఎందుకంటే ఏజ్‌కు తగ్గట్టు బాడీ లాంగ్వేజ్‌లోనూ తేడా తీసుకురావాలి. మంచి కథలను ఎంచుకోవటం అనేది నా చేతుల్లోనే ఉంటుంది. కెరీర్ ప్రారంభంలోనే డిఫరెంట్ వేరియేషన్స్ ఉన్న సినిమాలు చేయటం మంచి విషయమే.. మసూద రిలీజ్‌కాకముందే కావ్యా కళ్యాణ్‌రామ్‌ను హీరోయిన్‌గా తీసుకున్నాం. తనకు ఏం కావాలనే క్లారిటీ లేని కన్ఫ్యూజనింగ్ అమ్మాయి పాత్రలో తను నటించింది. ఉస్తాద్ తర్వాత కొత్త సినిమాలను ఒప్పుకుంటాను.. ప్రస్తుతానికైతే కథలను వింటుంటాను.

# 'జిలేబి' ట్రైలర్ రిలీజ్

పలు విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రముఖ దర్శకుడు కె.విజయభాస్కర్ చాలా విరామం తర్వాత చేస్తున్నయూత్ ఫుల్ ఫన్ అండ్ థ్రిల్లర్ మూవీ 'జిలేబి'.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయ భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్నారు.శివాని రాజశేఖర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. 'నటకిరీటి' రాజేంద్రప్రసాద్ కీలకపాత్రలో కన్పించనూన్నరు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అవుట్ అండ్ అవుట్ ఫన్ అండ్ థ్రిల్ రైడ్‌ని అందించింది. దర్శకుడు విజయభాస్కర్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఫన్‌ఫుల్ యూత్ ఎంటర్‌టైనర్ అందించబోతున్నారని ట్రైలర్ చెబుతోంది.. శ్రీకమల్, శివానీ రాజశేఖర్ పాత్రలు వినోద్మాతకంగా ఉన్నాయి. చివర్లో హారర్ ఎలిమెంట్స్ చాలా క్యూరియాసిటీని పెంచాయి.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.. ఆగస్టు 18న ఈచిత్రం రాబోతోంది.



# కిరణ్ అబ్బవరం 'రూల్స్ రంజన్'

విభిన్న చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం తాజా చిత్రం 'రూల్స్ రంజన్' కోస.ం ప్రేక్షషులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో డీజే టిల్లు ఫేమ్ నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళికృష్ణ వేమూరి నిర్మిస్తున్నారు. అమ్రిష్ ఈచిత్రానికి సంగీత దర్శకుడు. ఇప్పటికే విడుదలైన ఎందుకు బాబు.. సమ్మోహనుడా.. నాలో లేనే లేనే..అనే మూడు పాటలు ఆకట్టుకున్నాయి.. ప్రతి పాట దేనికదే ప్రత్యేకతను



చాటుకుంటూ కట్టిపడేశాయి.. పాటలు సినిమాపై అంచాలను పెంచేశాయి. సమ్మోహనుడా.. అనే మెలోడీ పాట యూట్యూబ్‌లో 14 మిలియన్ల మార్క్‌ను దాటి విశేష ఆదరణ పొందుతోంది.. దీంతో నిర్మాతలు తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్‌న ప్రకటించారు.. ట్రైలర్‌ను వచ్చే ఆగస్టు 18న విడుదల చేయనున్నారు.. భావోద్వేగాలు, ప్రేమ, హాస్యం, అద్భుతమైన సంగీతం కలగలిపిన ఈ విందు భోజనం లాంటి చిత్రం కుటుంబ ప్రేక్షకులను, యూత్‌ను ఆకట్టుకునేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు.. ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది.. నిర్మాణానంతర కార్యక్రమాలు చివరి దశకు చేరుకున్నాయి. సెప్టెంబర్ రెండో వారంలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. త్వరలోనే అధికారికంగా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. వెన్నెల కిశోర్, హైపర్ ఆది, వైవా హర్ష, అన్నూకపూర్, అజయ్, అతుల్ పర్చురే తదితరులు నటిస్తున్నారు.

# కీలక సన్నివేశాల చిత్రీకరణ

ఆహా ఓటిటిలో విడుదలైన అందరి ప్రశంసలు అందుకున్న ఓదెల రైల్వేస్టేషన్ చిత్ర దర్శకుడు అశోక్ తేజ దర్శకత్వంలో ఓ సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది.. పాపులర్ కథానాయిక కేథరిన్ థ్రెసా హీరోయిన్‌గా, జార్జిరెడ్డి, వంగవీటి చిత్రాల కథానాయకుడు సందీప్ మాధవ్ హీరోగా నటిస్తున్న ఈచిత్రాన్ని కేసీఆర్ పిలిమ్స్, శ్రీమహా విష్ణు మూవీస్ బ్యానర్లపై దావులూరి జగదీష్, పల్లి కేశవరావు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ పరిసరప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుగు



తోంది.. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడారు.. హీరో,హీరోయిన్లతోపాటు చిత్రంలో ముఖ్య తారాగణంపై ప్రత్యేకంగా వేసిన పోలీసుస్టేషన్ సెట్‌లో చిత్రీకరణ జరుగుతోందన్నారు. దీంతోపాటు త్వరలో భారీ ఖర్చుతో , ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మరో షెడ్యూల్‌ను ప్లాన్‌చేస్తున్నామని తెలిపారు. స్క్రీన్‌ప్లే బేస్డ్ మూవీ అన్నారు. సరికొత్త యాక్షన్ థ్రిల్లర్‌గా చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, సందీప్ మాధవ్ పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్‌గా ఎంతో ఫెరోషియస్‌గా ఉంటుందన్నారు. హీరోయిన్ కేథరిన్ పాత్రను ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని రీతిలో డిజైన్ చేసినట్టు తెలిపారు. సినిమాకు మంచి టీం కుదిరిందని అన్నారు.

# 'ఆపరేషన్ రావణ్' సాంగ్ రిలీజ్

రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'ఆపరేషన్ రావణ్'.. ఈచిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య రూపొందిస్తున్నారు. సంగీర్తన విపెస్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా ఈచిత్రం నుంచి చందమామ కథలోన అనే లిరికల్



సాంగ్‌ను దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు విడుదల చేశారు.. టీంకు తన ఆశీస్సులు తెలిపారు... శరవణ వాసుదేవన్ సంగీతం అందించారు. ఈ పాటకు పూర్ణాచారి లిరిక్స్ అందించారు.. హరి చరణ్, గీతామాధురి ఆలపించారు. చందమామ కథలోన.. .. అంటూ ప్రేయసి అందాన్ని పొగుడుతూ సాగుతుందీపాట.. ఈసినిమాలో రాధికా శరత్‌కుమార్, చరణ్‌రాజ్, తమిళనటుడు విద్యాసాగర్ ఇతర కీలకపాత్రల్లో నటించటం విశేషం.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.

# మొక్కల ఇన్ఫెక్షన్ల నివారణకు..



**వర్షాకాలంలో మొక్కలకు ఇన్ఫెక్షన్లు తేలికగా సోకుతాయి. వీటి నుంచి దూరంగా ఉంచడానికి పసుపు. నిమ్మనూనె వంటివెలా ఉపయోపడతాయో నిపుణులు చెబుతున్నారు.**

ఆకుల వెనుక మచ్చల వ్యాధి ఈ సీజన్‌లో ఎక్కువగా కనిపిస్తుంది. కొత్తగా వచ్చే చిగుల్లకూ ఇది వ్యాపిస్తుంది. లీటరు నీటికి 5ఎంఎల్ నిమ్మనూనె, 10 చుక్కల లిక్విడ్ డిష్ వాష్ కలిపిన మిశ్రమాన్ని రెండు వారాలకొకసారి మొక్కలపై స్ప్రే చేస్తుండాలి. కొన్నిసార్లు ఏం చేసినా ఇన్ఫెక్షన్లు దూరం కావు. అప్పుడు లీటరు నీటికి 10 ఎంఎల్ నిమ్మనూనె, రెండు టీ స్పూన్ల పసుపు, నాలుగైదు వెల్లుల్లి రెబ్బల మిశ్రమాన్ని కలపాలి. దీన్ని మొక్కలకు వారానికొకసారి స్ప్రే చేస్తే వ్యాధులు దూరమవుతాయి.

**పసుపుతో...** నెచురల్ ఏజెంట్‌గా పిలిచే పసుపులోపుష్కలంగా ఉండే యాంటీ మైక్రెబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. తొట్టెలు, మొక్కల మొదళ్లలో చేరుకున్న చీమలను దూరంగా ఉంచాలంటే తొట్టెలు, మొక్కల మొదళ్లలో చేరుకున్న చీమలను దూరంగా ఉంచాలంటే తొట్టెలో చిటికెడు పసుపు చల్లితే సరి. మొక్కను తొట్టె మార్చేటప్పుడు మట్టి చెంచా పసుపు వేసి కలిపితే, పోషకాలను మొక్క తేలికగా గ్రహించడానికి తోడ్పడుతుంది. లీటరు నీటిలో టీ స్పూన్ పసుపు వేసి కలిపితే, పోషకాలను మొక్క తెలికగా గ్రహించడానికి తోడ్పడుతుంది. లీటరు నీటిలో టీ స్పూన్ పసుపు కలిపిన మిశ్రమాన్ని అందించినా మంచి ఫలితం ఉంటుంది. కొమ్మలు విరిగిన చోట పసుపు ముద్దను అద్ది, పాలథీన్ కవరు కడితే, కొమ్మ ఉండిపోదు గులాబీ క్కకు పూలు రాలిన తర్వాత కొన్నిసార్లు ఆ కొమ్మ నల్లగా మారుతుంటుంది. అలాగే వదిలేస్తే మొక్కంతా పూర్తిగా ఎండిపోయే ప్రమాదం నల్లగా మారినంతవరకు కొమ్మను కట్‌చేసి అక్కడా పసుపు ముద్ద ఉంచితే తిరిగి కోలుకుంటుంది.

**వ్యాధులకు మందుగా....** మొక్కలకొచ్చే కొన్ని రకాల ఫంగల్ వ్యాధులనూ పసుపు నివారిస్తుంది. ఆకులపై తెల్లని చుక్కల్లా కనిపిస్తే లీటరు నీటిలో రెండు టీ స్పూన్ల పసుపు కలిపిన స్ప్రే చేయాలి. రెండు టీస్పూన్ల చొప్పున పసుపు, డిస్టల్డ్ వైట్ వెనిగర్ 100 ఎంఎల్ పాలను లీటరు నీటికి కలపాలి. ఈ మిశ్రమాన్ని మొక్కపై స్ప్రే చేసినా ఇన్ఫెక్షన్ల బెడద ఉండదు. మందార, మల్లి వంటి మొక్కల కొమ్మలను విడిగా మట్టిలో నాటే ముందు అడుగున చిటికెడు పసుపు అద్దితే త్వరగా ఆ ప్రాంతంలో వేర్లు వస్తాయి. ❑

# ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా పసుపు సంచి ..

**మనవైపు.. ఏంటి ఎర్ర బస్సు ఎక్కొచ్చావా? అనడం వినే ఉంటారు. తమిళనాడులో అయితే ఏంటి పసుపు సంచి చంకన పెట్టుకొచ్చావా? అంటారు. అక్కడి సంస్కృతిలో పసుపు సంచి ఒక భాగం. మధ్యలో.. ప్లాస్టిక్ ప్రభావంతో కనుమరుగైన ఆ పాత ఆచారాన్ని తిరిగి వాడుకలోకి తీసుకొస్తున్నారు తమిళ మహిళలు. వందలమందికి మహిళలకు ఉపాధిమార్గంగా మారిన 'మంజాపై' ఉద్యమం గురించి తెలుసుకుందాం.**

మీండుం మంజాపై (మళ్లీ పసుపు సంచి) తమిళనాడులో ఎక్కడ చూసినా ఈ ప్రచారమే ఇప్పుడు చెన్నైలో రద్దీగా ఉండే కోయంబేడు మార్కెట్ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకూ ఎక్కడకెళ్లినా ఓ పెద్ద పసుపు సంచీ కనిపిస్తుంది. అది వెండింగ్ మెషిన్. దానిలో ఓ పదిరూపాయలు వేస్తే చక్కని కాటన్ సంచి చేతికొస్తుంది. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా వీటిని వాడుతున్నారు అక్కడి ప్రజలు. అవును మరి. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలినే స్వయంగా పసుపు సంచి చేత పట్టుకుని ప్రచారం చేస్తోంటే ప్రజలు అనుసరించకుండా ఉంటారా? ఇంతకీ ఈ పాత ఆచారాన్ని తిరిగి వాడుకలోకి తీసుకొచ్చిన గొప్పతనం ఎవరిదో తెలుసా? ఐఎఎస్ అధికారి సుప్రియ సాహుది. ఆమె చొరవతోనే ఈ పసుపు సంచీ ఉద్యమం ఊపందుకుంది. మా ఇంట్లో పెద్దవాళ్లు ఈ సంచి లేకుండా బయటకు వెళ్లేవారు కాదు. కూరగాయాలు, నిత్యావసర వస్తువుల నుంచి.. నగలు కొనడానికైనా సరే ఇది ఉండాల్సిందే బ్యాక్టీరియా ఉండకూడదని పసుపులో నానబెట్టి తయారు చేసేవారు. ప్లాస్టిక్ కారణంగా ఈ సంస్కృతి కాస్తా కనుమరుగైంది. కానీ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించాక ప్రత్యామ్నాయం కోసం వెతుకులాట మొదలైంది. ఆ దిశగా ఆలోచించినప్పుడే చిన్నప్పుడు నేను చూసిన ఈ పసుపు సంచులు గుర్తుకొచ్చాయి అంటారు ఆ రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ విభాగ కార్యదర్శిగా పనిచేస్తున్న సుప్రియ సాహు. నీలగిరి పర్వత ప్రాంత ప్రజల 20 ఏళ్లుగా ప్లాస్టిక్‌ని దూరం పెట్టారు. ఈ మార్పు ప్రభుత్వ నిబంధనల వల లవిజయవంతం కాలేదు. వాళ్ల మనస్ఫూర్తిగా అనుకున్నారు కాబట్టి అయ్యింది. అందుకే ప్రజలకు ఇష్టమైన పసుపు సంచీ ద్వారానే ఈ మార్పుని తేవాలనుకుంటున్నా అనే సుప్రియ జిల్లాలవారీగా పర్యటిస్తూ.. ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. 30 మంది ప్రత్యేక బృందంతో ప్లాస్టిక్ తయారీ సంస్థల నుంచి ఒక్క ఏడాదిలోనే 1700 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారావె. భవిష్యత్ తరాలకి ఈ విషయంపై అవగాహన తెస్తూ ప్లాస్టిక్‌కి వ్యతిరేకంగా పోరాడేందుకు 3 వేలకు పైగా విద్యార్థి బృందాలను తయారు చేశారు.



సుప్రియ

**మూడు కోట్ల వ్యాపారంతో.. ..** ఐటి ఉద్యోగాని వదులుకుని చేతి సంచుల తయారీని ఓ ఉద్యమంగా నడుపుతున్నారు మదురైకి చెందిన గౌరి. 'నా చిన్నప్పుడు మదురైలో ఎక్కడ చూసినా ఈ పసుపు సంచులే ఉండేవి. వాటిని కుట్టే మహిళలకు చేతినిండా పని ఉండేది. ప్లాస్టిక్ పుణ్యమాని కాలుష్యం పెరిగింది. మహిళలకు ఉపాధి కరవైంది. తిరిగి చేతి సంచికి పూర్వ వైభవం తీసుకురావాలని మావారు కృష్ణన్ సుబ్రమణియన్‌తో కలిసి 2014లో ఎల్లో బ్యాగ్ ఫౌండేషన్ ప్రారంభించాం. పెద్దపెద్ద సంస్థలకే కాదు.. చిన్నచిన్న పార్టీలకీ మేం చేతి సంచులను కావాల్సిన విధంగా తయారుచేసి ఇస్తాం. 250 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. రోజుకి మూడువేల బ్యాగులు తయారుచేయగలం. చాలామంది సంచులను డై చేసి ఇమ్మని అడుగుతారు. అలా చేస్తే నీటి వాడకం చాలా ఎక్కువ అవుతుంది. అలా కాదని,.లోగోలని మాత్రం ప్రింట్ చేస్తున్నాం. ప్రస్తుతం మా టర్నోవర్ రూ.మూడోకోట్ల వరకూ ఉంది. ఈ డబ్బులో కొంత భాగం మా దగ్గర పనిచేసే పిల్లల్ని చదివించడానికి ఉపయోగిస్తున్నాం అంటున్నారు గౌరి. ❑



గౌరి

# ఎవర్‌గ్రీన్ ప్రింటెడ్ డ్రెస్సులు



ఫ్లోరల్, మల్టీకలర్ ప్రింట్స్ ఏవైనా మనసుకు ఎప్పుడూ ఆహ్లాదాన్నిస్తాయి. ఫ్యాబ్రిక్ ఏదైనా చూడముచ్చటగా ఉంటాయి . సీజన్‌తో పనిలేకుండా పార్టీ ఏదైనా ఇండోవెస్ట్రన్ లుక్‌తో టాప్ టు బాటమ్ ఎవర్‌గ్రీన్ లుక్‌తో ప్రింటెడ్ ఆకట్టుకుంటున్నాయి. క్యాజువల్ వేర్‌గానూ కలర్‌ఫుల్ అనిపిస్తాయి. అందుకే, డిజైనర్లు ప్రింట్ కాన్సెప్ట్‌ను ఎప్పుడూ వినూత్నంగా ముందుకు తీసుకువస్తుంటారు. వాటిలో కొన్ని డిజైన్స్ ఇవి







# పిల్లల్లో కండ్లకలక

ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

కంటి తెల్లగుడ్డు, కను రెప్పల లోపలిభాగాన్ని కప్పి ఉంచే పల్చటి పొరని కంజెక్టయివా అంటారు. ఈ కంజెక్టయివాకి వచ్చే వాపునే కండ్లకలక అంటారు. దీన్నే కంజెక్టవైటిస్, పింక్ ఐ, మద్రాస్ ఐ అని అంటారు. ఇది ప్రత్యక్షంగాని, పరోక్షంగా కాని ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటువ్యాధి. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 6 మిలియన్ల పిల్లలు కండ్ల కలకతో బాధపడుతున్నారని అంచాన. ఇది 5 సంవత్సరాల లోపు పిల్లల్లో ముఖ్యంగా మగ పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**కారణాలు :** రోగి వయస్సు, కారణాల్ని బట్టి కండ్లకలక రెండు విధాలుగా వస్తుంది.

**1. న్యూబర్న్ కంజెక్టివైటిస్:** ఇది చంటి పిల్లలు, సంవత్సరం లోపు పిల్లల్లో వచ్చే కండ్లకలక ఇది 3 రకాలుగా వస్తుంది.

ఎ. కెమికల్ కంజెక్టివైటిస్ : ఇది అరుదుగా వచ్చేస్తుంది. ఐడ్రాప్స్ వాడిన కొన్ని గంటలకి కళ్ల వాపు వచ్చి 2-4 రోజుల్లో అదే తగ్గిపోతుంది.

బి. గోనోకాకల్ కంజెక్టివైటిస్ : తల్లికి గనేరియా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు, కాన్పు సమయంలో జన నేంద్రియ స్రావాల వల్ల పుట్టిన 2-5 రోజులకి కళ్ళు ఎర్రబడి వాపుతో చిక్కటి స్రావంతో కన్పించి 1-2 వారాలకి తగ్గుతుంది.

సి. ఇన్‌క్లూజన్ కంజెక్టివైటిస్ : క్లామెడియా ట్రాకోమాటిస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల కళ్ళు ఎర్రబడి నీళ్ళు కారుతాయి. ఇది 5-14 రోజులకి తగ్గిపోతుంది.



**2. చైల్డ్‌హుడ్ కంజెక్టివైటిస్ :** ఇది స్కూల్‌కి పోయే పిల్లల్లో కన్పిస్తుంది. ఇది 3 రకాలుగా వస్తుంది.


ఎ. ఇన్ఫెక్షువస్ కంజెక్టివైటిస్ : ఇది బాక్టీరియా మరియు వైరస్ వంటి సూక్ష్మజీవుల వల్ల వచ్చే కంజెక్టివైటిస్ 80% మంది పిల్లల్లో స్టఫలోకాకస్, స్ట్రెప్టోకాకస్, నైసీరియా గోనోకాక్రై, క్లామిడియా, హీమోఫిలియ వంటి బాక్టీరియా ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చేదాన్ని బాక్టీరియల్ కంజెక్టివైటిస్ అంటారు. 13% మందిపిల్లల్లో ఎడినో వైరస్, హెర్పిస్, ఎంటరో వైరస్ ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చేదాన్ని వైరల్ చికెనిపాక్స్, కోవిడ్ ఎ, మీజిల్స్, ఇన్ఫ్లుయెంజా, మొలస్కామ్ కంటేజియమ్ వ్యాధుల వల్ల కూడా కంజెక్టివైటిస్ వస్తుంది.

బి. అలెర్జిక్ కంజెక్టివైటిస్ : దుమ్ము, ధూళి, పూల పుప్పొడి, సుగంధ ద్రవ్యాలు, గడ్డి, జంతువుల చెత్త, వెంట్రుకలు, పక్షుల ఈకలు, హే ఫీవర్ మొదలైన వాటి వల్ల వచ్చే కండ్ల కలకనే అలెర్జిక్ కంజెక్టివైటిస్ అంటారు.

సి. టాక్సిక్ లేదా ఇరిటెంట్ కంజెక్టివైటిస్ : వాతావరణ కాల్యుష్యం, సిమ్మింగ్ ఫూల్స్‌లోని క్లోరిన్, కెమికల్ ఎఫెక్ట్ వల్ల పొగ, మంచు, కెమికల్స్, కాంటాక్ట్ లెన్స్ వాడే వారిలో, ఎక్కువ రోజులు ఐ డ్రాప్స్, మందులు, నదులు, బావులు, మురికి గుంటలలో ఈత కొట్టడం వల్ల, సరిపడని ఇరిటెంట్స్ వల్ల వచ్చే దాన్ని ఇరిటెంట్ కంజెక్టివైటిస్ లేదా టాక్సిక్ లేదా కెమికల్ కంజెఇక్టవైటిస్ అంటారు. ❑

# అరటికాయ మసాలా కూర

**కావలసినవి :** అరటికాయలు-2, చింతపండు-నిమ్మకాయంత (పావు గ్లాసు నీళ్లల్లో నానబెట్టుకోవాలి), ఉల్లి తరుగు- పావు కప్పు, నూనె-4 టీస్పూన్లు, ఉప్పు-తగినంత, కొత్తిమీర-చిన్న కట్ట, మసాలా కోసం: ఎండుమిర్చి-5, ధనియాలు-2 టీస్పూన్లు, జీలకర్ర-అరటీ స్పూను, లవంగాలు-5, వీటన్నిటినీ కూర చేయటానికి గంట ముందు, పావు గ్లాసు నీళ్లలో నానబెట్టుకోవాలి.



**తయారీ :** ◗ అరటి కాయల పై చెక్కు తీసి, చిన్నచిన్న ముక్కలుగా తరిగి, ఆ ముక్కల్ని ఒక గిన్నెలో వేసకుని ముక్కలు మునిగే వరకు నీళ్ల పోసి, కొద్దగా ఉప్పువేసి మీద మెత్తగా ఉడికించి నీళ్లు వార్చు కోవాలి. ◗ ఉడికిన ముక్కలపై పావు స్పూను పసుపు వేసుకోవాలి. ◗ ముందుగా నానబెట్టిన ధనియాలు, జీలకర్ర, ఎండుమిర్చి, లవంగాలకు తగినంత ఉప్పు, చింతపండు జతచేసి మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. ◗ ఉల్లి తరుగును కూడా మీక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. ◗ మసాలా ముద్దను ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ◗ స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, ఉడికించి సిద్ధంగా ఉంచుకున్న అరటకాయ ముక్కలను వేసి మూతపెట్టి ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి సిద్ధంగా ఉంచుకున్న మసాలా జతచేసి, మరో ఐదు నిముషాలు మసాలా పచ్చి వాసన పోయేవరకు ఉంచాలి. ◗ కొత్తిమీరతో అలంకరించి, కూరను గిన్నెలోకి ❑

# జ్ఞానం గొప్పది



**నోములు, వ్రతాలు,** నదీస్నానాలు చేయడం కాదు. వాటి ద్వారా జ్ఞానం పెంచుకునే ప్రయత్నం చేయాలి. అన్నింటి కన్నా జ్ఞానమే గొప్పది. ఈ విషయాన్ని శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీత నాలుగో అధ్యాయనం 33వ శ్లోకంలో చెప్పాడు.

**శ్రేయన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప**
**సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే !**



ఆధ్యాత్మిక ఆసక్తి కలిగిన వారందరూ జాగ్రత్తగా గమనించాల్సిన విషయం ఇది. ఎంతసేపూ పూజలు, పునస్కారాలు, గుళ్లు, గోపురాలు, నదీస్నానాలు, వ్రతాలు, నోములు.. వీటిలో మునిగి పోవడం కాదు. విగ్రహారాధన అనేది చిత్తశుద్ధి కోసం మాత్రమే. అంతకు మించి ప్రయోజనం లేదు. ఆ చిత్తశుద్ధి ఎన్ని పూజలు చేసినా, ఎన్ని వత్రాలు చేసినా, ఎన్ని నదుల్లో మునిగినా మనం ప్రయోజం పొందలేక పోతున్నాం. అంటే మనం చేస్తున్న విధానంలో తేడా ఉంది. 'నువ్వు ఎన్ని గుళ్ల గోపురాలు కట్టినా, ఎన్ని నదుల్లో స్నానం చేసినా, ఎన్ని నోములు, వ్రతాలు నోచినా, ఎన్ని యజ్ఞాలు, యాగాదులు చేసినా అన్నింటికన్నా జ్ఞానం గొప్పది. జ్ఞానం పెంచుకోవడమే ముఖ్యం. భగవద్గీతలో శ్రీకృష్ణుడు భక్తికంటే యోగం కంటే, జ్ఞానం గొప్పదని స్పష్టంగా చెప్పాడు. ఏ పని చేస్తున్నా జ్ఞానంతో చేస్తున్నామా లేదా? నిస్వార్థంగా చేస్తున్నామా లేదా? అనేది పరిశీలించుకోవాలి. ❑

ఆధ్యాత్మికం

# అంజీరతో ఆరోగ్యం..

**ఒంట్లో నలతగా ఉన్నా. నీరసంగా అనిపించినా త్వరిత శక్తికి అంజీరను తినమని వైద్యులు సలహా ఇస్తారు. ఎండు వాటిని నానబెట్టుకుని తింటే రెట్టింపు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు పోషకాహార నిపుణులు.**

**బరువు తగ్గడానికి:** అంజీరను రాత్రి నానబెట్టుకుని ఉదయం తింటే దానిలోని పీచు నిదానంగా జీర్ణమై కడుపును నిండుగా ఉంచుతుంది. వేరే పదార్థాలు తినాలనే ధ్యాస లేకుండా చేసి బరువును అదుపు చేస్తుంది.



**చక్కెర స్థాయులను నియంత్రించి..** మధుమేహం ఉన్నవారు నిద్రపోయే ముందు రెండు అంజీరాలను నీటిలో నానబెట్టుకుని పొద్దునే తింటే మంచిది. వీటిలో మేలు చేసే ఒమేగా 3 కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించడంలో సాయపడతాయి.

**ఎముకల కోసం :** చాలా మంది మహిళలు క్యాల్షియం లోపంతో బాధపడుతుంటారు. నానబెట్టిన అంజీర తరచూ తింటే దీనిలోని పొటాషియం, క్యాల్షియం ఎముకలను దృఢంగా ఉంచుతాయి.

**గర్భిణులకు :** అజంరాల్లోని విటమిన్ బి6, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి బిడ్డ ఎదుగుదలకు సాయపడతాయి. అయితే అంజీరాలను మితంగానే తీసుకోవడం మంచిది. ❑

# డబుల్ చిన్ తగ్గాలా ?

**థైరాయిడ్, ఆ ప్రాంతంలో కొవ్వు చేరడం.. ఇలా డబుల్ చిన్ రావడానికి కారణాలెన్నో! అది వస్తేనేమో ముఖం అందంగా కనిపించదు. తగ్గించుకోవాలా.. ఈ వ్యాయామాలు ప్రయత్నించేయండి.**

❖.నిటారుగా నిలబడి తలను కొద్దిగా వెనక్కి వంచి, సీలింగును చూడాలి. తర్వాత దాన్ని ముద్దాడినట్లు చేయాలి. ఇలా పదిహేను సార్లు చేసి నెమ్మదిగా యథాస్థితికి రావాలి. మళ్లీ తలను వెనక్కి వంచి ఇంటి పైకప్పును చూస్తూ నోరు వీలైనంత పెద్దగా తెరిచి ఒకటి నుంచి అయిదు లెక్క పెడుతూ నాలుకను బయట పెట్టాలి. తిరిగి ఐదు లెక్కపెడుతూ లోపలికి తీసుకోవాలి. ఇలా పదిసార్లు చేయాలి.

❖ నిటారుగా నిలబడి గడ్డాన్ని ఛాతీకి తగిలేలా తల వంచాలి. ఆపై మెల్లగా తలను కుడివైపునకు తిప్పాలి. ఈ స్థితిలో ఐదు సెకను ఉండాలి. యథాస్థితికి వచ్చి రెండో వైపై చేయాలి. ఇలా రోజూ పదిసెట్లు చేయాలి.

❖ నిటారుగా నిలబడి గడ్డాన్ని ఛాతీకి తగిలేలా తల వంచాలి. ఆపై మెల్లగా తలను కుడివైపునకు తిప్పాలి. ఈ స్థితిలో ఐదు సెకన్లు ఉండాలి. యథాస్థితికి వచ్చి రెండో వైపూ చేయాలి. ఇలా రోజూ పదిసెట్లు చేస్తే సరి.



❖ నిటారుగా నిలబడి గడ్డాన్ని ఛాతీకి తగిలేలా తల వంచాలి. ఆపై మెల్లగా తలను కుడివైనునకు తిప్పాలి. ఈ స్థితిలో ఐదు సెకన్లు ఉండాలి. యథాస్థితికి వచ్చి రెండో వైపూ చేయాలి. ఇలా రోజూ పదిసెట్లు చేస్తే సరి.

❖. మెడను నెమ్మదిగా అన్నివైపులూ కలిసేలా గుండ్రంగా నిమిషంపాటు తిప్పాలి. తర్వాత పూర్తిగా పైకీ, కిందకీ వెంటవెంటనే నిమిషంపాటు చేసిన గడ్డం కింద కొవ్వు కరుగుతుంది. తరచూ నవ్వడం లాంటివి చేసినా ముఖానికి వ్యాయామమేనట. గుర్తుంచుకొని నవ్వితే సరి. ❑

# నేడు ఫ్లోరిడాలో విండీస్ వర్సెస్ భారత్



**ఫ్లోరిడా:** వెస్టిండీస్‌తో ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా చివరి రెండుమ్యాచ్‌లకోసం అగ్రరాజ్యం అమెరికాకు చేరిన టీమిండియా మరో ఆసక్తికర పోటీకి సిద్ధం అయింది. శనివారం ఫ్లోరిడా వేదికగా జరిగే నాలుగో టి20లో వెస్టిండీస్‌తో పోటీ పడుతోంది. రెండు వరుస పరాజయాలతర్వాత

## టి20 సిరీస్ సమంచేయాలని టీమిండియా తహతహ!

మూడోసారి విజయం అందుకున్న టీమిఒండియా అదేజోరులో మరో గెలుపును సాధించి సిరీస్‌ను సమంచేయాలనిచూస్తోంది. నాలుగో టి20లోనే విజయం సాధించి మరోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకోవాలని భావిస్తోంది. ఇపుడు నాలుగో టి20 ఇరుజట్లకు కీలకం అయింది. మూడో టి20లో ఒకే మార్పుతో బరిలోకి దిగిన టీమిండియా నాలుగో టి20లోనూ మార్పులు చేస్తుందని అంచనా.

ఓపెనర్ శుభ్‌మన్‌గిల్‌పై వేటువేసి ఇషాన్‌కిషన్‌ను జట్టులోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. మూడో టి20లో తొలి అవకాశాన్ని అందుకున్న యశస్వీజైస్వాల్ తీవ్రంగా నిరాశపరిచినా మరో అవకాశం ఇస్తారు. ఓపెనర్లు లెఫ్ట్ హ్యాండర్లు అయితే శుభ్‌మన్‌గిల్ తుదిజట్టులో ఉంటాడు. లదంటే సూర్యనోపెనర్‌గా పంపిస్తారు. బౌలింగ్ విభాగంలో పిచ్ కండిషన్స్ బట్టి యుజ్వేంద్రచాహల్‌ను తీసుకుంటారు. స్పిన్‌కు అనుకూలంగా లేకుండా చాహల్‌స్థానంలో ఉమ్రాన్ మాలిక్, ఆవేశ్‌ఖాన్‌లో ఒకరికి ఛాన్స్ వస్తుంది. సూర్యకుమార్, తిలక్ వర్మలు మంచి ఫామ్‌లో ఉండగా హార్దిక్ పాండ్యా, సంజుశాంసన్, అక్షర్‌పటేల్‌లు సత్తా చాటాల్సి ఉంది. ముకేశ్‌కుమార్, అర్ష్‌దీప్‌సింగ్‌నుకూడా కొనసాగిస్తారు. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలయితే సిరీస్ అవకాశాలు గల్లంతవ్వనున్నాయి. ఇప్పటికే యువ ఆటగాళ్లప్రదర్శనపై విమర్శలు పెరిగాయి. తుదిజట్టులో ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్, యశస్వీజైస్వాల్, సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, హార్దిక్ పాండ్యా, సంజుశాంసన్, అక్షర్ పటేల్; కుల్దీప్‌యాదవ్, ముకేశ్‌కుమార్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారని ఫ్యాన్స్ అంచనా.



## భవిష్యత్తులో ఉమ్రాన్ భారత్ క్రికెట్‌ను శాసిస్తాడు!

### సన్‌రైజర్స్ మాజీ హెడ్‌కోచ్ బ్రియాన్ లారా

**ముంబయి:** టీమిండియా యువపేసర్ కశ్మీర్ సెన్సెషన్ ఉమ్రాన్ మాలిక్‌పై వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా ప్రశంసలు కురిపించాడు. సమీపభవిష్యత్తులో ఉమ్రాన్ భారత క్రికెట్‌ను ఏలుతాడని జోస్యం చెప్పాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్‌కోచ్,మ ఎంటార్‌గా ఉమ్రాన్ మాలిక్ ఆటను దగ్గరనుంచి చూసిన లారా ఆతనిపై ప్రశంసలు జల్లు కురిపించాడు. ఐపిఎల్ వైఫల్యంతోబ్రియాన్ లారా హెడ్‌కోచ్ బాధ్యతలనుంచి తప్పుకున్నాడు. ఆతనిస్థానంలో కివీస్ వెటరన్ డేనియల్ వెటోరిని నియమించుకుంది. ప్రస్తుతం వెస్టిండీస్‌పర్యటనలో ఉన్న టీమిండబియాలో మూడు టి20ల్లోను కూడా ఉమ్రాన్‌కు చోటు దక్కలేదు. తాజాగా బ్రియాన్ లారా మాట్లాడుతూ ఉమ్రాన్‌కు మంచి భవిష్యత్తు ఉన్నదని ఆతడు పేస్‌నుమాత్రమే నమ్ముకోకుండా బౌలింగ్‌లో వేరియేషన్స్ నేర్చుకోవాలన్నాడు. టీమిండియాలో మాలిక్ సెన్సెషనల్ బౌలర్ అన్నాడు. అయితే ఆతడిపేస్‌బౌలింగ్ బ్యాటర్లను ఇబ్బందిపెట్టడంలేదని గ్రహించాలని సూచించాడు. కొన్ని ట్రిక్స్‌నేర్చుకెఓవాలని, వసీం అక్రమ్, మాల్కొలమ్ మార్షల్; మిచెల్ హోల్డింగ్ లాంటి దిగ్గజాలు పేస్‌తోపాటు కొన్ని ట్రిక్స్‌తో బ్యాటర్లను ఇబ్బందిపెట్టేవారు. అలాంటిమెళుకువలు మాలిక్ అందిపుచ్చుకోవాలనిసూచించాడు.

## రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు మరోసారి వాయిదా



**న్యూఢిల్లీ:** భారత రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. పంజాబ్ హరియానా హైకోర్టు వాటిని తాత్కాలికంగా నిలిపివేసింది. వాస్తవంగా శనివారం ఈ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌ప్రకారం మొదట జులై ఆరునుంచి జులై 11మధ్య ఎన్నికలు జరగాలి. తర్వాత ఆగస్టు 12న జరుగుతాయనిప్రకటించారు. తాజాగా హైకోర్టు ఉత్తర్వులతో మరోసారి ఆప్రక్రియ వాయిదాపడింది. సమాఖ్య మాజీ అధ్యక్షుడు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌పై కొద్దినెలలక్రితం దేశ అగ్రశ్రేణి మహిళా రెజ్లర్లు లైంగిక ఆరోపణలుచేసిన సంగతి తెలిసిందే. ఆ ఆరోపణలనేపథ్యంలో భారత సమాఖ్య ప్యానెల్‌ను ఒలింపిక్ అసోసియేషన్ రద్దుచేసింది. కార్యవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో ఐఎఓ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం అయింది. లైంగిక ఆరోపణలపై ప్రస్తుతంబ్రిజ్‌భూషణ్ విచారణ ఎదుర్కొంటున్నారు. తన కుటుంబంనుంచి ఎవ్వరూ ఈఎన్నికల్లో పోటీచేయరని తెలిపాడు. కానీ ఎంపి మద్దతుదారులు 18 మంది నామినేషన్లు వేసారు. తన అనుచరులద్వారా సమాఖ్యను నియంత్రించేందుకు కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. అలాగేతనగ్రూపునకు 25 రాష్ట్ర సంఘాల మద్దతు ఉందని ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే.

## బంగ్లా టీమ్ కెప్టెన్‌గా షకీబ్ అల్‌హాసన్

**ఢాకా:** బంగ్లాదేశ్ వన్డే కెప్టెన్సీనుంచి జట్టు స్టార్ ఆటగాడు తమీమ్ ఇక్బాల్‌తప్పుకున్న సంగతి తెలిసిందేజ. ఈ క్రమంలో త్వరలో జరిగే ఆసియాకప్, వన్డేప్రపంచకప్‌లో బంగ్లాజట్టు సారథిగా స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్‌హసన్ వ్యవహరిస్తాడు. బంగ్లాదేశ్‌క్రికెట్‌బోర్డు అధికారికంగాప్రకటించింది. ఈ రెండుమెగా ఈవెంట్లకు 17 మంది సభ్యులతోకూడిన జట్టును సెలక్షన్ కమిటీ ఎంపికచేసిందని బంగ్లా బోర్డు ఛైర్మన్‌నజ్ముల్ హసన్ తెలిపారు. ఆసియాకప్, ప్రపంచకప్‌లో మాజట్టు కెప్టెన్‌గా షకీబ్‌ను నియమించామని, 12న ఈ రెండు ఈవెంట్లకు జట్టునుప్రకటిస్తామన్నాడు. షకీబ్‌ప్రస్తుతం టి20ల్లో బంగ్లాజట్టుకు సారథిగా ఉన్నాడు. అంతకుముందు 2011లో కూడా భారత్‌లోజరిగిన వన్డేప్రపంచకప్‌లో బంగ్లా కెప్టెన్‌గా షకీబ్ వ్యవహరించాడు. ఇక ఆసియాకప్ 2023లో బంగ్లాదేశ్ తమ తొలిమ్యాచ్‌లో ఈనెల 31న శ్రీలంకతో తలపడుతుంది. అక్టోబరు ఏడున ఆఫ్ఘనిస్థాన్‌తో తమ వరల్డ్‌కప్‌ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది.



## జట్టులో లేకపోవడంపై షాక్ అయ్యా!

### టీమిండియా క్రికెటర్ శిఖర్‌ధావన్

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడల్లో పాల్గొంటున్న జట్టుకు తొలుత శిఖర్‌ధావన్‌నే కెప్టెన్‌గా నియమిస్తారని అంచనాలు జోరుగా సాగాయి. అయితే రుతురాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా నియమించిన సెలక్షన్‌కమిటీ శిఖర్‌ధావన్‌ను పూర్తిగా విస్మరించింది. సెప్టెంబరు 23నుంచి అక్టోబరు 8వవరకూ చైనాలోని హాంగ్జౌ నగరంలో ఆసియా క్రీడలు జరుగుతాయి. గతంలో పలుసార్లు భారత ప్రధానజట్టు విదేశాల్లో ఉన్నపుడు యంగ్‌క్రికెటర్లతో ఉన్న ద్వితీయ జట్టును ముందుండి నడిపించాడు ధావన్. ప్రస్తుతం టీమిండియా వన్డే వరల్డ్‌కోసం ఎంపికచేసే జట్టుకు ఎంపికచేసే ఆటగాళ్ల జాబితాలోలేని శిఖర్‌ధావన్‌ను ఏసియన్‌గేమ్స్‌కు కెప్టెన్‌గా నియమిస్తారని భావించారు. కానీ కెప్టెన్సీ మాట అటుంచి అసలు జట్టులోకే తీసుకోలేదు. 37 ఏళ్ల శిఖర్‌ధావన్ తొలిసారి స్పందిస్తూ తనను ఎంపికచేయకపోవడం పట్ల విస్తుపోయానని అన్నారు. లిస్టులో తనపేరు లేకపోవడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానని అన్నాడు.

చైనా గేమ్స్‌కు నాపేరు లేకపోవడం చూసి షాక్ అయ్యా. కానీ సెలెక్టర్లు భ్నిమైన ఆలోచనతో ఈనిర్ణయం తీసుకున్నట్లు భావించానన్నాడు. సెలెక్టర్ల నిర్ణయాన్ని గౌరవించాలని, రుతురాజ్‌ను ఎంపికచేసినందుకు సంతోషంగా ఉందని ధావన్ అన్నాడు. గతంలో రోహిత్‌శర్మతో కలిసి శిఖర్‌ధావన్‌ఎన్నోసార్లు జట్టుకు శుభారంభం అందించాడు. కొన్నేళ్లపాటు ఈ జోడి అద్భుతంగా రాణించింది. అయితే ఫామ్ కోల్పోవడం శుభ్‌మన్‌గిల్ వంటి కుర్రాళ్లరాకతో ధావన్‌కు అవకాశాలు తగ్గిపోయాయి. అయినా అప్పుడప్పుడూ ద్వితీయ శ్రేణి జట్టుకు నాయకత్వబాధ్యతలు నిర్వహించాడు. ఇపుడు ధావన్ మళ్లీ జాతీయ జట్టుకు ఎంపికవుతాడా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.



## కోహ్లీ ఇన్‌స్టాలో ఒక్కపోస్టుకు రూ.11కోట్లు!

**ముంబయి:** ఆటలోనే కాదు వ్యాపారంలోనూ కోహ్లీ దిట్ట అని ఎప్పుడో రుజువుచేసుకున్నాడు. ఫ్యాన్ ఫాలోయింగ్‌లోకూడా ఎక్కువే. కోహ్లీకి ఎవ్వరికీ లేనంతగా ఫ్యాన్స్ ఉన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆతడు ఒక్క పోస్టుకు వసూలుచేసే మొత్తం కొందరు క్రికెటర్ల వార్షిక ఆదాయం కంటే ఎక్కువే. హ్యూపర్ హెచ్‌క్యూ జాబితా గణాంకాలప్రకారంచూస్తే ఇన్‌స్టాలో అత్యధిక మొత్తం ఛార్జి వసూలుచేసే తొలి 20 పేర్లలో కోహ్లీ 14వ స్థానంలో ఉన్నాడు. కోహ్లీ సింగిల్ స్పాన్సర్డ్ పోస్టుకు రూ.11 కోట్లు తీసుకుంటాడు. ఆతడికి 25.5 కోట్లమంది ఫాలోవర్లు ఉన్నారు. ఈ 20 మంది జాబితాలో భారత్‌నుంచి ఆతడొక్కడే స్థానం దక్కించుకోవడం విశేషం. ప్రియాంక చోప్రా ఈ జాబితాలో 29వ స్థానంలో ఉంది. ఆమె ఒక పోస్టుకు రూ.4.4 కోట్లు వసూలుచేస్తోంది. అందరికంటే ఎక్కువగాక్రిస్టియానో రొనాల్డో 32.34 లక్షలడాలర్లు ఒక్కోపోస్టుకు వసూలుచేస్తాడు. ఆ తర్వాత లియోనల్ మెస్సీ 25.97 లక్షలు ఛార్జిచేస్తాడు. సెలినీ గోమెజ్ 22.58 లక్షలు, కైల్‌జెన్నర్ 23.86 లక్షలు చొప్పున వసూలుచేస్తున్నారు. సెలబ్రిటీ ద్వేయల్ జాన్సన్ 23.26 లక్షలు వసూలుచేస్తారు. విరాట్‌కోహ్లీ ఆసియా ప్రాంతంనుంచి 13.84 లక్షల డాలర్లు వసూలుచేస్తాడని తేలింది. హూపర్ హెచ్‌క్యూ సహవ్యవస్థాపకుడుమైక్‌బాండర్ స్పందిస్తూసూపర్‌స్టార్లు ఇన్‌స్టానుంచి రాబడులుచూస్తే ఆశ్చర్యంగా ఉందన్నాడు.

## జనాభా పెరుగుదల ఆందోళనకరం: నారాయణ మూర్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రజాస్వామ్యంపై ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతోపాటు జనాభా పెరుగుదల పట్ల ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. కోల్‌కతాలోని టెక్నో ఇండియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు. ప్రతి పౌరుడు తన విశ్వాస్వాలను పాటించే స్వేచ్ఛను కలిగి ఉండడం, ఇతరులపై ఆ విశ్వాసాలను రుద్దకుండా ఉండే బహుళత్వ వాతావరణంలో ప్రజాస్వామ్యం ఉత్తమంగా ఉంటుందని నారాయణ మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యం గురించి అమెరికా మాజీ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డీ రూజ్‌వెల్ట్ చెప్పిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. 'నిజమైన ప్రజాస్వామ్యానికి నాలుగు స్వేచ్ఛలు, భావప్రకటనా స్వేచ్ఛ, విశ్వాసాలపై స్వేచ్ఛ, భయం నుంచి స్వేచ్ఛ, కోరిక నుంచి స్వేచ్ఛ' అని రూజ్‌వెల్ట్ చెప్పారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తికితన అభిప్రాయాన్ని బాధ్యతగా, మర్యాద పూర్వకంగా, నిర్భయంగా వ్యక్తీకరించే స్వేచ్ఛ ఉంటుందన్నారు. అలాగే మెరుగైన జీవితాన్ని కోరుకునే స్వేచ్ఛ కూడా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంలోనే భారత దేశ జనాభా గురించి ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో జనాభా నియంత్రణకు సరైన ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. జనాభా పెరుగుదల రేటును తగ్గించడం అత్యంత అవసరంఅన్నారు. అయితే కొన్ని ప్రాంతాలు జనాభా నియంత్రణలో మంచి పురోగతి సాధించినప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం ఈ అంశం పట్ల శ్రద్ధ వహించడం లేదని పేర్కొన్నారు.



## దివాలా దిశగా 'కంట్రీ గార్డెన్'

**చైనా, ఆగస్టు 11:** చైనాలో స్థిరాస్తి రంగం ఏమాత్రం కోలుకోలేదు. ఇప్పటికే ఆ దేశ దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థ 'ఎవర్‌గ్రాండే' దాదాపు రూ.6 లక్షల కోట్లకు పైగా నష్టాలను ప్రకటించగా, తాజాగా మరో దిగ్గజ ప్రాపర్టీ డెవలపర్ 'కంట్రీ గార్డెన్' తొలి ఆరు నెలల్లో 7.6 బిలియన్ డాలర్లు అంటే రూ.57వేల కోట్లు నష్టాన్ని చూడవచ్చని ప్రకటించింది. చైనాలో అంత ర్గతంగా వేళ్లానుకొన్న ఆర్థిక కష్టాలను కంట్రీ గార్డెన్ పరిస్థితి చెబుతోంది. ఈ వార్త బయటకు వచ్చిన వెంటనే హాంకాంగ్ మార్కెట్లో కంట్రీ గార్డన్ షేర్ల ధరలు 10శాతం పతనం అయ్యాయి. వాస్తవానికి ఈ జూన్ 30తో ముగిసిన తొలి ఆరునెలల కాలానికి నష్టం రాగా, గతేడాది ఇదే కాలంలో సంస్థ 265 మిలియన్ డాలర్ల లాభంలో ఉంది. ఈ నేపథ్యంలో కంపెనీని నష్టాల భారీ నుంచి బయటపడేయడానికి ఛైర్మన్ యాంగ్ హుయాన్ నేతృత్వంలో ఓ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించిందిద. మరోవైపు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ఈ సంస్థ రేటింగ్‌ను తగ్గించింది. నగదు కోసం కంట్రీ గార్డెన్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకొంది. ఈ సంస్థ డాలర్ బాండ్ల చెల్లింపుల్లో కూడా సమస్యలను ఎదుర్కొంటోంది. గతేడాది చివరి నాటికి దాదాపు 199 బిలియన్ డాలర్ల రుణ భారం ఉంది. ఈ సంస్థ చైనాలోని చిన్న పట్టణాల్లో దాదాపు 3వేల హౌసింగ్ ప్రాజెక్టుల్లో పని చేస్తోంది. దీని కింద 70వేల మంది ఉద్యోగులు ఉన్నారు. చైనాలో ప్రతి ద్రవ్యోల్బణం కారణంగా తాజాగా ధరల పత నం కొనసాగుతోందని ఇటీవల ప్రకటించిన సమయంలో ఈ ఫలితాలు వెలువడడం విశేషం. ఆ దేశంలో ఎగుమతులు గణనీయంగా పడిపోవడంతో నిరుద్యోగం రికార్డుస్థాయికి చేరింది.




## హెచ్‌సిఎల్‌కు బిలియన్ డాలర్ల డీల్

**ముంబై, ఆగస్టు 11:** ప్రస్తుతం టెక్ కంపెనీలు ప్రాజెక్టులు మందగించడంతో ఇబ్బందులు పడుతున్నాయి. ఎక్కువ శాతం చిన్న ప్రాజెక్టులురావడంతో ఇటీవల ఆదాయాలు, మార్జిన్లపై ఒత్తిడి పెరిగిన విషయం విదితమే. దీంతో లాభాల్లో కూడా మందగిస్తున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అతిపెద్ద డీల్ సొంతం చేసుకుంది. తన గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్ కస్టమర్లకు మేనేజ్డ్ నెట్‌వర్క్ సేవలను అందించడం కోసం వెరిజోన్ బిజినెస్‌తో 2.1 బిలియన్ డాలర్ల ఒప్పందంపై సంతకం చేసినట్లు ప్రకటించింది. దేశంలో మూడో అతిపెద్ద ఐటి సేవల కంపెనీగా ఉన్న దిగ్గజం ప్రకటన తర్వాత షేర్లు భారీగా లాభపడ్డాయి. కొత్త ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ మొత్తం వ్యాపార డీల్స్ విలువ 1.56 బిలియన్ డాలర్లుగా నమోదు చేసింది. ఇది గతంలో కంటే తక్కువని కంపెనీ వెల్లడించింది. ఒప్పందం నవంబరు 2023 నుంచి ప్రారంభమయ్యే తదుపరి ఆరు సంవత్సరాల్లో సానుకూల రాబడి ప్రభావాన్ని కలిగి ఉంటుందని ఆశిస్తున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు డీల్ గురించి వెల్లడించింది. ఈ సహకారం కింద వెరిజోన్ నెట్‌వర్కింగ్ పవర్, సొల్యూషనింగ్ అండ్ స్కేల్, ఎంటర్‌ప్రైజ్ కస్టమర్ల కోసం పెద్ద స్థాయి వైర్‌లైన్ సర్వీస్ డెలివరీని అందించడానికి హెచ్‌సిఎల్ టెక్ మేనేజ్డ్ సర్వీస్ సామర్థ్యాలను కలిపి ఉంటాయి. దీనిని మొత్తంగా వెరిజోన్ సంస్థ నాయకత్వం వహిస్తుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సంస్థ షేరు ఎన్ఎస్ఇలో 3.76శాతం పెరిగి 1,177 రూపాయల వద్ద కొనసాగింది.




## వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. నగదు లభ్యతను తగ్గించేందుకు ఆర్‌బిఐ ఇంక్రిమెంటల్ సిఆర్‌ఆర్‌ను 10 శాతానికి చేర్చడం, ద్రవ్యోల్బణ అంచనాలు పెంచడం వంటి చర్యలు నష్టానికి కారణమయ్యాయి. ప్రధానంగా ఫైనాన్షియల్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణం మళ్లీ పెరగడంతో శుక్రవారం ఆసియా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. మళ్లీ ఈ వారాంతంలో మార్కెట్ సూచీలు నష్టపోయాయి. ఉదయం 65,727.80 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్, కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 65,274.61 కనిష్టాన్ని చేరిన సూచీ, చివరికి 365.53 పాయింట్లు క్షీణించి 65,322.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 114.80 పాయింట్లు కోల్పోయి 19,428.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.87గా ఉంది. సెన్సెక్స్ 30లో 9 షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు క్షీణించాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, రిలయన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. తొలి త్రైమాసిక ఫలితాల్లో రూ.9.,544 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిన నేపథ్యంలో ఎల్ఐసి షేర్లు శుక్రవారం పుంజుకున్నాయి. ఉదయం ఓ దశలో 6శాతం మేర లాభపడిన షేర్లు, చివరికి 2.85శాతం పెరిగి రూ.660 వద్ద ముగిశాయి. అపోలో హాస్పిటల్స్ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం 47శాతం క్షీణించి రూ.167 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.317 కోట్లు ప్రకటించడం విశేషం. ఆదాయం 16శాతం మేర వృద్ధి చెంది 4,418 కోట్లుగా నమోదైంది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో అపోలో హాస్పిటల్స్ షేర్లు బిఎస్ఇలో 0.32 శాతం పడిపోయి రూ.4,905.05 వద్ద నిలిచాయి. పిఎస్‌యూ బ్యాంకు షేర్లు రాణించగా, ఫార్మా, ఎఫ్ఎంసిజి బ్యాంకు, ఆటో, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల సూచీలు క్షీణించాయి.




## మూడేళ్ల తర్వాత హానర్ రీ ఎంట్రీ..



**చైనా, ఆగస్టు 11:** చైనాకు చెందిన మొబైల్ కంపెనీ హానర్ గురించి టెక్ ప్రియులకు సుపరితమే. హువావే అనుబంధ సంస్థగా హానర్ బ్రాండ్‌పై ఎన్నో ఫోన్లను గతంలో ఈ సంస్థ తీసుకొచ్చింది. కానీ దాదాపు మూడేళ్లుగా ఆ కంపెనీ ఒక్క స్మార్ట్‌ఫోన్‌నూ దేశంలో లాంచ్ చేయలేదు. అలాంటి కంపెనీ ఇప్పుడు రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. త్వరలోనే ఓ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఆ కంపెనీ ఓ పోస్ట్ పెట్టింది. 'హెలో ఇండియా' అంటూ ఓ పోస్టర్‌ను తాజాగా సామాజిక మాధ్యమాల్లోఉంచింది. ఈ పోస్ట్‌ను రియల్‌మీ మాజీ సిఇఒ మాధవ్ సేత్ రీట్వీట్ చేయడం విశేషం. జూన్‌లో రియల్‌మీని మాధవ్ సేత్ వీడారు. ఆ తర్వాత హానర్‌లో కీలక బాధ్యతలు చేపట్టారంటూ వార్తలు వచ్చినప్పటికీ, వాటిని ఎవరూ ధ్రువీకరించలేదు. తాజాగా హానర్ పోస్ట్‌ను రీట్వీట్‌చేయడం ద్వారా ఆ వార్తలకు బలం చేకూరింది. హానర్‌ఇండియాను ఆయనే ముందుండి నడిపించబోతున్నారని స్పష్టమైంది. త్వరలో మరిన్ని అప్‌డేట్స్ రాబోతు న్నాయంటూ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. చైనాలో ఈ యేడాది హానర్ 90 సిరీస్‌లో ఫోన్లను విడుదల చేసింది. హానర్ 90, 90ప్రో మోడళ్లను విడుదల చేసింది.

## కరూర్ వైశ్యా బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, ఆగస్టు 11:** ప్రైవేట్ రంగ కరూర్ వైశ్యా బ్యాంకు రుణ గ్రహీతలకు షాక్‌ఇచ్చింది. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లను యధాతథంగా ఉంచినప్పటికీ, కరూర్ వైశ్యా బ్యాంకు తన కీలక బెంచ్‌మార్క్ లెండింగ్ రేటును 0.15 శాతం పెంచి 7.75శాతానికి చేర్చింది. పెంచిన రేట్లు ఆగస్టు 14 నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్‌లో రేటు, రెపో లింక్డ్ లెండింగ్ రేటును 9.60శాతం నుంచి 9.75శాతానికి సవరించింది. కరూర్ వైశ్యా బ్యాంకు తాజా నిర్ణయంతో రుణాలు తీసుకున్న వారికి ఇఎంఐలు భారం కానున్నాయి. వడ్డీరేట్లలో పారదర్శకత కోసం 2016లో ఆర్‌బిఐ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును ప్రామాణికంగా నిర్ణయించింది. బ్యాంకులు డిపాజిట్ల కోసం చేసిన వ్యయం ఆధారంగా ఈ ఎంసిఎల్ఆర్‌ను నిర్ణయిస్తాయి. ఒక రోజు నుంచి మూడేళ్ల వ్యవధికి ఈ వడ్డీరేటును నిర్ణయిస్తుంటాయి.



## ట్రూకాలర్‌కు కొత్త ఫీచర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కాలర్ ఐడెంటిఫికేషన్ యాప్ ట్రూకాలర్ మరో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ట్రూకాలర్ అసిస్టెంట్ పేరుతో తీసుకొచ్చిన ఈ ఫీచర్ కృత్రిమ మేథ, క్లౌడ్ ఆధారిత సాంకేతికత సాయంతో పనిచేస్తుంది. యూజర్లు అందుబాటులో లేనప్పుడు వారికి బదులుగా ఏఐ అసిస్టెంట్ ఫోన్‌కాల్స్ మాట్లాడుతుంది. హిందీ, ఆంగ్ల భాషలతో పాటు ఈ రెండు భాషలు కలిపి మాట్లాడే వారి కోసం 'హింగ్లీష్'లో కూడా అందుబాటులో ఉన్నట్లు ట్రూకాలర్ తెలిపింది. భవిష్యత్తులో అన్ని భారతీయ భాషల్లో ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని కంపెనీ వెల్లడించింది. స్మార్ట్‌ఫోన్‌లలో ఇంటరాక్టివ్ ఆన్సరింగ్ మెషీన్‌లా ఇది పనిచేస్తుంది. ట్రూకాలర్ అసిస్టెంట్ ఎనేబుల్ చేసిన తర్వాత ఏఐ మాట్లాడే ఫోన్స్‌కాల్స్‌కు సంబంధించిన టెక్ట్స్‌ను యూజర్ యాప్‌లో చూడొచ్చు. దీని వల్ల స్పామ్ కాల్స్‌ను ఆన్సర్ చేయాల్సిన అవసరం ఉందని కంపెనీ చెబుతోంది. అలాగే ఏఐ కాల్ లిఫ్ట్‌చేసిన తర్వాత అది ముఖ్యమైనదని యూజర్‌భావిస్తే, మధ్యలో మాట్లాడొచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.